PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 133 | విజయవాడ, బుధవారం 14 డిసెంబర్ 2022 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 14 December 2022 | Rs

'రైటాఫ్' పేరిట దోచిపెట్టేశారు !

- ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల మాఫీ
- పార్లమెంటులో ప్రకటించిన కేంద్రం

• లోపలి పేజీలో.. •

పెన్షన్ పెంపు

ఇక ప్రతినెల రూ. 2,750 • జనవరి 1 నుండి అమలు

మంత్రివర్గ సమావేశంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి

- ఉపాధ్యాయుల బోధనేతర పనులు సచివాలయ సిబ్బందికి
- కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో ఉక్కు ఫ్యాక్టరీ
- బాపట్ల, పల్నాడులకు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు
- కేబినెట్ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సామాజిక పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ప్రతినెల 2,500 రూపాయలు పెన్షన్‌గా ఇస్తుండగా, ఇక నుండి 2,750 రూపాయలను ఇవ్వనున్నారు. జనవదరి ఒకటవ తేది నుండి ఈ నిర్ణయం అమలులోకి రానుంది. ఈ నిర్ణయం వల్ల 64.74 లక్షల మంది పెన్షన్‌దారులకు లబ్ధి జరగనుంది. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించిన రాష్ట్ర సమాచార, పౌనసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పెన్షన్ల కోసం రూ.1786కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఏడాదికి రెండు దఫాలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటిదాకా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బోధనేతర పనులను సచివాలయ సిబ్బందికి అప్పగించాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖకు ఆంధ్రప్రదేశ్ రైట్ ఆఫ్ చిల్డ్రన్ టు ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ రూల్స్ -2010లోని రూల్ నెంబరు 30ని వర్తింపచేయాలని నిర్ణయించింది. ఈ నిబంధన ప్రకారం అకడమిక్ వ్యవహారాలకు తప్ప బోధనేతర పనులకు ఉపాధ్యాయులను వినియోగంచడం నిషేదం. దానిని అమలులోకి తీసుకురావాలని, అదే సమయంలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన 1.31లక్షలమంది సచివాలయ సిబ్బందిని ఆ పనుల కోసం వినియోగించుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. వైఎస్ఆర్ జిల్లా సున్నపురాళ్లపల్లెలో జెఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బాపట్ల కేంద్రంగాబాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, నరసరావుపేట కేంద్రంగా పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగంలో భాగంగారాష్ట్రంలో పంప్డ్ స్టోరేజ్, హైడ్రో ప్రాజెక్టును ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రమోషన్ పాలసీ -2022 ఏర్పాటుకు కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోట, విజయనగరం జిల్లాలో రైవాడ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 1,600 మెగావాట్ల పంప్డ్ హైడ్రోస్టోరేజ్ ప్రాజక్టుల ఏర్పాటుకు అదాని గ్రీన్‌ఎనర్జీ లిమిటెడ్‌కు అనుమతిచ్చారు. అల్లూరిసీతారామరాజు జిల్లా సీలేరు వద్ద 1350మెగావాట్ల సామర్థ్యంతో అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణానికి మిగతా 2లో

అవినీతి వార్తలపై అప్రమత్తం

- కీలక సమాచారం లీక్ కాకూడదు
- మంత్రులతో సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పత్రికల్లో అవినీతి వార్తలు ఎక్కువగా వస్తున్నాయని, ఆ తరహా వార్తలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంత్రులకు సూచించినట్లు తెలిసింది. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం అధికారులు బయటకు వెళ్లిన తరువాత మంత్రులతో కొద్దిసేపు ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆయన ప్రస్తావించినట్లు తెలిసింది. అవినీతి వార్తలకు సంబంధించి ఆయా శాఖల మంత్రులు ఎప్పటికప్పుడు వివరణను ఇవ్వాలని, లేని పక్షంలో ప్రజల్లో అనుమానాలు వస్తాయని అన్నట్లు సమాచారం. అదే సమయంలో వివిధ శాఖల నుండి కీలక సమాచారం లీక్ అవుతున్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించినట్లు తెలిసింది. ఇటీవల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగిస్తున్నారంటూ ప్రజాశక్తిలో ప్రధాన వార్త రావడం, మరుసటి రోజే పలు పత్రికల్లోనూ ప్రచురితమైన అంశాన్ని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టే ఈ తరహా వార్తలు మీడియాకు ఎలా చేరుతున్నాయని ఆయన ప్రశ్నించినట్లు సమాచారం. ఇటువంటి వార్తలు రాకుండా చూడాలని సూచించినట్లు తెలిసింది. గడప గడప కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేలతో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, పార్టీ కో ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సిఎం మంత్రులను ఆదేశించారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న మాణిక్ సర్కార్

ఎన్ఇపితో పేదలకు విద్య దూరం

ఎస్ఎఫ్ఐ బహిరంగ సభలో మాణిక్ సర్కార్

ఉత్సాహంగా అఖిల భారత మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రజాస్వామ్య వ్యవస్థలను విధ్వంసం చేస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు శంఖారావం పూరించాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ పిలుపునిచ్చారు. దేశాన్ని ఆర్ఎస్ఎస్, బిజెపి తిరోగమనం వైపు తీసుకెళ్తుతున్నాయన్నారు. దీనికి వ్యతిరేకంగా జాతీయోద్యమం తరహాలో ఉద్యమించాలని కోరారు. కుల, మతం పేరిట దేశాన్ని విభజించేందుకు బిజెపి చేస్తోన్న కుట్రలను అడ్డుకోవాలన్నారు. నాలుగు రోజులపాటు జరగనున్న ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభ హైదరాబాద్‌లో మంగళవారం ప్రారంభమైంది. పీపుల్స్ ప్లాజాలో బహిరంగ సభ జరిగింది. ప్రసాద్ ఐమాక్స్ నుంచి నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 'సోషలిజం సాదిద్దాం. మతోన్మాదం అంతం చేద్దాం. ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదాలతో హుస్సేన్ సాగర్ పరిసరాలు మార్మోగాయి. దేశం నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను, జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిశ్వాస్, తెలంగాణ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు ప్రారంభించారు. విప్లవ వీరులు భగత్ సింగ్, చేగువేరా జెండాలు, ఎస్ఎఫ్ఐ బ్యానర్లతో నెక్లెస్ రోడ్ కళకళలాడింది. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదాలు రాసి ఉన్న జెండాలు రెపరెపలాడాయి. 'వీ వాంట్ న్యూ ఇండియా'. 'అప్ అప్ సోషలిజం, డౌన్ డౌన్ క్యాప్టలిజం' అంటూ విద్యార్థులు గొంతెత్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విద్యార్థి ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "అదిగదిగో ఎస్ఎఫ్ఐ అంటూ పాటలు ఆలపిస్తూ స్థానిక విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. 'కులం కుల్లురా', 'మతం మత్తురా' అంటూ విద్యార్థులు పాడిన పాటలు ఆలోచింపజేశాయి. ప్రజా నాట్యమండలి కళాకారుల డప్పుల దరువులు, విద్యార్థుల ఆట పాటలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభకు సాను అధ్యక్షతన వహించారు. ఈ సభలో మాణిక్ సర్కార్ మాట్లాడుతూ బిజెపి వల్లెవేసే హిందూ రాష్ట్ర నినాదం దేశ విచ్ఛినానికి దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకనుగుణంగానే కేంద్రం నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చిందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు, నిరుపేదలకు విద్యను దూరం చేసేలా, కార్పొరేట్ విద్యా సంస్థలకు లబ్ధి చేకూర్చేలా ఈ విధానం ఉందని తెలిపారు. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలను పెంచి పోషిస్తోందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి పథకం ప్రకారం విద్యను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. పాఠ్యాంశాలు, విద్యాబోధనను సైతం కేంద్రం నియంత్రణ చేస్తోందని విమర్శించారు. చైతన్య దీపికలుగా ఉండాల్సిన విశ్వవిద్యాలయాలు క్రియాహీనంగా మారుతున్నాయన్నారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా జరిగిన రైతాంగ ఉద్యమానికి మోడీ ప్రభుత్వం దిగిచ్చి మూడు వ్యవసాయ నల్లచట్టాలను సంహరించుకుందని, అయితే ఈ సందర్భంగా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ల కార్పొరేట్లకు అనుకూలంగా మిగతా 7లో

మోడీ పాలనలో భారీగా విదేశీ రుణం

- 2014వరకు రూ.4.32 లక్షల కోట్లు
- ఆ తరువాత ఎనిమిదేళ్లలోనే 8.28 లక్షల కోట్లు

• లోపలి పేజీలో.. •

ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పోశమ్మ, ధనలక్ష్మి

- కార్మికులుగా గుర్తించి, రూ.26 వేల వేతనం ఇవ్వాలని మహాసభలో ఏకగ్రీవ తీర్మానం

• లోపలి పేజీలో.. •

ఆర్టీసిలో 'అవుట్‌సోర్సింగ్'పై వేటు

- డిపో మేనేజర్లపై బాధ్యత
- ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం లేదు లేదు అంటూనే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించే ప్రక్రియను ముమ్మరం చేస్తోంది. తాజాగా ఆర్‌టిసిలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వేటు వేసింది. ఈ మేరకు జోనల్, రీజనల్ కార్యాలయాలతోపాటు రాష్ట్రంలోని అన్ని డిపోమేనేజర్‌లకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తగ్గించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎపిఎస్‌ఆర్‌టిసి ఆర్థిక విభాగం ఈ నెల 8వ తేదిన ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఇటీవల రాష్ట్రంలో కొత్తజిల్లాల ఏర్పాటు తర్వాత కార్పోరేషన్‌లో చెల్లింపులు ఎక్కువ అయ్యాయని, అలాగే అద్దెబస్‌లు కూడా ఎక్కువగా వస్తున్నందున ఇపుడున్న ఉద్యోగులను భారీగా తగ్గించుకోవాల్సి వుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనికోసం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తగ్గించుకోవాలని సూచించారు. ఆర్‌టిసి బస్-ఉద్యోగుల నిష్పత్తి నిబంధనల మేరకు ఎక్కువ వున్నవారందరినీ తగ్గించుకోవాలని ఆదేశించింది. ఏ డిపో పరిధిలోనైనా తగ్గించుకోకపోతే అందుకు డిపో మేనేజర్లు బాధ్యత వహించాల్సి వుంటుందని, వారు పంపే వేతనాల బిల్లును వెనక్కు పంపుతామని ఆ

ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆర్‌టిసిలో ప్రస్తుతం 14 వేల మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ప్రతి డిపో పరిధిలో సగటున 70నుండి 80మంది దాకా ఉంటారని అంచనా. హెడ్ క్వార్టర్స్‌లోనే దాదాపు 300 మంది దాకా వున్నారు.

ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలి : నూర్ మహ్మద్

ఆర్‌టిసిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలంటూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కు తీసుకోవాలని కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నూర్‌మహ్మద్ డిమాండ్ చేశారు. ఉత్తర్వులను ఉపసంహరించుకోకపోతే ఉత్తర్వులను ఉపసంహరించకపోతే పెద్దఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు.

ప్రతినిధుల సభలో ప్రారంభోపన్యాసం చేస్తున్న అశోక్ ధావలే

మోడీ ఓడితేనే రైతుకు మనుగడ

ప్రత్యామ్నాయ విధానాల కోసం ఐక్య పోరాటాలు

- సంఘం బలోపేతమే మార్గం
- ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే పిలుపు
- త్రిసూర్‌లో ఉత్తేజంగా జాతీయ మహాసభ ప్రారంభం

కె.వరదరాజన్ నగర్(త్రిసూర్) నుంచి కెఎస్‌వి ప్రసాద్

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, మోడీ ఓడితేనే రైతాంగానికి మనుగడని అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) అధ్యక్షులు అశోక్ ధావలే అన్నారు. కేంద్రంలో ప్రస్తుతం మతతత్వ, మనువాద, ఆధిపత్య, కార్పొరేట్ల మిళిత ప్రభుత్వం అధికారంలో ఉందని చెప్పారు. అటువంటి ప్రభుత్వ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాల కోసం కలిసొచ్చే లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు రైతులు మద్దతివ్వాలని, అందుకోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపనిచ్చారు. నాలుగు రోజులపాటు కేరళలోని త్రిసూర్ నగరంలో జరుగుతున్న ఎఐకెఎస్ 35వ ఆలిండియా మహాసభ మంగళవారం ఇక్కడి కె వరదరాజన్ నగర్ (లూలూ ఫంక్షన్ హాలు)లో ఉత్తేజపూరితంగా ప్రారంభమైంది. ఎఐకెఎస్ పతాకాన్ని అధ్యక్షులు అశోక్ ధావలే ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రారంభ సభకు సంఘం జాతీయ సహాయ కార్యదర్శి మిగతా 7లో

డిస్కమ్‌ల భారీ లోటు

- ఎఆర్ఆర్‌లో రూ.12,792 కోట్లు చూపిన సంస్థలు
- పరిశ్రమలపై రూ.697 కోట్ల వడ్డన
- మిగిలిన మొత్తం భర్తీపై గోప్యత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఆర్థిక సంవత్సరానికి (2023-24) సంబంధించి భారీలోటు డిస్కమ్‌లు చూపించాయి. ఎపిఇఆర్‌సి మంగళవారం వెబ్‌సైట్‌లో ఉంచిన వార్షిక ఆదాయ, అవసరాల నివేదిక (ఎఆర్ఆర్) ప్రకారం రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌లు రూ.12,792 కోట్ల మొత్తాన్ని లోటుగా చూపించాయి. అయితే, ఈ లోటును ఎలా భర్తీ చేసుకుంటారన్న విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచాయి. దీంతో ఈ భారం ఎవరిపై పడనుందన్న విషయం చర్చనీయాంశంగా మారింది. ఎఆర్ఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం విద్యుత్‌ను అధికంగా వాడే (ఎనర్జి ఇంటెన్సివ్) పరిశ్రమలపై కొంత భారం మోపుతున్నట్లు డిస్కమ్‌లు పేర్కొన్నాయి. మూడు సంస్థలు ఇచ్చిన వివరాల ప్రకారం ఈ తరహా పరిశ్రమలపై రూ.697 కోట్ల అదనపుభారం రానున్న ఆర్థిక సంవత్సరంలో పడనుంది. ఫెర్రో ఎల్లాయిస్, అల్యూమినియం తదితర పరిశ్రమలు ఈ కోవలోకి వస్తాయి. మిగిలిన లోటును భర్తీ చేసుకునే విషయంలో డిస్కమ్‌లు మౌనం పాటించాయి. అదే సమయంలో గృహ వినియోగదారులతోపాటు, ఇతర రంగాలకు కూడా ఎటువంటి పెంపుదలను డిస్కమ్‌లు ప్రతిపాదించ లేదు. అయితే, 2021-22 ట్రూ అప్ ఛార్జీలను వసూలు చేస్తామని తెలిపాయి. అయితే వ్యవసాయ విద్యుత్, గృహ వినియోగదారులకు రాయితీపై విద్యుత్ సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే సబ్సిడీ మొత్తం ఎంత ఉంటుందో ఇప్పుడు తెలియదు. అలాగే ఈ భారీ లోటును ఎపిఇఆర్‌సి ఎంత మేర నిర్ధారిస్తుందో బహిరంగ విచారణ అనంతరమే తేలుతుంది. అలాగే గతంలో వారికి ఉన్న కొన్ని రాయితీలను ఉపసంహరించింది. ఈ పరిశ్రమలకు గడిచిన నాలుగేళ్లుగా చౌకగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని, అయితే ఇటీవల కేంద్ర విద్యుత్తు ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాల మేరకు వారు ఓపెన్ యాక్సిస్‌లో విద్యుత్తు ఎక్స్ఛేంజ్ నుంచి కొనడం వల్ల డిస్కములు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికి ఎఆర్ఆర్‌లు సమర్పించినా తదనంతర కాలంలో అనుబంధ సమాచారంతో అందజేసేందుకు అనుమతి ఇవ్వాలని డిస్కములు కోరాయి. కనుక అనుబంధం పేరుతో కొత్త వడ్డనలు కూడా ఉండవచ్చు అని నిపుణులు అంటున్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో అంతులేని అక్రమాలు

- కేంద్ర ఎన్నికల సంఘానికి సిపిఎం ఫిర్యాదు
- అనర్హులైన ఓటర్లను తొలగించాలని వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయని కేంద్ర ఎన్నికల సంఘానికి సిపిఎం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎంపీలు వికాస్ రంజన్ భట్టాచార్య, వి శివదాసన్, కేంద్ర కమిటీ సభ్యులు ఆర్ అరుణ్‌కుమార్‌తో కూడిన బృందం మంగళవారం నాడిక్కడ నిర్వచన్ భవన్‌లో కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ హిరదేశ్ కుమార్‌తో సమావేశమై వినతిపత్రం అందజేసింది. తక్షణమే బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై హిరదేశ్ స్పందిస్తూ 'ఇది చాలా తీవ్రమైన అంశ'మని పేర్కొన్నారు. సంబంధిత అధికారులను పిలిచి సిపిఎం ఫిర్యాదు చేసిన అంశాలను నమోదు చేయించారు. అలాగే రాష్ట్రానికి అధికారులను పంపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వికాస్ రంజన్ భట్టాచార్య మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల నమోదులో తీవ్రమైన అవకతవకలు జరిగాయని, అర్హతలేని వారిని కూడా ఓటర్లుగా చేర్చారని పేర్కొన్నారు. టీచర్లు కానివారిని ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఓటర్లుగా చేర్చారని, అలాగే పట్టభద్రులు కాని వారిని పట్టభద్రుల ఓటర్లుగా చేర్చారని ఆయన విమర్శించారు. ఓటర్ల జాబితాలోని అనర్హులను తొలగించాల్సిందిగా ఇసిని కోరామని తెలిపారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంత ఘోరమైన అవకతవకలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. అనర్హులైన ఓటర్ల నమోదుకు వెంటనే అడ్డుకట్ట వేయాలని, అవకతవకలను సరిచేయాలని కోరారు.



ఇసికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం ఎంపిలు

సిఇసికి ఏచూరి లేఖ

కాగా ఇదే అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సిఇసి) సిపిఎం ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి లేఖ రాశరు. ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనర్హత గల ఓటర్లను తొలగించాలని, నిష్పాక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలోని అక్రమాలు, అవకతవకలకు సంబంధించిన ఆధారాలను కూడా ఏచూరి తన లేఖకు జత చేశారు. ఇందుకు సంబంధించి తమ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన వివరాలను లేఖకు జత చేసినట్లు ఏచూరి పేర్కొన్నారు. అనర్హులైన ఓటర్లు లేని కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేసి స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

టిటిడి ఇఒకు జైలు శిక్ష

- 12 గంటలకు తీర్పు, 2 గంటలకు స్టే

ప్రజాశక్తి - తిరుమల, అమరావతి

టిటిడిలోని ధర్మప్రచార పరిషత్తులో పనిచేస్తున్న ముగ్గురు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయలేదని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డికి మంగళవారం హైకోర్టు శిక్ష ఖరారు చేసింది. మధ్యాహ్నం 12 గంటలకు హైకోర్టు తీర్పునిచ్చింది. ధార్మిక సంస్థలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉన్నందున .. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తే అదే బాటలో వందలాదిమంది ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించే అవకాశం ఉందనే విషయాన్ని డివిజన్ బెంచ్‌కు టిటిడి అప్పీలు చేసుకుంది. దీంతో హైకోర్టు మధ్నాహ్యం రెండు గంటలకు స్టే ఇచ్చింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ధర్మారెడ్డి అప్పీలు పిటిషన్‌ను బుధవారం విచారిస్తామని డివిజన్ బెంచ్ ప్రకటించింది.

మోడీ పాలనలో భారీగా విదేశీ రుణం

• 2014వరకు రూ.4.32 లక్షల కోట్లు • ఆ తరువాత ఎనిమిదేళ్లలోనే 8.28 లక్షల కోట్లు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రాలు చేసే రుణాలపై అడ్డగోలుగా పరిమితులు విధిస్తున్న కేంద్ర ప్రభుత్వం అదే సమయంలో విచ్చలవిడిగా విదేశాల నుండి రుణం తీసుకుంటోంది. దీంతో విదేశీ రుణభారం భారీగా పెరుగుతోంది. సమాచార హక్కు చట్టం కార్యకర్త ఇనగంటి రవికుమార్ దరఖాస్తుపై కేంద్రం అందించిన వివరాలను అధ్యయనం చేస్తే మోడీ ప్రభుత్వ హయంలో రుణభారం ఏ విధంగా పెరిగిందో అర్ధమవుతుంది. మోడీ అధికారంలోకి రాకముందు (2014 వరకు) విదేశీరుణాలు 4,32,950 కోట్ల రూపాయలుగా నమోద య్యాయి. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటివరకు ఈ రుణాలు 12,61,929 కోట్లకు చేరుకున్నాయి. అంటే అంతకు ముందు సంవత్సరాలతో పోలిస్తే 8,28,979 కోట్ల రూపాయలు అదనం. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, ఏఐఐబి, ఐఎఫ్ఏడి, ఎన్‌డిబి, ఐడిఏ వంటి పలు ఆర్థిక సంస్థల నుంచి ఈ రుణాలను సేకరించింది. అలాగే నేరుగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు 7.12 లక్షల కోట్లు ఉండగా, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా తీసుకున్న రుణాలు 88,947 కోట్లుగా రికార్డయ్యాయి. అంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి సుమారుగా లక్ష కోట్ల రూపాయలను విదేశాల నుండి రుణంగా సేకరించింది. మొత్తంమీద ఎనిమిది సంవత్సరాల కాలంలో విదేశీరుణం 83శాతం పెరిగింది. ప్రస్తుత దేశ జనాభా సుమారుగా 140 కోట్లు కాగా, ఒకొక్కరిపై 5,47,493 రూపాయల విదేశీ రుణభారం ఉంది.

రుణ భారతం

రూ. 4.32 లక్షల కోట్లు (2014 వరకు) | రూ. 12.6 లక్షల కోట్లు (2022 వరకు)

కేవలం ఎనిమిదేళ్లలోనే విదేశీ రుణాలు రూ.8.28 లక్షల కోట్లు పెరుగుదల

2023 డిసెంబరు నాటికి రాష్ట్రమంతా భూహక్కు పత్రాల పంపిణీ

క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్న భూహక్కు - భూరక్ష కార్యక్రమంలో భాగంగా డిసెంబరు-2023 నాటికి రాష్ట్రంలో 17,461 గ్రామాల్లో సమగ్ర సర్వే పూర్తి చేయాలని క్యాబినెట్ సబ్‌కమిటీ అధికారులను ఆదేశించింది. విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో భూ హక్కు- భూరక్షపై క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ప్రభుత్వ ముఖ్యసలహాదారులు అజయ్‌కల్లాం భూసర్వే ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ వందేళ్ల తర్వాత రాష్ట్రంలో భూసర్వే ప్రక్రియకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటి వరకు 4.3 లక్షల సబ్ డివిజన్లలో సుమారు రెండు లక్షల మ్యుటేషన్లను పరిష్కరించామని పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరి నాటికి నాలుగువేల గ్రామాలు, మే నాటికి ఆరువేల గ్రామాలు, ఆగస్టు నాటికి తొమ్మిదివేల గ్రామాలు, అక్టోబరు నాటికి 13 వేల గ్రామాలు, డిసెంబరు నాటికి మొత్తం 17,461 గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 3,407 గ్రామాల్లో ఇప్పటి వరకు డిజిపిఎస్ రోవర్ల ద్వారా సర్వే ప్రక్రియ పూర్తయ్యిందని పేర్కొన్నారు. 6,246 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఏరియల్ ఫ్లైయింగ్ ప్రక్రియ పూర్తయిందన్నారు. మరో 13,233 రెవెన్యూ గ్రామాల్లో డ్రోన్ సర్వే ప్రక్రియ చేపట్టాల్సి ఉందని వివరించారు క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో సిసిఎల్ఏ సాయిప్రసాద్, ప్రిన్సిపల్ సెక్రటరీ (పిఆర్ అండ్ ఆర్‌డి మైన్స్) గోపాలకృష్ణ ద్వివేది, సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమిషనరు సిద్ధార్ధజైన్, అడిషనల్ డైరెక్టర్ (సర్వే) పులి శ్రీనివాసులు, పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనరు కోనా శశిధర్, స్పెషల్ కమిషనన్ పిఆర్ అండ్ ఆర్‌డి మహేష్ మైన్స్ డైరెక్టర్ విజి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్లకు పదోన్నతులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2022-23 ప్యానెల్ కింద అర్హత గల తహసీల్దార్లకు సెక్షన్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్లు, డిప్యూటీ కలెక్టర్ క్యాడర్‌కు అడహాక్ కింద ప్రమోషన్లు ఇస్తూ ప్రభుత్వం మంగళవారం జిఓఎంఎస్ నెంబరు 747ను విడుదల చేసింది. ఈ జిఓ ద్వారా 71మంది తహసీల్దార్లు పదోన్నతి పొందారు.

15 నుంచి నెల్లూరులో ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజారవాణా పరిరక్షణ, ఆర్‌టిసిలో కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహించే ఎపిఎస్ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 12వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 15, 16, 17 తేదీల్లో నెల్లూరులో నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్‌కె జిలాని బాషా, సిహెచ్ సుందరయ్య తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వంలో విలీనం చేశాక ప్రభుత్వ ఉద్యోగులుగా మారినా సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత పెరిగిపోవడం, ఆర్‌టిసిని ప్రైవేటీకరించడం లాంటి కీలక అంశాలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని రవాణారంగ కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

గాయపడ్డ వైసిపి నేత కన్నుమూత

రూ.10లక్షలు సాయం

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

ఈ నెల7న విజయవాడలో జరిగిన అధికారపార్టీ జయహో బిసి మహాసభకు హాజరై తొక్కిసలాటలో గాయపడిన తాడేపల్లిగూడెం నియోజకవర్గం నాయకులు ఎడవల్లి సుబ్బారావు (62) మంగళవారం మరణించారు. తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో ఎడవల్లి సుబ్బారావు భౌతికకాయాన్ని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం సందర్శించి నివాళులర్పించారు. ఎడవల్లి సుబ్బారావు కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల ఆర్థికసాయాన్ని పార్టీ తరపున సిఎం అందిస్తారని తెలిపారు. ఎడవల్లి సుబ్బారావుకు మెరుగైన వైద్య చికిత్స అందించినప్పటికీ మరణించారని, ఆయన మృతి బాధాకరమని కొట్టు సత్యనారాయణ అన్నారు.

ఉసురు తీసిన పంట నష్టాలు

• అప్పుల బాధతో రైతు ఆత్మహత్య
• గుండెపోటుతో మరొకరు

ప్రజాశక్తి-తాడిమర్రి /మర్రిపాడు

నరసింహులు, రామాంజనేయులు

పంట నష్టాలను భరించలేక రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో ఇద్దరు రైతులు మృతి చెందారు. అప్పుల బాధ తాళలేక ఒకరు ఆత్మహత్య చేసుకోగా, తుపాను ప్రభావంతో పంట దెబ్బతిందన్న ఆందోళనతో గుండెపోటుతో మరొకరు మృతి చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... శ్రీ సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం పూల ఓబయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకులేటి రామాంజనేయులు(60)కు తనకున్న నాలుగు ఎకరాల పొలంలో వేరుశనగ, కంది పంటలు సాగు చేసేవారు. పంటల సాగు, కుటుంబ అవసరాల నిమిత్తం సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు చేశారు. గత ఐదేళ్లుగా పండిన పంటలు చేతికందకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. రుణ దాతల నుంచి ఒత్తిడి అధికం కావడంతో తీవ్ర మనోవేదనతో సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. రామాంజనేయులకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం అల్లంపాడు గ్రామానికి చెందిన కోలకాని నరసింహులు (45) తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో మిరప పంట సాగు చేశారు. తుపాను ప్రభావంతో మిరప చెట్లు దెబ్బతినడంతో తీవ్ర ఆందోళనకు గుర్యారు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడి కూడా రాదేమోన్నబెంగతో మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

'హైడ్రో పవర్'ను అదానీకి అప్పగించడంపై నిరసన

ప్రజాశక్తి - పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఎర్రవరం వద్ద తలపెట్టిన హైడ్రో పవర్ ప్రాజెక్టును అదానీ గ్రూపునకు అప్పగించడాన్ని నిరసిస్తూ ఎపి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం అదానీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనంగి చిన్నయ్యపడాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ద్రోహం చేస్తున్నాయని విమర్శించారు. చింతపల్లి - కొయ్యూరు సరిహద్దు ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టును అదానీ గ్రూపునకు అప్పగించేందుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఇటీవల నరేంద్ర మోడీ విశాఖ పర్యటించినప్పుడు.. ఆయన మెప్పు కోసం సిఎం జగన్మోహన్‌రెడ్డి హైడ్రో పవర్ ప్రాజెక్టులను కార్పొరేట్లకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు గిరిజన చట్టాలకు, హక్కులకు విఘాతం కలిగించేలా ఉన్నాయన్నారు. గిరిజనులకు నష్టం చేకూర్చే పవర్ ప్రాజెక్టును రద్దు చేసేంత వరకు పోరాటాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి ఎర్రబొమ్మల ఉపసర్పంచ్ సోమరాజు సింహాచలం, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

చింతపల్లిలో అదానీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు తగవు

గిరిజన చట్టాలను అతిక్రమించి హైడ్రో పవర్ ప్రాజెక్టును అదానీ గ్రూపునకు అప్పగించడం రాజ్యాంగ విరుద్ధమని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనర్స అన్నారు. పాడేరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

'రైటాఫ్' పేరిట దోచిపెట్టేశారు !

ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల మాఫీ
పార్లమెంటులో ప్రకటించిన కేంద్రం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని బడా కార్పొరేట్లకు గత ఐదేళ్లలో అక్షరాలా రూ.పది లక్షల కోట్లకు పైబడి ప్రజల ధనాన్ని దోచిపెట్టినట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో నిస్సిగ్గుగా ప్రకటించింది. రాజ్యసభలో సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కరాడ్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఈ విషయం చెప్పారు. భారత రిజర్వుబ్యాంకు (ఆర్‌బిఐ) గణాంకాల ప్రకారం ఐదేళ్లలో బ్యాంకులు రూ.10,09,510 కోట్లు రుణమాఫీ (రైటాఫ్) చేశాయని తెలిపారు.

సంవత్సరం	రుణమాఫీ (కోట్లలో)
2017-18	రూ. 1,61,328
2018-19	రూ. 2,36,265
2019-20	రూ. 2,34,170
2020-21	రూ. 2,02,781
2021-22	రూ. 1,74,966
మొత్తం	రూ.10,09,510

పోర్టులకు 11,779 ఎకరాలు

దేశంలోని ప్రయివేటు కంపెనీలకు ఆరేళ్లలో 11,779.42 ఎకరాలు ఇచ్చినట్లు కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. రాజ్యసభలో ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో పోర్టుల కోసం ప్రయివేటు కంపెనీలకు 11,779.42 ఎకరాలు లీజుకిచ్చామని పేర్కొన్నారు.

ఏడాది	ఇచ్చిన ఎకరాలు
2016	299.63
2017	6803.84
2018	269.36
2019	3967.68
2020	115.91
2021	322
మొత్తం	11,779.42

కళాకారులతో కలిసి నృత్యం చేస్తున్న మంత్రి రోజా

కళారూపాలను భావితరాలకు అందించాలి

• రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి రోజా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

దేశం అభివృద్ధి చెందుతున్న క్రమంలో సంస్కృతి, సంప్రదాయాలతోపాటు వివిధ కళారూపాలను కూడా భావితరాలకు అందించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా అన్నారు. విశాఖలోని సిరిపురం వద్దగల వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న స్వర్ణోత్సవ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాకారులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. తిరుపతి, గుంటూరు, రాజమండ్రిలలో కళాకారుల జోనల్ స్థాయి పోటీలను పూర్తి చేసుకొని విశాఖలో పోటీలకు శ్రీకారం చుట్టామన్నారు. ఉత్తరాంధ్ర కళాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సంబరాల్లో భాగంగా ప్రదర్శించిన పులి వేషాలు, తప్పెటగుళ్లు, థింసా నృత్యం, జానపద గీతాలు, కోలాటం, ఏకపాత్రాభినయం, కూచిపూడి, భరతనాట్యం, బుర్రకథలను ఆమె తిలకించారు. విజయనగరం జిల్లా కాంచన బృందం వారితో కలిసి థింసా నృత్యం చేశారు. అనంతరం కళాకారులకు సర్టిఫికెట్లను బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎపి రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ వంగపండు ఉష, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

హద్దు మీరితే లైసెన్స్‌లు రద్దు

• తిరుమలలో దుకాణదారులకు టిటిడి నోటీసులు

ప్రజాశక్తి - తిరుమల

దుకాణాలు, హాకరు లైసెన్సులు ద్వారా వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారంతా ఇకపై టిటిడి నిర్ణయించిన హద్దుల్లోనే వ్యాపారాలు నిర్వహించుకోవాలని, హద్దు మీరిన వారిని, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారి లైసెన్సులను రద్దు చేస్తామని టిటిడి నోటీసులు జారీ చేసింది. యాత్రికుల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారులపై యాత్రికుల నుంచి ఫిర్యాదులు అందాయని నోటీసులో టిటిడి పేర్కొంది. ఆక్రమణలు తొలగించేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశారని అందులో పేర్కొన్నారు. ఇకపై టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహిస్తే స్వాధీనం చేసుకున్న వస్తువులు, సరుకులు తిరిగి ఇచ్చేది లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారి లైసెన్సులను, టిటిడి రెవెన్యూ తుది నిర్ణయంతో దుకాణాలు, లైసెన్సులు రద్దు చేస్తామని పేర్కొన్నారు.

ఎయిడెడ్ టీచర్లకు సర్వీస్ పాయింట్లు ఇవ్వాలి

టీచర్స్ గిల్డ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ టీచర్లందరికీ బదిలీలలో అన్యాయం జరగకుండా సర్వీస్ పాయింట్లను ఇవ్వాలని టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం టీచర్స్ గిల్డ్ రాష్ట్ర నాయకులు సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ ఏడాది మార్చి 28న రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 2,150 మంది టీచర్లను ప్రభుత్వంలో విలీనం చేశారని, వారందరికీ సర్వీస్ పాయింట్లను ఇవ్వకపోతే బదిలీల్లో నష్టం జరుగుతుందని తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకొని బదిలీల్లో ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా సర్వీస్ పాయింట్లను ఇవ్వాలని కోరారు.

గోవాలో నవీన్‌రెడ్డి అరెస్ట్..?

• కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మన్నెగూడలో డాక్టర్ వైశాలి కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడు నవీన్‌రెడ్డిని గోవాలోని కాండోలిమ్ బీచ్‌లో అదిభట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఇంకా పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. తాజాగా పోలీసులు రిమాండ్ రిపోర్టును కోర్టుకు సమర్పించగా, అందులో పలు కీలక అంశాలను పోలీసులు ప్రస్తావించారు. ప్రధాన నిందితుడైన నవీన్‌రెడ్డి 32 మంది అనుచరులను ఇప్పటికే అరెస్ట్ చేయగా, వారికి 14 రోజుల రిమాండ్ విధించారు. వారు ఉపయోగించిన కారు శంషాబాద్ అటవీ ప్రాంతంలో లభ్యమైంది. ఆ కారులో కీలక వస్తువులు దొరికాయి. నవీన్‌రెడ్డి అరెస్టుతో ఈ కేసులో అన్ని అంశాలు బహిర్గతమయ్యే అవకాశాలున్నట్టు సమాచారం. ఈనెల 9న యువతిని అపహరించిన రాష్ట్రం మొత్తం అలజడి సృష్టించిన విషయం విదితమే.

సవరణ

ప్రత్యేకహోదాకు సంబంధించిన ప్రశ్నను ఎంపి పిల్లి సుభాష్‌చంద్రబోస్ అడిగినట్లు 13.12.2022 నాటి పత్రిక మొదటి పేజీలో ప్రచురితమైంది. ఆ ప్రశ్నను పంజాబ్‌కు చెందిన సభ్యుడు విక్రం జిత్ సింగ్ అడిగారు. పొరపాటుకు చింతిస్తున్నాం.

స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల వైపు నెట్టడం తగదు

• విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ ఆదినారాయణ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కుట్రపూరితంగా ఆర్థిక నష్టాల వైపు నెట్టడం తగదని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంనాటికి 670వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎస్ఎంఎస్ - 2 విభాగం కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరంలో నష్టాలు రాకుండా విశాఖ ఉక్కు యాజమాన్యం ముందస్తు ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును వంద శాతం అమ్మాలన్న కుట్రలతో ఉత్పత్తికి కావలసిన ముడి సరుకును అందించకుండా ఎనిమిది నెలలుగా ప్లాంట్‌లో ఉత్పత్తిని కుంటుపరుస్తూ వస్తోందన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ఆర్థికంగా నష్టాల్లోకి నెట్టాలని మోడీ సర్కారు చూస్తోందని తెలిపారు.

ముడి సరుకుల కొరత లేకుండా చూడాలని, ప్లాంట్‌ను లాభాలవైపు నడపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్మాగారంలో రోజురోజుకూ మ్యాన్‌పవర్ తగ్గిపోతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గట్టు కార్మికులను నియమించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉంటుందన్న ప్రకటన వెలువడే వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. దీక్షల్లో పోరాట కమిటీ ప్రతినిధులు జె.రామకృష్ణ, కె.శ్రీనివాసనాయుడు, డి.శ్రీనివాస్, గుమ్మడి నరేంద్ర పాల్గొన్నారు.

మాండూస్ తుపాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

• సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాండూస్ తుపాన్ బాధితులకు ఆదుకోవాలని, తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. లక్ష ఎకరాల్లో పొగాకు, 17 వేల ఎకరాల్లో మిరపకు నష్టం జరిగిందని తెలిపారు. అరటి, శనగ రైతులకూ నష్టం వాటిల్లిందని, చిత్తూరు జిల్లాలో అనేక ఇళ్లు కూలాయని, కొన్ని దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పశువులు, గొర్రెలు మరణించడంతో అనేకమంది నష్టపోయారని, ప్రధానంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో అప్పు చేసి పెట్టుబడి పెట్టిన పంట చేతికొచ్చే సమయంలో వర్షం విరుచుకుపడటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని వివరించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, మూడు లక్షల ఎకరాల్లో పనలపై ఉన్న వరి తడిసిపోయిందని తెలిపారు. ధాన్యం రాశుల కింద నుండి నీరు పారిందని, మొలకలు వస్తున్నాయి. గోనె సంచుల కోసం రైతులు ఆర్‌బికెల చుట్టూ తిరిగినా ఫలితం లేదని పేర్కొన్నారు. తుఫాను తీరం దాటి రెండు రోజులవుతున్నా రాష్ట్రాన్ని వర్షాలు వదలలేదని, మరో వాయుగుండం రాబోతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోందని వివరించారు. తుపాను బాధితులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న పరిస్థితిని సమీక్షించాలని కోరారు. తుపాను వల్ల నష్టపోయిన వారందరికీ పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్‌టిసి ఆస్తులు లీజుకు

• పిటిడికి బదలాయింపు
• జిఎస్‌టి నష్టాన్ని తగ్గించుకునేందుకే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

నష్టాలను తగ్గించుకునేందుకు తన ఆస్తులను లీజుకు ఇవ్వాలని ఆర్‌టిసి నిర్ణయించింది. ఆర్‌టిసి స్థానంలో కొత్తగా ఏర్పాటైన ప్రజా రవాణాశాఖ (పిటిడి)కు లీజు ఇవ్వనున్నారు. ఈ ప్రతిపాదనకు తాజాగా ఆమోదముద్ర పడినప్పటికీ నాలుగు నెలల క్రితమే ఈ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. సంస్థ ఆధీనంలోని బస్సులు, ఆస్తులపై భారీగా జిఎస్‌టి చెల్లించాల్సి వస్తున్నందునే ఈనిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీనివల్ల కోట్లాది రూపాయలు సంస్థకు మిగిలే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. 2019 డిసెంబర్‌లోనే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చిన విషయం తెలిసిందే. వీరి కోసం ప్రజారవాణా శాఖను ఏర్పాటు చేశారు. ఉద్యోగులకు సిఎఫ్ఎంఎస్ ద్వారానే జీతాల చెల్లింపులు చేస్తున్నారు. అయితే ఆర్టీసీ సంస్థ నుంచి 18 శాతం జిఎస్‌టిగా వసూలు చేస్తూ జీతాల చెల్లింపులకు వినియోగిస్తున్నారు. ఇది ఏటా దాదాపు 555 కోట్లు ఉంటున్నట్లు సంస్థ అధికారులు చెబుతున్నారు. ఇది భారమౌతున్న నేపథ్యంలో దీనిపై అధ్యయనం చేసేందుకు గత ఏడాది అక్టోబర్‌లోనే ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసింది. ఈ కమిటీ విస్తృతంగా అధ్యయనం చేసి తన నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలోనే సంస్థకు చెందిన బస్సులు, ఇతర ఆస్తులను ప్రజా రవాణా శాఖకు బదలాయించాలని నిర్ణయం తీసుకుంది. ఇకపై ఉద్యోగులను నేరుగా ప్రజా రవాణా శాఖే ఉపయోగించుకుంటూ బస్సులను నిర్వహిస్తుంది. ప్రస్తుతం బస్సులను 405 కోట్ల రూపాయలు లీజుకు ఇస్తున్నారు. దీనిపై ఉన్న జిఎస్‌టిని ప్రస్తుతం మినహాయింపు లభిస్తోంది. ఇక స్థిరాస్తులను కూడా లీజుకియ్యాల్సి ఉంది. ఈ ఒప్పందం మూడేళ్ల వరకు అమలులో ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

పెన్షన్ పెంపు

మొదటి పేజీ తరువాయి

పరిపాలనా పరమైన అనుమతులు మంజూరుతో పాటు వైఎస్ఆర్‌జిల్లా సోమశిల వద్ద 900మెగావాట్లు,, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రవరం వద్ద 1200మెగావాట్ల సామర్థ్యంతో పంప్డ్ హైడ్రోస్టోరేజి ప్రాజెక్టుల ఏర్పాటుకు షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌లిమిటెడ్ అనుమతులు మంజూరు చేసే నిర్ణయానికి కూడా ఆమోదముద్ర వేశారు.

డిసెంబరు 21న విద్యార్థులకు ట్యాబ్‌లు, ఇ- కంటెంట్

ప్రభుత్వ స్కూళ్లలో 8 వతరగతి చదువుతున్న 4.6లక్షలమంది విద్యార్థులతో పాటు, 60వేలమంది ఉపాధ్యాయులకు ఉచితంగా శ్యామ్‌సంగ్ ట్యాబులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. డిసెంబరు 21న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.668 కోట్ల వ్యయం చేస్తోంది. వీటితో పాటు నూ.778కోట్ల విలువైన బైజూస్ కంటెంట్ ఉచితంగా ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వైద్యఆరోగ్యశాఖలో నాడు-నేడు కింద ఎపిఎంఎస్ఐడిసి చేపట్టిన పనులకు ఆమోదంతో పాటు రాష్ట్రంలో అత్యాధునిక వైద్య చికిత్సల (టెర్షియర్‌కేర్)కోసం 16మునిసిపల్ కార్పొరేషన్లలో ప్రైవేటు రంగంలో మల్టీ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

పట్టణాల్లో భూ సమగ్ర సర్వే కోసం మునిసిపల్ యాక్ట్‌కు సవరణలు:

సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాంతాల్లో సర్వే కోసం, సర్వే సెటిల్మెంట్, రెవెన్యూ సేవలను రీ సర్వే పనుల కోసం వినియోగించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ యాక్ట్-1965, మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ -1995కు సవరణలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

మరి కొన్ని కీలక నిర్ణయాలు:

- ఆంధ్రప్రదేశ్ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదారు పాసుబుక్ యాక్ట్ -1971 సవరణలకు గ్రీన్ సిగ్నల్
- 5 జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన ప్రభుత్వ భూమి కేటాయింపు.
- టిటిడిలో చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఓ) నియామకానికి క్యాబినెట్ ఆమోదం
- చిత్తూరు డెయిరీ భూములను 99ఏళ్లపాటు లీజుకు కేటాయింపు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
భారతీనగర్ బ్రాంచి, విజయవాడ. డోర్ నెం. 54-15-9/1, సర్వీస్ రోడ్, భారతీనగర్ బ్రాంచి, విజయవాడ.

NOTICE UNDER SECTION 13(2) OF ACT OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత : శ్రీ తమ్మా వీరారెడ్డి, డి.నెం. 5-124, వృద్ధాశ్రమం రోడ్డు, పెనమలూరు మండలం, కానూరు - 520007 **(లేదా) తమ్మా వీరారెడ్డి,** తండ్రి : సూరారెడ్డి, డి.నెం. 232, డి.నెం. 8-37, చిన్నపరిమి, వాటర్ ట్యాంక్ దగ్గర, చుండూరు (మం), గుంటూరు జిల్లా, ఎపి.

నేచర్ ఆఫ్ లిమిట్	అనుమతి పొందిన అమౌంట్ (రూ.)	బకాయి మొత్తము (రూ.) ది. 29-11-2022
TERM LOAN 640606680000039	రూ.16,00,000/-	Rs. 17,07,749.90/-

ప్రాధమిక హామీ : గుంటూరు జిల్లా, చిన్నపరిమి గ్రామం మరియు పంచాయితీ, చుండూరు మండలం, వాటర్ ట్యాంక్ దగ్గర, డి.నెం. 232, దగ్గరి డి.నెం. 8-37 వద్ద 262.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ గోడౌన్ బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** తమ్మా శివారెడ్డి గారి ఆస్తి, **దక్షిణం :** జాయింట్ దారి, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** తమ్మా వీర సాంబిరెడ్డి గారి ఆస్తి.

అమ్మా / అయ్యా,

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **టర్మ్ లోన్ క్రింద మా భారతీనగర్, బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 29-11-2022న నిరర్ధక ఆస్తిగా (NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 01-12-2022 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అధిక వడ్డీ రేట్లతో ఆందోళన

- సియోమ్ ప్రెసిడెంట్ వెల్లడి
- పెరిగిన వాహన అమ్మకాలు

న్యూఢిల్లీ : దేశంలోని అధిక వడ్డీ రేట్లు పరిశ్రమను, వినియోగదారులను ఆందోళనకు గురి చేస్తున్నాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియోమ్) ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ పేర్కొన్నారు. వడ్డీ రేట్లకు తోడు దీర్ఘకాల వాహన బీమా ప్రీమియం వినియోగదారులకు ఇబ్బందులను కలిగిస్తుందన్నారు. ప్రస్తుత ఏడాది నవంబర్ వాహన అమ్మకాల గణంకాలను మంగళవారం సియోమ్ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రికార్డ్ స్థాయిలోనే వాహన అమ్మకాలు జరిగినప్పటికీ 2010-11తో పోల్చితే మూడు చక్రాలు, 2016-17తో పోల్చితే ద్విచక్ర వాహన అమ్మకాలు తగ్గాయని వినోద్ అగర్వాల్ పేర్కొన్నారు. 2021 నవంబర్ నెలతో పోలిస్తే గడిచిన నెలలో టోకు వాహనాల అమ్మకాల 19.8 శాతం పెరిగి 15,58,145 యూనిట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 12,99,716 వాహన అమ్మకాలు జరిగాయి. వినియోగదారుల నుంచి సానుకూలత చోటు చేసుకున్నప్పటికీ.. అధిక వడ్డీ రేట్లు ఆందోళనకరంగా మారాయని సియోమ్ పేర్కొంది. ఆర్‌బిఐ గడిచిన మే నుంచి ఇప్పటి వరకు వరుసగా నాలుగు సార్లు రెపో రేటును 2.25 శాతం పెంచి 6.25 శాతానికి చేర్చిన విషయం తెలిసిందే. దీంతో రుణాల చెల్లింపు భారమై వాహన కొనుగోళ్లపై ప్రతికూల ప్రభావం పడనుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పోలీస్ డిపార్ట్‌మెంట్
టెండర్ నోటిఫికేషన్

C.NO.1801-A/SS/GHs/AP/2022 Dt.12-12-2022

హోంగార్డుల వినియోగానికి అవసరమైన డ్రై రేషన్స్ సరఫరా కోసం కొనుగోలు నిమిత్తం అధీకృత డీలర్లు, ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. నియమ నిబంధనలతో కూడిన టెండర్ అప్లికేషన్‌ను ఇ-మార్కెట్ అనగా www.eprocurement.gov.in నుండి నవోట23-12-2022 ఉ.9 గంటల వరకూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

DIPRNo.7067/CL/ADVT/1/1/2021-22 సం./- ఎడిజి ఓపియస్

IFC Imax Fertilizers & Chemicals Pvt. Ltd.,

In Pursuance to the order No 2900 (E) dated 24th October 2015. Issued by Department of Agriculture and Co-operation. Ministry of Agriculture. govt. of India. Imax Fertilizers & Chemicals Pvt. Ltd., hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water soluble mixture of fertilizers as per the specifications given below:

List of The Products

100% Water soluble mixture of fertilizers

1) 19:19:19	6) 16:08:24	11) 12:12:16:02
2) 20:20:20	7) 10:05:36	12) 14:05:32:02
3) 13:40:13	8) 12:26:20	13) 15:25:10:08
4) 13:05:26	9) 10:07:35	14) 10:08:34:02
5) 13:12:26	10) 12:30:15	15) 28:28:00

In all the grades mentioned above. (A) Moisture is Maximum 0.5 per cent. By weight, (B) Total Chloride is less than 0.5 per cent. By weight, (e) Matter insoluble in water is less than 0.5 per cent. By weight, (f) Lead is less than 0.003 per cent. By weight, (g) Cadmium is less than 0.0025 per cent. By weight, (h) Arsenic is less than 0.01 per cent By weight.

Imax Fertilizers & Chemicals Pvt. Ltd., | E-18, Industrial Estate, CTM Road, Madanapalli Chittoor Dist., - 517325, ✆ 9440435352, 94404 37474 email: info@imaxfertilizersandchemicals.com Visit us: www.imaxfertilizersandchemicals.com

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి చిరునామా: 40-5-9/17, 1వ ఫ్లోర్, సిద్ధార్థ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010, ఫోన్: 0866-247474781, 2481731
Email: vijaywada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699
Cell No. 7625079119.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సదరు చట్టం & సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ సదరు నోటిసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటిసులో పేర్కొనబడిన బకాయి **రూ.29,50,349/-** మరియు పూర్తి చెల్లింపువరకు అయిన వడ్డీ మరియు ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు: **1) శ్రీమతి జ్యోతి పసలపూడి, శ్రీ వేణుగోపాల్ పసలపూడి.** వారిని కోరుతూ **ది.01-03-2019**న డిమాండ్ నోటిసు జారీచేశారు.

రుణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.07-12-2022**న దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకున్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుములముగా హెచ్చరించునదేమనగా సదరు ఆస్థితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్థికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా **రూ.29,50,349/-** మరియు దానిపై వడ్డీ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్థి వివరము

కృష్ణాజిల్లా, పటమట యస్.ఆర్.ఓ, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, సర్వే.నెం.4 లో మొత్తం 586.6 చ॥గ॥లలో 27.93 చ॥గ॥ల యు.డి.యస్ లో 1050 చ॥అ॥లలో గల జ్యోతి రెసిడెన్సి మొదటి అంతస్తులోని ఎఫ్.నెం.105 గల ఫ్లాట్ ఈ దిగువ హద్దులలో స్థలం హద్దులు: **ఉత్తరం:** ఉప్పులూరి స్యామలాంబ గారి ఆస్థి, **దక్షిణం:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** 33 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, **పడమర:** ఇతరుల ఆస్థి. **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.104.

తేది : 13-12-2022 సం/- అధీకృత అధికారి
స్థలము : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఆశా వర్కర్స్ యూనియన్
అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పోశమ్మ, ధనలక్ష్మి

- కార్మికులుగా గుర్తించి, రూ.26 వేల వేతనం ఇవ్వాలని మహాసభలో ఏకగ్రీవ తీర్మానం

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె.పోశమ్మ (తూర్పుగోదావరి), కె.ధనలక్ష్మి (రాష్ట్ర కేంద్రం), కోశాధికారిగా ఎ.కమల (ఎన్‌టిఆర్ జిల్లా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 55 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పాటైంది. ఉపాధ్యక్షులుగా బి.సుధారాణి (విజయనగరం), ఎన్.సత్యవతి (అనకాపల్లి), సిహెచ్ పద్మ (కాకినాడ), మంగమ్మ (పాడేరు), రాఘవమ్మ (ప్రకాశం), ధనశ్రీ (కృష్ణా), అన్నపూర్ణ (నెల్లూరు జిల్లా) ఎన్నికయ్యారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖ, ఏలూరు, పల్నాడు జిల్లాల నుంచి మరో ఐదుగురు కోఆప్షన్ సభ్యులుగా నియమితులయ్యారు. కార్యదర్శులుగా వెంకటేశ్వరమ్మ (బాపట్ల), గంగ (చిత్తూరు), సౌభాగ్య (సత్యసాయి జిల్లా), అరుణకుమారి (నంద్యాల), జ్యోతి (పశ్చిమ గోదావరి), వాణిశ్రీ (రంప చోడవరం) ఎన్నుకోబడ్డారు. కోఆప్షన్ సభ్యులుగా గుంటూరు, తిరుపతి, అనంతపురం, కర్నూలు, కోనసీమ జిల్లాల నుంచి మరో ఐదుగురు సభ్యులు నియమితులయ్యారు. ఆశా వర్కర్ల సమస్యలు, యూనియన్ చేసిన పోరాటాలు, విజయాలు, ప్రభుత్వ నిర్బంధంపై యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు రెండు రోజులపాటు చర్చించారు. ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కోవిడ్ కాలంలో చనిపోయిన ఆశా కార్యకర్తల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, కరోనాతో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.50 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, రూ.5 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పించాలని చేసిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వోద్యోగులతో సమానంగా వారంతపు సెలవులు, మెడికల్, మెటర్నటీ లీవ్స్ మంజూరు చేయాలని, రిటైరైనవారి స్థానంలో అదే కుటుంబాలకు చెందిన అర్హులకు తిరిగి అవకాశం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఏడు వేల ఆశా కార్యకర్తల పోస్టులను భర్తీ చేయాలని, జనాభా ప్రాతిపదికన అదనపు కార్యకర్తలను నియమించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆశా కార్యకర్తలకు ఎఎన్‌ఎం ట్రైనింగ్ ఇచ్చి, ఆ పోస్టుల భర్తీ సమయంలో ప్రాధాన్యత కల్పించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ తమ డిమాండ్లను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రాకపోతే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మహాసభ అధ్యక్షవర్గంగా కె.పోశమ్మ, బి.సుధారాణి, వై.మంగమ్మ, డి.అన్నపూర్ణమ్మ, సిహెచ్ పద్మ వ్యవహరించారు. మహాసభలో భాగంగా నిర్వహించిన 'ఆటపాట' కార్యక్రమ విజేతలకు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు బహుమతులు ప్రదానం చేశారు.



అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.పోశమ్మ, కె.ధనలక్ష్మి

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్రఅధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు

వైద్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- మోడీ, జగన్ కార్పొరేట్ల జోడీ : సిహెచ్ నర్సింగరావు

వైద్య రంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్పొరేట్ శక్తులకు దేశసంపద కట్టబెడుతున్నారని, కార్మికుల శ్రమదోపిడీకి సహకరిస్తున్నారని అన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఆశా వర్కర్ల వ్యవస్థ రాకముందు, గ్రామాల్లో ఎవరు ఏ జబ్బులతో చనిపోతున్నారో తెలిసేది కాదన్నారు. వైద్యరంగాన్ని ప్రయివేటుపరం చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కంకణం కట్టుకుందని, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం కూడా అదేబాణీలో ముందుకు సాగుతోందని విమర్శించారు. క్యూబా దేశంలో ఎర్రజెండా పాలన వైద్యారోగ్య రంగానికి పెద్దపీట వేసిందని, కరోనా సమయంలో అక్కడి వైద్యులు, నర్సులు ప్రపంచ దేశాలకు ఎంతో సహకరించారని తెలిపారు. మన దేశ పాలకులు వైద్యరంగాన్ని కార్పొరేట్ శక్తుల కోసం వ్యాపారపరం చేస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగా ప్రభుతాస్పత్రుల్లో సదుపాయాలు మెరుగుపర్చేందుకు మీన మేషాలు లెక్కిస్తున్నారని, ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని అన్నారు. వైద్య రంగంలో రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఏడు వేల పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ఆశా కార్యకర్తలపై పనిభారం పెరుగుతోందని తెలిపారు. కోవిడ్‌తో మరణించిన వారికి రూ.50 లక్షలు చొప్పున పరిహారం చెల్లించకపోతే జగన్ ప్రభుత్వాన్ని కోర్టుకెక్కిస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్ల న్యాయమైన పోరాటానికి సిఐటియు అండగా నిలుస్తుందన్నారు.

గూగుల్ ఉద్యోగులకు పిచాయ్ హెచ్చరిక

- తొలగింపులపై సంకేతాలు

న్యూఢిల్లీ : దిగ్గజ సెర్చింజన్ గూగుల్‌లో భారీగా ఉద్యోగాల తొలగింపులు ఉండొచ్చని రిపోర్టులు వస్తున్నాయి. పలువురి ఉద్యోగుల పనితీరు బాగోలేదని ఆ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్ పేర్కొనడంతో సిబ్బంది తొలగింపులపై సంకేతాలు ఇచ్చారని భావిస్తున్నారు. దీంతో తమ ఉద్యోగాలు ఎప్పుడు ఊడుతాయోననే భయాల్లో వారు పడ్డారు. ఇప్పటికే గ్లోబల్ టెక్ కంపెనీలు అయినా అమెజాన్, మెటా, ట్విట్టర్ తదితర కంపెనీలు ఇటీవల వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఇదే బాటలో గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ కూడా 10వేల మంది సిబ్బందికి పింక్ స్లిప్‌లను జారీ చేయనుందని ఇటీవల రిపోర్టులు వచ్చాయి. దీనికి తోడు పిచాయ్ హెచ్చరికలు ఆ సంస్థ ఉద్యోగుల్లో గుబులు రేపుతున్నాయి.

క్రిప్టో ఎక్సేంజీ 'ఎఫ్‌టిఎక్స్' ఫౌండర్ అరెస్ట్

వాషింగ్టన్ : ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్సేంజీ అయినా ఎఫ్‌టిఎక్స్ సంస్థ వ్యవస్థాపకులు శామ్ బ్యాంక్‌మన్ ఫ్రైడ్‌ను బహమాస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అనుమానాస్పద రీతిలో నిధులను తరలించారనే ఆరోపణలతో ఫ్రైడ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు బహామాస్ అటార్నీ జనరల్ కార్యాలయం తెలిపింది. దీని తర్వాత ఆయన్ను అమెరికాకు అప్పగించే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఖాతాదారులకు సంబంధించిన 10 బిలియన్ డాలర్ల నిధులను తరలించినట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఈ ఎక్సేంజీ నవంబర్ 11న దివాలా తీసిందనే రిపోర్టులతో ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళనకు 6 బిలియన్ డాలర్లను వెనక్కి తీసుకున్నారు. ఇదే సమయంలో కొన్ని వందల మిలియన్ డాలర్ల నిధులను ఫ్రైడ్ అనుమానస్పద రీతిలో తరలించుకుపోయారనే రిపోర్టులు వచ్చాయి.

సిస్కోలో 4000 మంది ఉద్యోగులకు కోత..!

న్యూఢిల్లీ : ప్రముఖ టెక్ దిగ్గజం సిస్కో ఉద్యోగుల తొలగింపునకు కసరత్తును ప్రారంభించిందని సమాచారం. సంస్థలోని 4,000 మంది సిబ్బందికి ఉద్వాసన పలకనుందని మంగళవారం పలు రిపోర్టులు వచ్చాయి. ఈ విషయమై నెల క్రితమే వార్తలు రాగా.. తాజాగా ఈ ప్రక్రియను వేగవంతం చేసిందని సమాచారం. పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. తొలగింపు ఉద్యోగులకు సరైన పరిహార ప్యాకేజీతో పాటు ఇతర మద్దతును అందించడానికి ప్రయత్నాలు చేస్తోన్నట్లు ఆ కంపెనీ వర్గాల సమాచారం.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి-400 018
రీజనల్ ఆఫీస్ : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన
(స్థిర ఆస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి-400018, మహారాష్ట్ర - ఇండియా వద్ద తమ రిజిష్టర్డు కార్యాలయం మరియు బ్రాంచి కార్యాలయం ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్. వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్సు-2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు (సహ-రుణగ్రహీతలు) / సహ-రుణగ్రహీతలు / హామీదారులు అయిన **శేషుబాబు అంగిరేకుల** (రుణగ్రహీత), **ఝాన్సీరాణి అంగిరేకుల** (సహ-రుణగ్రహీత)లను నోటీసులో తెలిపిన **రూ.17,85,832.00 (పదిహేడు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **01 జూలై 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం. **XSEMVJW00487845.**

పైన తెలిపిన రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 13వ విభాగం (4)వ ఉపవిభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **12 డిసెంబర్ 2022**న స్వాధీన పరచుకొనినారు.

ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు **రూ.17,85,832.00 (పదిహేడు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు పంచాయితీ పరిధిలోని డాక్యుమెంట్ నెం.1014/2016, SRO పటమట, 82.16 చదరపు గజాల విస్తీర్ణంలో, సమీప D.నెం: 3-151, R.S నెం: 141లో ఉన్న నివాస ఖాళీ స్థలం, సంపూర్ణమైన ఆస్తి సరిహద్దులు: **ఉత్తరం:** పంచాయితీ రోడ్డు :23.2 అడుగులు, **దక్షిణం :** వెలిశాల గోవిందరావు గారి ఆస్థి : 20.6 అడుగులు, **తూర్పు :** సోమిశెట్టి కొండలు గారి ఆస్థి : 33.3 అడుగులు**, పడమర :** పిన్నిబోయన కోటేశ్వరరావు & నాగేశ్వరరావు గారి ఆస్థి : 34.6 అడుగులు.

ఈ సరిహద్దులు మధ్యనున్న 82.16 చ.గజాలు లేదా 68.69 చ.మీటర్లు విస్తీర్ణంలో పూర్తి హక్కులతో నివాస ఖాళీ స్థలం. ప్రస్తుతం ఆర్‌సిసి బిల్డింగ్ నిర్మాణం డోర్ నెం. 3-164

ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి
తేది: 12-12-2022 మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003. **డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 13(2) క్రింద)

ఇందుమూలంగా **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన)** యొక్క అధీకృత అధికారి వారి రిజిష్టర్డ్ కార్యాలయము : ''త్రిసూల్'', సామర్తేశ్వర్ గుడి ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల **బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.22/1223/ఎ-1, 1వ అంతస్తు, జి.టి.రోడ్డు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524003 మరియు కార్పొరేట్ ఆఫీస్ బొంబాయి డైయింగ్ మిల్స్ కాంపౌండ్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వొర్లి, ముంబాయి-400025** సెక్యూర్డ్ క్రెడిటార్ వారి యొక్క పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు జారీ చేయడమైనది.

అప్లికెంట్ / కో-అప్లికెంట్ / హామీదారుల యొక్క పేర్లు మరియు ఖాతా నెంబర్లు	ఋణం రూ.లలో	స్థిరాస్తుల వివరములు
1) మెస్సర్స్ పావన సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వమిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీమతి పిల్లి వరలక్ష్మి, డి.నెం.10-23-11బి, 2వ అంతస్తు, 3వ లైను, క్రిస్టియన్‌పేట, కావలి టౌన్ మరియు మండలం, ఎన్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524201. **2) శ్రీమతి పిల్లి వరలక్ష్మి,** డి.నెం.11-34-40, పుల్లారెడ్డి నగర్, కావలి, ఎన్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524201. **మరియు : శ్రీమతి పిల్లి వరలక్ష్మి,** ఇంటి డి.నెం.10-49-57, 10వ వార్డు, కచేరిమిట్ట, కావలి మున్సిపాలిటీ, కావలి సబ్ రిజిస్ట్రేషన్, కావలి బిట-2, సర్వే నెం.1988, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524201. **3) శ్రీ పల్లి రామకృష్ణ రెడ్డి,** డి.నెం.11-34-40, పుల్లారెడ్డి నగర్, కావలి, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524201. **లోన్ నెం : 914030057896004** **ఎన్.పి.ఎ తేది : 23.03.2022** **డిమాండ్ నోటీసు తేది : 19.07.2022**	**తేది.24.03.2022** నుండి తదుపరి వడ్డీతో (ఈ మొత్తం వడ్డీ సహా ప్లస్ **23.03.2022** వరకు జరిమానా ఛార్జీలు) ఒప్పందం యొక్క ముగింపు మీద మొత్తం కలిగిన బకాయిలు **తేది.23.03.2022 నాటికి రూ.1,07,82,737/- (అక్షరాల ఒక కోటి ఏడు లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)**	**ఆస్తి నెం.1 (అమ్మకం దస్తావేజు నెం.99/2011) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముతుకూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, కూకపల్లి బిట్-2 పంచాయితీ, మదరాజు గూడూరు గ్రామం, ఇంటి ప్లాట్ నెం.18 నందు 33 అంకణములు 24 చ॥అ॥లు లేదా 266.66 చ॥గ॥లులోని ఆమోదిత లే-అవుట్ నెం.35/2008/DTCPO/NLR తో గల సర్వే నెం.941ఎ, 941బి మరియు 429 లోని ఎకరా 2.50 సెంట్లు మాదిరాజు గూడూరు యొక్క ఆస్తి. **హద్దులు : తూర్పు** : 33 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.17, **పడమర :** ప్లాట్ నెం.13, **దక్షిణం :** ప్లాట్ నెం.19. **ఆస్తి నెం.2 (అమ్మకం దస్తావేజు నెం.3223/2010) :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముతుకూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, కూకపల్లి బిట్-2 పంచాయితీ, మదరాజు గూడూరు గ్రామం, ఇంటి ప్లాట్ నెం.19 నందు 27 అంకణములు 35 చ॥అ॥లు లేదా 219.888 చ॥గ॥లులోని ఆమోదిత లే-అవుట్ నెం.35/2008/DTCPO/NLR తో గల సర్వే నెం.941ఎ, 941బి మరియు 429 లోని ఎకరా 2.50 సెంట్లు మాదిరాజు గూడూరు యొక్క ఆస్తి. **హద్దులు : తూర్పు** : 33 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.18, **పడమర :** ప్లాట్ నెం.13, **దక్షిణం :** కాలువ. **ఆస్తి నెం.3 (అమ్మకం దస్తావేజు నెం.3885/2012) :** గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ రిజిస్ట్రేషన్, వినుకొండ మున్సిపాలిటీ, వినుకొండ, స్థిరాస్తి వివరములు : **ప్లాట్ నెం.3 :** వినుకొండ, ఆర్.ఎస్.నెం./డి.నెం.207, 206/1బి, 212, 213/బి నందు ఎకరా 19.85 సెంట్లులోని ఎకరా 18.13 సెంటు విస్తీర్ణం గల లే-అవుట్ ప్లాట్లులోని 41.66 అంకణములు లేదా 333.33 చ॥గ॥లు విస్తీర్ణంలో వేయబడినది. **హద్దులు : తూర్పు** : సూదనగుంట వనజాక్షి మరియు ఇతరుల కుమారులు యొక్క స్థలం - కొలత 50 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.4 స్థలం - కొలత 60 అ॥లు, **పడమర :** 25 అ॥ల వెడల్పు రోడ్డు - కొలత 50 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.2 స్థలం - 60 అ॥లు.

ప్లాట్ నెం.4 : వినుకొండ, ఆర్.ఎస్.నెం./డి.నెం.207, 206/1బి, 212, 213/బి నందు ఎకరా 19.85 సెంట్లులోని ఎకరా 18.13 సెంటు విస్తీర్ణం గల లే-అవుట్ ప్లాట్లులోని 41.66 అంకణములు లేదా 333.33 చ॥గ॥లు విస్తీర్ణంలో వేయబడినది. **హద్దులు : తూర్పు** : సూదనగుంట వనజాక్షి మరియు ఇతరుల కుమారులు యొక్క స్థలం - కొలత 50 అ॥లు, **దక్షిణం :** ప్లాట్ నెం.4 స్థలం - కొలత 60 అ॥లు, **పడమర :** 25 అ॥ల వెడల్పు రోడ్డు - కొలత 50 అ॥లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.3 స్థలం - 60 అ॥లు.

ఆస్తి నెం.4 (అమ్మకం దస్తావేజు నెం.5342/2014) : గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ రిజిస్ట్రేషన్, వినుకొండ మున్సిపాలిటీ, వినుకొండ గ్రామం, ప్లాట్ నెం.6 లోని వినుకొండ యొక్క 3బి, సర్వే నెం.337/1బిలోని విస్తీర్ణం 46.28 అంకణములు లేదా 370.26 చ॥గ॥లులోని ఎకరా 1.80 సెంట్లులోని 8421.60 చ॥గ॥లు విస్తీర్ణంలో "ఎ" బ్లాక్ యొక్క వేయబడిన లే-అవుట్ ప్లాట్లు. **హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు దారి కొరకు వదిలివేయబడినది, బయట - కొలత 60-3", **దక్షిణం :** 20 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు దారి కొరకు వదిలివేయబడినది, బయట - కొలత 56-3", **పడమర :** ప్లాట్ నెం.7 స్థలం - కొలత 55-8", **ఉత్తరం :** ప్లాట్ నెం.5 స్థలం - 58'-9".

ఆస్తి నెం.5 (అమ్మకం దస్తావేజు నెం.5960/2009) : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు టౌన్, పాదరుపల్లి ఏరియా, ప్లాట్ నెం.5 లోని విస్తీర్ణం 33 అంకణములు లేదా 24 చ॥అ॥లు లేదా 266.66 చ॥గ॥లులోని ఆమోదిత లే-అవుట్ పి.ఆర్.నెం.3 మరియు సర్వే నెం.84/1, పట్టా నెం.68 లోని విస్తీర్ణం ఎకరా 20.00 సెంట్లులోని 1.05 ½ సెంట్లు విస్తీర్ణం నందు వేయబడిన ప్లాట్లు అన్ని హక్కులతో కలదు. **హద్దులు : తూర్పు** : 30 అ॥ల వెడల్పు గల లే-అవుట్ రోడ్డు, **దక్షిణం :** ఎప్లాట్ నెం.6 యొక్క స్థలం, **పడమర :** టి. ఖాజా రసూల్ గారికి అమ్మిన లే-అవుట్ ప్లాట్లు, **ఉత్తరం :** ప్లాట్ నెం.4 యొక్క స్థలం.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) నియమాల ప్రకారం పైన తెలిపిన వ్యక్తులు తదుపరి వడ్డీలు మరియు ఇతర ఖర్చులను తిరిగి చెల్లించడంలో విఫలం చెందియున్నారు. **SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు ఇతర చట్టాల ప్రకారం బ్యాంకు వారు ఈ నోటీసు జారీ చేసిన 60 రోజులలోగా అధీనంలోకి తీసుకోబడుతుంది. ఈ నోటీసు బ్యాంకు వారికి ఎటువంటి పక్షపాతం లేకుండా మొదలుపెట్టే ఇతర చర్యలు మరియు న్యాయపరమైన విధానాలు ఉన్న చట్టాల ప్రకారం దీనిని చేయాల్సి ఉంది.

తేది : 13.12.2022 ప్రదేశము : నెల్లూరు సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73557088	రాఘవులు మొర్ల	06-06-22	74000	0109-విజయవాడ	22-12-2022 3.30 PM
2	72666885	ఎం సుధాకర్	03-09-20	85723	0214-తిరుపతి	21-12-2022 3.30 PM
3	73469223	రాధాక్రిషన్ కమాది	31-03-22	652000	0426-కాకినాడ	21-12-2022 3.30 PM
4	72660245	వల్లం సురేంద్ర బాబు	31-08-20	79000	0473-నెల్లూరు	23-12-2022 3.30 PM
5	73105325	శ్రీనాద్ మేకల	01-07-21	75000	0473-నెల్లూరు	23-12-2022 3.30 PM
6	73188086	డక్కా సునీల్	19-08-21	75000	0473-నెల్లూరు	23-12-2022 3.30 PM
7	73147591	కమ్మర నస్రీన్	27-07-21	187000	0705-అనంతపూర్	21-12-2022 3.30 PM
8	73259509	కాకర్ల రామ్ ప్రసాద్	01-10-21	31000	0741-తణుకు	22-12-2022 3.30 PM
9	73495186	కోటి కృష్ణ మూర్తి	25-04-22	72000	0744-విజయనగరం	23-12-2022 3.30 PM
10	73313726	పెర్నేటి సందీప్	17-11-21	88000	0973-గూడూరు	26-12-2022 3.30 PM
11	73239830	రామాజీ ప్రసన్న లత	21-09-21	40000	0995-నంధ్యాల	21-12-2022 3.30 PM
12	73054046	నరసింహ మూర్తి కాంద్రేగుల	28-05-21	400000	1032-అనకాపల్లి	21-12-2022 3.30 PM
13	73511203	సబ్బిశెట్టి వెంకటేష్ కుమార్	05-05-22	105000	1032-అనకాపల్లి	21-12-2022 3.30 PM
14	73577721	షేక్ బాషా	20-06-22	103800	1034-నరసరావుపేట	26-12-2022 3.30 PM
15	73444100	యడ్లపల్లి శ్రీకాంత్	09-03-22	240000	1624-పిడుగురాళ్ళ	22-12-2022 3.30 PM
16	73542255	దాసరి నరసింహారావు	26-05-22	115000	1624-పిడుగురాళ్ళ	22-12-2022 3.30 PM
17	73268845	గంగాధరరావు బొగ్గవరపు	11-10-21	62000	1624-పిడుగురాళ్ళ	22-12-2022 3.30 PM
18	72753446	నాసరి వెంకటేశ్వర్లు	26-10-20	54753.5	1938-ఆళ్లగడ్డ	26-12-2022 3.30 PM
19	73193685	ఎన్ నాగరాజు	23-08-21	125000	2025-రాయదుర్గం	23-12-2022 3.30 PM
20	73483160	బోయ గోవిందా	13-04-22	113000	2025-రాయదుర్గం	23-12-2022 3.30 PM
21	73221401	అల్లం వెంకట శివారెడ్డి	09-09-21	39100	2259-మాచెర్ల	23-12-2022 3.30 PM
22	73032735	గోగుల విజయమ్మ	07-05-21	50000	2275-బద్వేల్	22-12-2022 3.30 PM
23	72885238	బసిరెడ్డి ముని రెడ్డి	21-01-21	45000	2275-బద్వేల్	22-12-2022 3.30 PM
24	72722038	సోమశేఖర్ బాల	06-10-20	1100000	2280-కళ్యాణదుర్గ్	23-12-2022 3.30 PM
25	72744141	సోమశేఖర్ బాల	19-10-20	399000	2280-కళ్యాణదుర్గ్	23-12-2022 3.30 PM
26	72859312	తిమ్మరాజు టి	04-01-21	130000	2280-కళ్యాణదుర్గ్	23-12-2022 3.30 PM
27	73475370	జుజ్జూరి వంశీ కృష్ణ	07-04-22	146600	2367-జగ్గయ్యపేట	21-12-2022 3.30 PM
28	72679592	జుజ్జూరి వంశీకృష్ణ	10-09-20	102300	2367-జగ్గయ్యపేట	21-12-2022 3.30 PM
29	73254332	నలదల రామ్ గోపాల్	29-09-21	2651000	2392-చీరాల	23-12-2022 3.30 PM
30	73132850	జీడిగుంట ఎస్ భగవానులు	17-07-21	24000	2413-కృష్ణానగర్-విజయవాడ	23-12-2022 3.30 PM
31	73115410	ఉప్పుమాగులూరు శారద	07-07-21	167000	2437-చిలకలూరిపేట	26-12-2022 3.30 PM
32	73000158	ఎస్ వాసుదేవరావు	09-04-21	70000	2703-KT రోడ్డు-తిరుపతి	21-12-2022 3.30 PM
33	73570665	రాజేష్ రాగపత్రుని	15-06-22	289500	2813-గాజువాక-విశాఖపట్టణం	21-12-2022 3.30 PM
34	73582977	రాజేష్ రాగపత్రుని	22-06-22	200800	2813-గాజువాక-విశాఖపట్టణం	21-12-2022 3.30 PM
35	72327008	వల్లూరు కుమారస్వామి	09-12-19	118000	2825-గాంధీ పార్క్-గుంటూరు	21-12-2022 3.30 PM
36	73171677	పిన్నమనేని చంద్ర శేఖర్	09-08-21	109000	2825-గాంధీ పార్క్-గుంటూరు	21-12-2022 3.30 PM
37	73379120	జంపని గోపి	11-01-22	70000	2825-గాంధీ పార్క్-గుంటూరు	21-12-2022 3.30 PM
38	73392402	దాడినబోయిన గోపాలరావు	24-01-22	49200	2825-గాంధీ పార్క్-గుంటూరు	21-12-2022 3.30 PM
39	72848840	కాకర్ల మల్లికార్జున	28-12-20	12000	3122-గొల్లపూడి-విజయవాడ	23-12-2022 3.30 PM
40	73313370	వెల్లూరు శ్రీనివాస్ రాజ్	16-11-21	63000	3991-MVP కాలనీ-విశాఖపట్టణం	22-12-2022 3.30 PM
41	73211349	ఓజే రామ స్వామి	03-09-21	35000	4159-సి క్యాంప్ సెంటర్ కర్నూలు	23-12-2022 3.30 PM
42	73406504	రంగినేని భవానీ శంకర్	04-02-22	550000	4284-వెంకటగిరి	22-12-2022 3.30 PM
43	73066607	గండు శేఖర్	07-06-21	151000	4284-వెంకటగిరి	22-12-2022 3.30 PM
44	72861065	కొలపూడి ప్రసాద్	05-01-21	20000	4284-వెంకటగిరి	22-12-2022 3.30 PM
45	73472063	రాసిపోగుల మధు	04-04-22	40000	4494-ధోన్	23-12-2022 3.30 PM
46	73240503	బడుగు గిరిబాబు	21-09-21	20000	8170-కంకిపాడు-విజయవాడ	23-12-2022 3.30 PM
47	73529609	మీగడ మరియన్న	18-05-22	90000	9396-నూనెపల్లి	21-12-2022 3.30 PM
48	73319028	మీగడ మరియన్న	22-11-21	89000	9396-నూనెపల్లి	21-12-2022 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి
తేది: 14-12-2022 HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

సైబర్ మాయ!

సైబర్ నేరగాళ్ల మాయలో చిక్కుకుని విలవిల్లాడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇంటర్నెట్ ఆధారంగా జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వాల వైఫల్యం ఇందుకు ప్రధాన కారణమవుతోంది. తెలిసి కొంచెం, తెలీక మరికొంచెం ఇటువంటి మోసాలకు గురవుతున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) 2021 సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన నివేదిక ప్రకారం సైబర్ మాయకు సంబంధించిన కేసులలో 10,303 కేసులతో తెలంగాణ అగ్రస్థానంలో ఉండగా, 8,829 కేసులతో ఉత్తర ప్రదేశ్ ద్వితీయ స్థానంలో, 8,136 కేసులో కర్ణాటక తృతీయ స్థానంలో, 1875 కేసులతో ఆంధ్రప్రదేశ్ ఏడో స్థానంలో ఉన్నాయి. 2019, 2020లో సైతం వరుసగా 1886, 1899 సైబర్ నేరాలు రాష్ట్రంలో నమోదవడం ఆందోళన కలిగిస్తోంది.

ఎక్కువగా సామాన్యులు చిక్కుకునేదాన్ని ఫిషింగ్ ఎటాక్ అంటారు. ఇందులో మనంత మనంగా సమాచారం ఇచ్చి, మోసపోయేలా చేస్తున్నారు. తను వాడుకున్న రూ.2 లక్షలు సంపాదించడం కోసం ఇంటర్నెట్‌లో సెర్చ్ చేసిన గుంటూరు జిల్లా ఫిరంగిపురం బాలిక కిడ్నీ ఇస్తే రూ.7 కోట్లు ఇస్తామంటూ సైబర్ మోసగాళ్లు ఇచ్చిన ప్రకటన చూసి రూ.16,40,900 మోసపోవడం ఇందుకు తాజా ఉదాహరణ. ఇవే కాదు మన సెల్ ఫోన్‌కు మీ బ్యాంక్ అకౌంట్, ఎటిఎం కార్డు బ్లాక్ చేశాం, వెంటనే ఈ క్రింది లింక్ ఓపెన్ చేసి, వివరాలివ్వండి అని పేర్కొంటారు. మన ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఒటిపి... ఇలా వివరాలన్నీ అడిగి మన అకౌంట్‌లోని మొత్తాన్ని లూటీ చేస్తారు. మనకు ఆ బ్యాంకుకు సంబంధించి ఏమైనా అనుమానాలున్నా, వివరాలు కావల్సి వచ్చినా, నేరుగా వెళ్లి తెలుసుకోవడం, లేదా ఆ బ్యాంకు వారు ఇచ్చిన హెల్ప్ లైన్‌లోకో, యాప్‌లోకో వెళ్లాలి మినహా ఊరూపేరూలేని వాటిని క్లిక్ చేసి మోసపోరాదు. మీ నెంబర్‌కు లాటరీ వచ్చింది, మీకు రోజుకు రూ.7 వేలు జీతం ఇస్తాం, మీ అకౌంట్‌లో డబ్బులు వేస్తాం తరహా లింక్‌లు పంపి, అవి క్లిక్ చేస్తే మన సమాచారం మొత్తం సేకరించి మోసగించే కరోడా నేరగాళు పెరిగిపోతున్నారు. కొన్నిసార్లు వినియోగదారుల ప్రమేయం లేకుండా కూడా అకౌంట్‌ను ఖాళీ చేస్తున్నారు. ఢిల్లీలో కొద్ది రోజుల క్రితం సెక్యూరిటీ సర్వీసెస్ ఫర్మ్ డైరెక్టర్‌కు వరుసగా బ్లాంక్ కాల్స్ వచ్చాయి. ఆయన ఫోన్ లిఫ్ట్ చేసినా ఏమీ వినిపించలేదు. కానీ, ఆయన బ్యాంక్ ఖాతా నుంచి రూ.50 లక్షలు మాయమైంది. మన సిస్టమ్స్‌కి సాఫ్ట్‌వేర్లు, మొబైల్స్‌కి యాప్స్ పంపి, అవి క్లిక్ చేసిన తరువాత మొత్తం సమాచారాన్నంతా తస్కరించి, మోసగించడాన్ని కీ లాగింగ్ అంటున్నారు. వైరస్‌లు పంపడం ద్వారా, సినిమా వెబ్‌సైట్లపై క్లిక్ చేయగానే వచ్చే యాడ్స్ ద్వారా మరికొన్ని మోసాలు జరుగుతున్నాయి. ఇవిగాక లోన్ యాప్‌ల ద్వారా సాగిస్తున్న దోపిడీ, వేధింపులూ మరో రకం. వాటిపైనా సర్కారు అదుపు లేకపోవడం శోచనీయం. ఒఎల్‌క్స్‌లో అమ్ముతామంటూ, కొరియర్ వచ్చిందంటూ... ఇలా సవాలక్ష తరహాల్లో కేటుగాళ్లు రాటుదేలిపోయారు. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఏమూలకూ సరిపోవడం లేదు. 2021లో దేశంలో మొత్తం 52,974 కేసులు నమోదైతే, అందులో 32,230 కేసులు సైబర్ మోసాలకు సంబంధించినవే. వీటిలో పరిష్కారమై, బాధితులకు న్యాయం జరుగుతున్నది తక్కువే. 2021 సంవత్సరానికి సంబంధించిన నేరాల్లో 37.12 శాతం కేసులు పెండింగ్‌లో ఉండిపోయాయి. పూర్తిస్థాయి ఆధారాలు లభ్యం కాకపోవడం, మోసగించిన వెంటనే రంగులు మార్చే ఊసరవెల్లుల జాడ కనుక్కోవడంలో సైబర్ నిఘా వైఫల్యం ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ప్రజల్లో ఈ తరహా మోసాల పట్ల అప్రమత్తత, అవగాహన పెరగాలి. డబ్బులు ఊరికే రావు... అన్న నిజాన్ని గుర్తించి, సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా స్వీయ జాగరూకతను పాటించాలి. అప్పుడే సర్వం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి నుంచి కొంత బయటపడే అవకాశముంటుంది. ప్రజలకు ఈ తరహా నేరాలపై అవగాహన కల్పించేందుకు సర్కారు చర్యలు తీసుకోవాలి. సైబర్ మోసాలను అరికట్టేందుకు, ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న స్వదేశీ, విదేశీ ముఠాల ఆటకట్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలి.

నివాళి

కామ్రేడ్ ఎంబి జయంతి నేడు



మార్క్సిస్టు సైద్ధాంతిక మేధావి
మాకినేని బసవ పున్నయ్య

జననం : 14-12-1914
మరణం : 12-04-1992

దేశీయ పోర్టులు క్రోనీలకు ధారాదత్తం

విశ్లేషణ

స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో నిర్మించిన ప్రభుత్వ పోర్టులను క్రోనీ పెట్టుబడిదారులు కబళించి వేస్తున్నారు. ఒక్కొక్క పోర్టును తమ వశం చేసుకుంటున్నారు. ప్రభుత్వ మేజర్ పోర్టులనే గాక రాష్ట్ర స్థాయిలో ప్రాంతీయ పెట్టుబడిదారుల మైనర్ పోర్టులను కూడా మింగేస్తున్నారు. మొత్తం పోర్టు రంగంలో ప్రభుత్వ పాత్ర లేకుండా చేయడానికిగాను చట్టాలన్నిటిని మార్చేందుకు కేంద్ర బిజెపి సర్కార్ తెగబడుతున్నది.

నేడు దేశంలో 12 మేజర్ పోర్టులు, 185 మైనర్ పోర్టులు ఉన్నాయి. మైనర్ పోర్టుల్లో 64 మాత్రమే ఎక్కువభాగం సరుకుల ఎగుమతి, దిగుమతి రవాణా చేస్తున్నాయి. మేజర్ పోర్టులు కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఉంటాయి. ఇవన్నీ ప్రభుత్వ పోర్టులు. 'భారత పోర్టుల చట్టం-1908' కింద ఇవి రెగ్యులేట్ చేయబడుతున్నాయి. మైనర్ పోర్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో ఉంటాయి. రాష్ట్ర పరిధిలో నిర్మించే మైనర్ పోర్టులకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరంలేదు. భారత పోర్టుల చట్టం-1908, భారత రాజ్యాంగం...పోర్టుల నిర్వహణలో కేంద్ర, రాష్ట్రాల మధ్య స్పష్టమైన అధికారాల విభజన కూడా చేశాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పోర్టుల అభివృద్ధిపై ప్రత్యేక కేంద్రీకరణ జరిగింది. ప్రభుత్వ రంగంలోనే పోర్టుల నిర్మాణం జరగాలని తీర్మానించి లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టాయి. 1991 నాటికి ప్రభుత్వ రంగంలో 11 మేజర్ పోర్టులు ఏర్పడ్డాయి. 1999లో తమిళనాడులో ఎన్నూరు (ప్రస్తుతం కామరాజర్ పోర్టు) పోర్టును కంపెనీ చట్టం కింద నిర్మించారు. ఆ తరువాత ప్రభుత్వ పోర్టుల నిర్మాణం ప్రభుత్వ విధానాల్లో వచ్చిన మార్పుల వల్ల నిలిపేశారు.

అతి తక్కువ కాలంలోనే ప్రభుత్వ రంగంలో ఉన్న మేజర్ పోర్టులు బ్రహ్మాండమైన పురోగతి సాధించాయి. సముద్ర రవాణా సరుకుల ఎగుమతి దిగుమతుల్లో స్వయంసమృద్ధి సాధించాయి. అవసరాలకు అనుగుణంగా స్థాపిత శక్తిని పెంచుకుంటూ విస్తరించాయి. దేశ భద్రతకు కూడా రక్షణ గోడలుగా నిలిచాయి. లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రభుత్వ పోర్టు ఉన్న ప్రతి నగరం మహానగరంగా విస్తరించటానికి, సేవారంగం బహుముఖంగా అభివృద్ధి కావటానికి దోహదపడ్డాయి. సృష్టించబడుతున్న సంపద ఆదాయ పునఃపంపిణీ ద్వారా ప్రజలకు తగిన విధంగా ఆదాయాలు, వారి జీవితాలు మెరుగుపడేందుకు, కొనుగోలు శక్తి పెరగటానికి తద్వారా మార్కెట్‌లో సరుకులకు డిమాండ్ పెరగటానికి దోహదం చేశాయి.

డా॥ బి.గంగారావు

దేశంలో 1991 నాటికి ప్రభుత్వ పోర్టులు తప్ప ప్రైవేట్ పోర్టుల పాత్ర లేదు. 1994 నాటికి మేజర్ పోర్టుల ద్వారా 215 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ (ఓడల ద్వారా సరుకులు ఎగుమతి, దిగుమతి) చేసే స్థాయికి ఎదిగాయి. అప్పుడు మైనర్ పోర్టుల ద్వారా కేవలం 2.5 మిలియన్ టన్నులు అనగా 1.16 శాతం మాత్రమే కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. అది కూడా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న మైనర్ పోర్టుల ద్వారానే అధిక భాగం జరిగేది.

నూతన చట్టం ప్రకారం మేజర్ పోర్టులు సొంతగా కార్గో హ్యాండ్లింగ్ చేయకూడదు. మేజర్ పోర్టుల వద్ద ఉన్న జనరల్ బెర్తులు, ఆయిల్ బెర్తులు, కంటైనర్ బెర్తులు, కంటైనర్ టెర్మినళ్లు, క్రూజ్ టెర్మినల్ తదితరాలన్నీ ప్రైవేట్ సంస్థలే నిర్వహించాలి. కేవలం ల్యాండ్‌లార్డ్ పోర్టులుగా మాత్రమే విధులు నిర్వర్తించాలి. ఆఖరికి పోర్టుల భూములు, ఉద్యోగుల క్వార్టర్లు, పోర్టులు నిర్వహిస్తున్న ఆసుపత్రులు, స్టేడియమ్‌లు, గ్రౌండ్లు అన్నీ కూడా ప్రైవేట్ సంస్థలకు ఇచ్చేయాలి. వీటిని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పినందుకు ఆ సంస్థలు పొందే ఆదాయంలో కొద్ది భాగం పోర్టులకు ఇస్తాయి. 2024 నాటికి 500 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌కు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతేగాక 2030 నాటికి దేశంలో మొత్తం పోర్టు రంగంపై, సముద్రతీర వ్యాపారంపై అదానీ పోర్ట్స్ సంస్థ ఏకస్వామ్యం సాధించటానికి మోడీ- అదానీ ద్వయం వ్యూహ రచన చేసింది.

దేశంలో సరళీకరణ విధానాలు 1991లో చేపట్టిన తరువాత ప్రభుత్వ పోర్టుల అభివృద్ధి నిలిచిపోయింది. ఆధునీకరణ పేర పోర్టు రంగంలోకి విదేశీ, స్వదేశీ ప్రైవేట్ పెట్టుబడులకు గేట్లు తెరిచారు. 2008 నుండి ప్రభుత్వ - ప్రైవేట్-భాగస్వామ్య విధానం (పిపిపి) కింద బెర్తులు, కంటైనర్ టెర్మినళ్ల నిర్మాణం వంటివి చేపట్టటానికి కార్పొరేట్ సంస్థలకు అనుమతి ఇచ్చారు. అలాగే వివిధ రాష్ట్రాల పరిధిలో బడా మైనర్ పోర్టుల నిర్మాణాలకు సైతం అనుమతులు ఇచ్చారు.

దీంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న మేజర్ పోర్టుల కార్గోహ్యాండ్లింగ్ దారుణంగా పడిపోయింది. ఒక పథకం ప్రకారం మేజర్ పోర్టుల కార్గోహ్యాండ్లింగ్ మైనర్ పోర్టులకు మళ్ళించబడింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో చూస్తే దేశంలో ఉన్న అన్ని మేజర్, మైనర్ పోర్టుల ద్వారా 1318 మిలియన్ టన్నుల కార్గోహ్యాండ్లింగ్ చేయబడింది. దీనిలో మేజర్ పోర్టుల ద్వారా 54 శాతం (720 మిలియన్ టన్నులు), మైనర్ పోర్టుల ద్వారా 46 శాతం (598 మిలియన్ టన్నులు) కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. ఏడాది కేడాది మేజర్ పోర్టుల కార్గో హ్యాండ్లింగ్ ప్రాబల్యం తగ్గిపోయేలా పాలకులు అనేక విధానాలు చేపట్టారు.

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత పోర్టు రంగంలో బడా కార్పొరేట్ల గుత్తాధిపత్యం పెంచేందుకు అన్ని రకాల చట్టాలను, నిబంధనలను మార్చేస్తున్నారు. కొద్దిమంది క్రోనీలకు పోర్టులను ధారాదత్తం చేస్తున్నారు. పిపిపి విధానాన్ని మరింత సరళతరం చేశారు. మేజర్ పోర్టులకు రక్షణగా ఉన్న 'మేజర్ పోర్టుల చట్టం-1963'ను మార్చేశారు. ఈ చట్టం అమలులో ఉండటం వల్ల పోర్టులను 100 శాతం అమ్మేయటం సాధ్యం కాదు. అలాగే వివిధ ప్రభుత్వ పోర్టుల ఆస్తులపై కార్పొరేట్ సంస్థలకు పూర్తిస్థాయి హక్కులు కల్పించబడవు. ఇప్పటి వరకు పోర్టు రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు కేవలం మేజర్ పోర్టుల ఆస్తులపైన 30 ఏళ్ళ లీజుకే పరిమితం కాబడ్డాయి. ఆస్తులు పూర్తిగా కార్పొరేట్లకు బదిలీ కావటానికి అవకాశం లేదు. అందువల్ల నరేంద్రమోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పోర్టుల ఆస్తులను కార్పొరేట్‌లకు పూర్తిగా బదిలీ కావటానికి అనేక చట్టాలు తీసుకొస్తున్నారు.

మేజర్ పోర్టుల చట్టం-2021ని పార్లమెంట్‌లో ఆమోదింపచేసుకున్నారు. దీంతో దేశంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 12 మేజర్ పోర్టులు నవంబర్ 2021 నుండి ఈ కొత్త చట్టం పరిధిలోకి వచ్చాయి. ఈ నూతన చట్టం ప్రకారం మేజర్ పోర్టులు సొంతగా కార్గో హ్యాండ్లింగ్ చేయకూడదు. మేజర్ పోర్టుల వద్ద ఉన్న జనరల్ బెర్తులు, ఆయిల్ బెర్తులు, కంటైనర్ బెర్తులు, కంటైనర్ టెర్మినళ్లు, క్రూజ్ టెర్మినల్ తదితరాలన్నీ ప్రైవేట్ సంస్థలే నిర్వహించాలి. కేవలం ల్యాండ్‌లార్డ్ పోర్టులుగా మాత్రమే విధులు నిర్వర్తించాలి. ఆఖరికి పోర్టుల భూములు, ఉద్యోగుల క్వార్టర్లు, పోర్టులు నిర్వహిస్తున్న ఆసుపత్రులు, స్టేడియమ్‌లు, గ్రౌండ్లు అన్నీ కూడా ప్రైవేట్ సంస్థలకు ఇచ్చేయాలి. వీటిని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పినందుకు ఆ సంస్థలు పొందే ఆదాయంలో కొద్ది భాగం పోర్టులకు ఇస్తాయి.

గత జులైలో బొంబాయిలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు కంటైనర్ టెర్మినల్ (జెఎన్‌పిటి)ను దేశంలో మొట్టమొదటి ల్యాండ్‌లార్డ్ పోర్టుగా మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది ప్రభుత్వ పోర్టు. 7 వేల ఎకరాల్లో నిర్మించబడింది. ప్రపంచంలో ఉన్న కంటైనర్ టెర్మినల్ పోర్టుల్లో 27వ ర్యాంకు కలిగి వుంది. దీనికి వందల కోట్లు రిజర్వు నిధులు వున్నాయి. టర్నోవర్‌లో 50 శాతంపైగా లాభాలు ప్రతి ఏడాది పొందుతున్నది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఈ పోర్టును పూర్తిగా బడా కార్పొరేట్‌ల పరం చేశారు.

కరోనా కాలంలో ఆత్మ నిర్భర్ భారత్ పేర దేశంలో జాతీయ మోనెటైజేషన్ పైప్‌లైన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీని ద్వారా ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్మి 2022-25 మధ్యకాలంలో రూ.6 లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 9 పోర్టుల్లో 31 బెర్తులను కార్పొరేట్‌ల పరం చేసి రూ.14,483 కోట్లు రాబట్టటానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే మేజర్ పోర్టులలో 86 ప్రాజెక్టులను పిపిపి కింద కార్పొరేట్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అలాగే ఈ పోర్టుల కింద ఉన్న మొత్తం 240 బెర్తులలో 66 బెర్తులు కార్పొరేట్ సంస్థల చేతుల్లోనే ఉన్నాయి. 2025 నాటికి మిగిలిన బెర్తులనింటిన్ని కార్పొరేట్‌లకు కట్టబెట్టటానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఇప్పుడు సముద్ర తీర ప్రాంతంలో నిర్మించే పోర్టులపై రాష్ట్రాలకు ఎటువంటి అధికారం, హక్కు లేకుండా మరో చట్టం తీసుకురాబోతున్నది. 'భారత పోర్టుల బిల్లు-2022' పేర ముసాయిదా బిల్లును తయారు చేసి పార్లమెంట్ ముందు ఉంచబోతున్నది. ఈ బిల్లు అమలులోకి వస్తే ఇప్పటి వరకు రాష్ట్ర పరిధిలో ఉన్న సముద్ర తీరంలో కొత్తగా మైనర్ పోర్టుల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న మైనర్ పోర్టుల నిర్వహణ, అజమాయిషీ కలిగి ఉండే అధికారాలను రాష్ట్రాలు కోల్పోతాయి. "మారిటైమ్ స్టేట్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్" లో రాష్ట్రాలు కేవలం సలహాలు, సూచనలు చేయడానికే పరిమితం కాబడతాయి. ఈ చర్య రాష్ట్రాలకు సముద్రతీరంపై ఉన్న హక్కులు, సమాఖ్య స్ఫూర్తిని చావుదెబ్బ తీస్తుంది.

ఈ నిరంకుశ బిల్లు వెనుక 9 రాష్ట్రాల పరిధిలో ఉన్న (మొత్తం 7517 కి.మీ) తీర ప్రాంతం మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడమనే కుట్ర దాగివుంది. ఈ బిల్లు ద్వారా మొత్తం తీరప్రాంతంపై కేంద్రానికే సర్వహక్కులు కల్పించుకోబోతున్నది. ఇప్పటికే కార్గోహ్యాండ్లింగ్‌లో కార్పొరేట్ పోర్టుల ఆధిపత్యం పెరుగుతున్నది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాలు తమ పరిధిలోని ప్రాంతీయ బడా పెట్టుబడిదారుల చేత అనేక పోర్టులు నిర్మించాయి. కొన్ని పిపిపి కింద కూడా ఉన్నాయి. వీటన్నింటిపై కేంద్ర అజమాయిషీతోపాటు వాటిని అదానీ లాంటి క్రోనీల పరం చేయటానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నది.

దేశంలో ఇప్పటికే పోర్టు రంగంలో అదానీ సంస్థ అతి పెద్ద సంస్థగా ఎదిగింది. దేశంలో అన్ని పోర్టుల ద్వారా జరిగే కార్గో హ్యాండ్లింగ్‌లో 30 శాతం వాటాకి చేరింది. గత ఏడాది ఆంధ్ర రాష్ట్రంలో ప్రాంతీయ పెట్టుబడిదారులు విశాఖలో నిర్మించిన గంగవరం పోర్టును, నెల్లూరు వద్ద నిర్మించిన కృష్ణపట్నం పోర్టును మోడీ అండతో అదానీ సొంతం చేసుకున్నారు. దేశంలోని ప్రాంతీయ ప్రైవేటు పోర్టులన్నిటినీ స్వాధీనం చేసుకోవటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. 2024 నాటికి 500 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్‌కు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అంతేగాక 2030 నాటికి దేశంలో మొత్తం పోర్టు రంగంపై, సముద్రతీర వ్యాపారంపై అదానీ పోర్ట్సు సంస్థ ఏకస్వామ్యం సాధించటానికి మోడీ- అదానీ ద్వయం వ్యూహ రచన చేసింది. ఈ వ్యూహం దేశ ఆర్థిక వ్యవస్థకే కాక దేశ రక్షణకు కూడా పెనుముప్పు తెస్తుంది.

(వ్యాసకర్త సెల్ : 9490098792)

★

శీతాకాల సమావేశాల్లోనైనా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించేనా!

సమస్య

ఇంటాబయటా నిర్ణయాధికారాలలో మహిళల స్థానం మారకుండా సమాజాభివృద్ధి జరగదని చరిత్ర చెబుతోంది. అణిచివేత నుంచి విముక్తి, స్వతంత్ర వ్యక్తిత్వం ఈ దేశంలో మహిళలకు ప్రధానమైనవి. ప్రపంచ లింగ సమానత్వ సూచీ-2022లో భారతదేశం 146 దేశాలకుగాను 135వ స్థానంలో ఉంది. అత్యధిక లింగ వివక్షత కలిగిన దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని 'ప్రపంచ ఆర్థిక వేదిక' (వరల్డ్ ఎకనామిక్ ఫారమ్) గణాంకాలు చెబుతున్నాయి. ఈ దశలో మహిళలకు కావలసినది కంటితుడుపు చర్యలు కాదు. రాజకీయ రంగంతో సహా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి.

'మహిళల స్థాయిని చూసి ఒక దేశ పరిస్థితి ఎలా ఉందో చెప్పవచ్చు' అని ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్నారు. కొంతమంది మహిళలు పలు రంగాల్లో అత్యున్నత స్థానాలు అధిరోహిస్తూ ఉండవచ్చు. ఇందిరాగాంధీ భారత ప్రధానిగా రాజకీయ రంగంపై బలమైన ముద్ర వేయగలిగినప్పటికీ పురుషులతో సమాన అవకాశాలకు వచ్చేసరికి స్త్రీలు ఇప్పటికీ ఎంతో దూరంలో ఉండటం దురదృష్టకరం.

లింగవివక్ష ఉండకూడదని, స్త్రీపురుష సమాన అవకాశాలను రాజ్యాంగం కల్పించింది. కానీ 75 ఏళ్ళ స్వాతంత్ర్యం తర్వాత స్త్రీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అమ్మ కడుపులో పడినప్పటి నుంచే ఆడపిల్లను హతమార్చే కుట్ర సాగుతోంది. పురుషాధిక్య సమాజంలో సామాజిక కట్టుబాట్లు, దురాచారాలు, స్త్రీల పట్ల పెనుశాపాలుగా మారుతున్నాయి. వరకట్న నిషేధ చట్టం, అత్యాచార నిరోధక చట్టం, నిర్భయ చట్టాలు వచ్చినా నేరాల సంఖ్య తగ్గకపోగా పెరుగుతున్నాయి. ఇంటాబయటా మహిళలు అభద్రతా భావంతో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.



కె. స్వరూపరాణి

"అభివృద్ధికి గీటురాళ్ళలో రాజకీయాలలో మహిళా సాధికారిత కూడా ఒకటి. జనాభాలో సగభాగమైన మహిళలను విధాన నిర్ణయాల్లో భాగస్వాములను చేస్తేనే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం ఉంటుంద"ని ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది.

అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని గొప్పలు చెప్పుకొనే మన దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా తెరమరుగున పడింది. సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో 1/3 వంతు రిజర్వేషన్లు కల్పించాలని మహిళా సంఘాలు సుదీర్ఘ కాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. 1996 సంవత్సరంలో లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రభస జరిగింది. ఆర్‌జెడి, ఎస్‌పి లకు సంబంధించిన లల్లూ, ములాయం, శరద్ యాదవ్‌లు బిల్లు కాగితాలు చించివేశారు. సభ సజావుగా జరగకుండా గందరగోళం సృష్టించారు. మహిళా రిజర్వేషన్ వలన కుటుంబ జీవనం, సామాజిక సంబంధాలు దెబ్బతింటాయని బిజెపి అభ్యంతరం ప్రకటించింది. వామపక్షాలు మినహా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీలకు ఏకాభిప్రాయం లేదని బిల్లు సెలక్ట్ కమిటీకి పంపబడింది. గీతా ముఖర్జీ నాయకత్వాన ఏర్పడిన పార్లమెంటరీ సెలక్ట్ కమిటి ఏకగ్రీవంగా యథాతథంగా బిల్లును ఆమోదించమని తెలిపింది.



వాస్తవానికి అన్ని రాజకీయ పార్టీలు...చట్టసభల్లో 1/3వ వంతు మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో, ఎన్నికల ప్రచారంలో మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాగ్దానాలు చేస్తున్నాయి. ఓట్ల కోసం, రాజకీయ సభల కోసం మహిళలను ఉపయోగించుకుంటున్నాయి. పార్టీలో పదవులు, ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండిచెయ్యి చూపుతున్నాయి. సంవత్సరాలు గడిచినా రిజర్వేషన్ ఊసే ఎత్తటం లేదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే శాసనాలు రూపొందించడంలో, ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషించే వీలు కలుగుతుంది.

మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడున్నరేళ్ళలో మహిళా బిల్లు ప్రస్తావనే లేదు. మహిళా బిల్లు గురించి మోడీ బెల్లం కొట్టిన రాయిలా ఒక్క మాట కూడా మాట్లాడరు. లోక్‌సభలో ఎస్.సి, ఎస్.టి లకు రిజర్వేషన్లు ఉన్నాయి. చట్టసభల్లో ఓబిసీలకు రాజ్యాంగం ఎటువంటి రిజర్వేషన్లు కల్పించలేదు. ఈ అంశంపైన పార్లమెంట్‌లో విడిగా చర్చను చేపట్టాలి. పార్లమెంట్‌లో అలా చర్చ చెయ్యకుండా మహిళా బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మాత్రం రగడ చేస్తున్నారు.

వాస్తవానికి అన్ని రాజకీయ పార్టీలు...చట్టసభల్లో 1/3వ వంతు మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో, ఎన్నికల ప్రచారంలో మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాగ్దానాలు చేస్తున్నాయి. ఓట్ల కోసం, రాజకీయ సభల కోసం మహిళలను ఉపయోగించుకుంటున్నాయి. పార్టీలో పదవులు, ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండిచెయ్యి చూపుతున్నాయి. సంవత్సరాలు గడిచినా రిజర్వేషన్ ఊసే ఎత్తటం లేదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే శాసనాలు రూపొందించడంలో, ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషించే వీలు కలుగుతుంది.

మహిళలు వంటింటికి, పిల్లల్ని కని పెంచటానికి, కుటుంబ ఆలనా పాలనా బాధ్యత వహించాలని...అంతవరకే పరిమితం కావాలనే మనువాద సిద్ధాంతకర్తల ఏలుబడిలో బిల్లుకి మోక్షం కలగదు. పైగా తమ రాజకీయ గుత్తాధిపత్యానికి బీటలు పడతాయనే భయం పాలక వర్గ రాజకీయ పార్టీలలో ఉంది. అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు ఏకపక్షంగా ఆమోదింపచేసుకునే పాలక పార్టీలు మహిళా బిల్లును మాత్రం ఏకాభిప్రాయం పేరుతో సంవత్సరాల తరబడి పెండింగ్ పెడుతున్నాయి.

రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా బిల్లు గత 12 ఏళ్ళుగా పార్లమెంట్ గోడలకు వేలాడుతోంది. మనకన్నా వెనుకబడిన రువాండా, టాంజానియా, ఉగాండా, ట్యునీషియా, దక్షిణ సూడాన్ వంటి ఆఫ్రికా దేశాలే కాదు. మన పొరుగున ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల చట్టసభల్లో మనకన్నా మహిళల సంఖ్య మెరుగ్గా ఉంది. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఆ మేరకు రాజకీయ రంగంతో సహా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. కానీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లునే గట్టెక్కించలేక మూలనపడేసిన ఘనత మన నాయకులది. మహిళలు సాధికారిత సాధించారని ఎవరెన్ని కబుర్లు చెప్పినా వాస్తవ పరిస్థితులు అపహాస్యం చేస్తున్నాయి. ఉన్నత పదవుల్లో ఉన్న రాష్ట్రపతి, ఒకరిద్దరు మంత్రులను చూపించి మహిళలందరూ సాధికారిత సాధించారని ప్రచారం చేస్తున్నారు.

మహిళలు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఓటుహక్కు సాధించుకున్నారు. 1962 నుండి 2014 వరకు పాలనలో మహిళా ఓట్ల శాతం పెరుగుతూ వచ్చింది. పాలనలో మహిళల భాగస్వామ్యం కొరకు జరిగిన ఉద్యమాల ఫలితంగా 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన రిజర్వేషన్లను వినియోగించుకొని స్థానిక సంస్థల్లో మహిళలు 14 లక్షల మంది పాలన సాగిస్తున్నారు. ఎన్నికైన మహిళా ప్రతినిధులను పక్కన పెట్టి వారికి బదులుగా భర్త లేదా కుటుంబ సభ్యులే అన్ని వ్యవహారాలూ చక్కబెడుతున్నారు.

భారత రాజ్యాంగం ఏం చెప్తోంది? చట్టం ముందు అందరూ సమానులే. కుల, మత, లింగ ప్రాంతాల పేరుతో వివక్ష నిషేధం... అని 14,15 అధికరణాలు చెప్తున్నాయి. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్నారు. మహిళా సాధికారిక కనుచూపుమేరలో కనిపించటంలేదు. చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళల సంఖ్యపై కేంద్ర ప్రభుత్వం తాజాగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన గణాంకాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. లోక్‌సభలో 14.94 శాతం, ఇటీవల జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 8.2 శాతం మంది మహిళలు శాసనసభకు ఎన్నికయ్యారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక మహిళ గెలుపొందింది. దేశ వ్యాప్తంగా అసెంబ్లీల్లో 8 శాతం మాత్రమే మహిళలు. 17వ లోక్‌సభలో మహిళల శాతం 14.9 శాతం మాత్రమే. బిల్లు కనుక చట్ట రూపం దాల్చితే లోక్‌సభలో మహిళా సభ్యులు 181కి పెరుగుతారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 175 స్థానాలకుగాను 15 మంది మాత్రమే మహిళలు. 1/3 వ వంతు రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందితే అసెంబ్లీలో 58 మంది మహిళలు ఎన్నికవుతారు.

మహిళా బిల్లుపై జరుగుతున్న చర్చల ప్రక్రియ మహిళల సమానత్వానికి, మహిళాభివృద్ధికి ఆటంకాలుగా ఉన్న ఫ్యూడల్ సంస్కృతికి అద్దం పడుతున్నది. నిర్ణయాధికారాల్లో సమాన భాగస్వామ్యం కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం. పార్లమెంట్‌లో పూర్తి మెజారిటీ ఉన్న బిజెపి మహిళా బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టకుండా తొక్కిపెడుతోంది. బిల్లును శీతాకాల సమావేశాల్లో ఆమోదానికి పెట్టకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ కాలయాపన చేస్తున్న పార్టీలకు మహిళలు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు.

(వ్యాసకర్త : ఐద్వా పూర్వ రాష్ట్ర కార్యదర్శి)

★

జనవాక్యం

సంకల్పసిద్ధి మరో అగ్రిగోల్డ్?

విజయవాడకు చెందిన సంకల్పసిద్ధి మోసాలు రోజూ పత్రికల్లో వస్తున్నాయి. సంస్థ లావాదేవీలు వందల కోట్ల రూపాయలుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. చట్టాలను, రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు ఉల్లంఘించి పెద్దయెత్తున డిపాజిట్లు సేకరించినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయం పన్ను శాఖ, కేంద్ర నేర పరిశోధన సంస్థ సి.బి.ఐ.లు రంగంలోకి దిగి పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలి. ప్రజల ఆస్తులకు కాపలా కుక్కలా ఉంటామన్న కుహనా మేధావులు ఇటువంటి కుంభకోణాలపై పెదవి విప్పరు?

- కంభంపాటి కోటేశ్వరరావు, మురళి నగర్, విశాఖపట్నం.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

కన్నుల పండువగా బాలోత్సవం

- అలరించిన చిన్నారుల ఆటపాటలు

బాలోత్సవం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కెఎల్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ కళా వేదికపైన మంగళగిరి, తాడేపల్లి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కన్నుల పండువగా బాలోత్సవం నిర్వహించారు. ఎంటిఎంసి, రూరల్ మండలాల నుండి ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల నుండి దాదాపు రెండు వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. సైన్స్ ప్రదర్శనలతో బాలబాలికలు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. బాలోత్సవం కమిటీ అధ్యక్షులు, నిర్మల కాలేజీ ప్రిన్సిపల్ వివి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కెఎల్ వర్సిటీ వైస్‌ఛాన్సలర్ విసి డాక్టర్ జి పార్థసారధి వర్మ హాజరయ్యారు. లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల బాలోత్సవం జరుగుతుందని, పిల్లల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రపంచీకరణతో పెరిగిన ఆధునికీకరణ వల్ల కార్పొరేట్ విద్యపై తల్లిదండ్రులు మక్కువ పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల పిల్లల్లోని సృజనాత్మకత కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ వంటి పలు జిల్లాల్లో బాలల విజ్ఞాన కేంద్రాలు నెలకొల్పి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పార్థసారధివర్మ మాట్లాడుతూ ఈతరం పిల్లలు పుట్టుకతోనే టెక్నాలజీ అలవాటు పడుతున్నారని, బాలలు సైతం మొబైల్, ల్యాప్ ట్యాప్ వంటి వాటిని వాడుతున్నారని తెలిపారు. టెక్నాలజీని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఎటువంటి భవిష్యత్తును ఇవ్వాలనే విషయాలపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం వ్యాసరచన, జానపద నృత్యరూపకాలు, మట్టిబొమ్మల తయారీ, లఘు నాటికలు, కోలాటం వంటి పోటీలలో బాల బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో బాలోత్సవ రాష్ట్ర సమన్వయ కన్వీనర్ చిన్నమనేని మురళీకృష్ణ, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి కెఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ వెంకటరామ్, ప్రముఖ వైద్యులు పి ప్రతిభ, అధ్యాపకులు ఆచార్య కె శ్రీపతిరాయ్, కోశాధికారి గాడె సుబ్బారెడ్డి, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ముందు పునరావాసం కల్పించండి

ఆ తర్వాత 'పోలవరం' పూర్తి చేయాలి

ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ రద్దు చేయండి : వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎటపాక (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పునరావాసం కల్పించిన తర్వాతే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎర్రబోరు గ్రామంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్మాణం, పునరావాసం బాధ్యతల నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుందని, కేంద్రాన్ని ప్రశ్నించడంతో సరిపెట్టకుండా పోలవరం నిర్మాణ వ్యయం, పునరావాసం, ప్రత్యేక హోదా కోసం బిజెపితో పోరాటానికి సిద్ధం కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సూచించారు. రూ.53 వేల కోట్లు ఖర్చు అయ్యే ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు మాత్రమే ఇస్తాం.. ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయండి అని కేంద్రం చెబితే నిర్వాసితులు ఏం కావాలని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి వరదలతో లక్షలాది మంది నిర్వాసితులయ్యారని, వారిని ప్రభుత్వం పట్టించు కోవడం లేదని విమర్శించారు. నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం అందిస్తామని, వరద బాధితులకు రూ.10 వేలు సాయం చేస్తామని ఈ ఏడాది సంభవించిన వరదల సమయంలో సిఎం హామీనిచ్చారని తెలిపారు. ఆ తర్వాత వాటి ఊసే లేదన్నారు. హామీలతో రాజకీయ పబ్బం గడుపు కుంటున్నారని విమర్శించారు. తక్షణం వరద బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలంటే పోరాట మార్గమే శరణ్యమని, నిర్వాసితుల ఉద్యమాలకు సిపిఎం నాయకత్వం వహిస్తుందని తెలిపారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా హత్య చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు బెయిల్ వచ్చిందని, జగన్‌కు దళితులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆ బెయిల్‌ను రద్దు చేయించాలని, అనంతబాబును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ.. నాలుగుసార్లు వరదలు వస్తే.. 25 కిలోల బియ్యం, రూ.రెండు వేలతో ప్రభుత్వం సరిపెట్టిందన్నారు. పంట నష్టం అంచనా సరిగా జరగలేదని, రాయితీపై రైతులకు విత్తనాలు, ఎరువులు అంద జేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో కేవలం ఆరు వేల కుటుంబాలకు మాత్రమే పునరావాసం కల్పించారని తెలిపారు. గోదావరి వరదలకు పునరావాస కాలనీలు నీట మునిగాయని, వీటిలో నేటికీ సరైన సౌకర్యాలు లేవని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, కుంజా సీతారామయ్య, లోత రామారావు పాల్గొన్నారు.

'శ్రీనివాస సేతు' పనులు పూర్తి చేయండి

- టిటిడి ఇఒ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

శ్రీనివాస సేతు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలితో కలిసి ఇఒ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ..ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలినవి జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రామానుజ సర్కిల్, సుబ్బలక్ష్మి విగ్రహం, రేణిగుంట, తిరుచానూరు వైపు జరుగుతున్న పనులను సమీక్షించారు. అవసరం అనుకుంటే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంస్థ మేనేజర్ రంగస్వామిని ఆదేశించారు.

14 నిమిషాల్లో 3.75 లక్షల టికెట్లు సేల్

డిసెంబర్ 16 నుంచి 31 వరకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల ఆన్‌లైన్ కోటాను మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు టిటిడి వెబ్‌సైట్‌లో ఉంచారు. 14 నిమిషాల్లోనే మూడు లక్షల75 వేల టికెట్లు అమ్ముడుపోయాయి.

రజకులపై దాడికి పాల్పడ్డ పెత్తందారులపై చర్యలు

- ఏపి రజకవృత్తిదారుల సంఘం డిమాండు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాకినాడ జిల్లా తుని మండలం వేటగుంట గ్రామానికి చెందిన రజక వృత్తిదారుడు పసుపులేటి పెద్ద రాజారావుపై దాడికి పాల్పడ్డ పెత్తందారులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య, కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోనేటి రాజు, కె నాగేశ్వరరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు.

రాజారావుపై దాడిని ఖండిస్తూ తీవ్రంగా ఖండించారు. దారి విషయంపై గ్రామానికి చెందిన గురజాడ వీరబాబు, జగదీష్ గొడవ పెట్టుకొని రాజారావును ఇష్టానుసారంగా కులం పేరుతో దూషిస్తూ దాడి చేసి గాయపరిచారని పేర్కొన్నారు. రజక వృత్తిదారులపై జరుగుతున్న దాడులను అరికట్టేందు కు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ తరహాలో రజకులకు సామాజిక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయి 41వ షూటింగ్ బాల్‌పోటీల్లో ఉత్తమ క్రీడాకారుడిగా అనిల్

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

తెలంగాణా రాష్ట్రం ఆదిలాబాద్ జిల్లాలోని డిఎస్ఎ స్టేడియంలో ఈ నెల 9,10,11 తేదీల్లో జాతీయ స్థాయి 41వ బాలబాలికల షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించారు. అండర్-19 ఛాంపియన్‌షిప్ విభాగంలో 16 రాష్ట్రాల బాలబాలికలు జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో తెలంగాణా జట్టుపై ఆంధ్రప్రదేశ్ జట్టు 15-9, 15-10 పాయింట్లు చేసి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో శ్రీ గౌతమి జూనియర్ కాలేజ్ విద్యార్థి ఎస్.అనిల్ ప్రతిభ చూపి జట్టు గెలుపుకు కృషి చేసి ఉత్తమ క్రీడాకారుడి అవార్డును అందుకున్నాడు.

దశలవారీగా సిఆర్‌డిఎ పరిధి కుదింపు!

- నూతనంగా పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

క్యాపిటల్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారిటీ (సిఆర్‌డిఎ) పరిధిని దశలవారీగా కుదించాలని ప్రభు త్వం యోచిస్తోంది. ఇటీవల అసెంబ్లీలో సిఆర్‌డిఎ చట్టాన్ని సవరించిన పలు మార్పులు చేసింది. ఇందులో భాగంగా తొలుత సిఆర్‌డిఎ పరిధిలోని 58 మండలాలకుగానూ ఎనిమిది మండలాలను, సత్తెనపల్లి మున్సిపాల్టీని తొలగించాలని ప్రతిపాదిం చింది. ఈ ఎనిమిది మండలాలను, సత్తెనపల్లి మున్సిపాల్టీని, పల్నాడు జిల్లా మొత్తాన్ని కలిపి పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా)గా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం మంగళవారం ఆమోదం తెలిపింది. పల్నాడు జిల్లాలోని ఎనిమిది మున్సిపాల్టీలు, 28 మండలాలు, 349 గ్రామాలు, 7281 చదరపు కిలోమీటర్ల పరిధిలో పుడా ఏర్పాటు కానుంది. నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా మొత్తం ఒకే పట్టణాభివృద్ధి సంస్థగా ఆవిర్భవించనుంది. ఇప్పటివరకూ సిఆర్‌డిఎ పరిధిలోని అమరావతి, పెదకూరపాడు, యడ్లపాడు, నాదెండ్ల, ముప్పాళ్ల, సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట మండలాలను పూర్తిగా పుడా పరిధిలోకి తీసుకొచ్చారు. దీంతో, 2014లో ఏర్పాటైన సిఆర్‌డిఎ పరిధిని తొలిసారిగా కుదించినట్టు అయింది. సత్తెనపల్లి మున్సిపాల్టీని కూడా సిఆర్‌డిఎ పరిధి నుంచి తప్పించి పుడా పరిధిలోకి మార్చారు. బాపట్ల అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బాపట్ల జిల్లా మొత్తాన్ని కలిపి ఒకే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఏర్పాటు చేయాలని అధికారులు ఇటీవల ప్రతిపాదించారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. ప్రస్తుతానికి రెండు మున్సిపాల్టీలు, 101 గ్రామాలతో 1301 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ప్రస్తుతం ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కొనసాగుతున్నందున ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని రేపల్లె, బాపట్ల పట్టణాలు, 101 గ్రామాలను కలిపారు. బాపట్ల జిల్లా పరిధిలోని వేమూరు, కొల్లూరు, అమృతలూరు, చుండూరు, భట్టిప్రోలు మండలాలను కూడా బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో కలపనున్నారు. సిఆర్‌డిఎ పరిధిని 2014 ముందున్న విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి (విజిటిఎం)కి పరిమితం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కొత్తగా కొన్ని పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయనుంది. రాజధాని ఏర్పడక ముందు 2015కు ముందున్న విజయవాడ, గుంటూరు, తాడికొండ, మంగళగిరి, తెనాలి ప్రాంతాలు మాత్రమే విజయవాడ అర్బన్ డెవలప్‌మెంట్ (విజిటిఎం) అథారిటీగా ఉండేవి. ఇప్పుడు జగ్గయ్యపేట, నందిగామ, ఉయ్యూరు, గుడివాడ, పొన్నూరు తదితర పట్టణాలను కూడా దశలవారీగా సిఆర్‌డిఎ పరిధి నుంచి తొలగించేందుకు సన్నాహాలు చేస్తోంది.

విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు చేయాలి

లెర్నింగ్ సెల్ ప్రారంభంలో నన్నయ వర్సిటీ విసి

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి)

విద్యార్థులు సాధారణ పుస్తకాలను చదవడమే కాకుండా నూతన విషయాలను ఆవిష్కరించడంపై దృష్టి సారించాలని నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం.జగన్నాథరావు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని ఛాంబర్ కళాశాలలో లెర్నింగ్ సెల్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులనుద్దేశించి జగన్నాథరావు మాట్లాడుతూ కళాశాల నాక్ గుర్తింపునకు వెళ్లేలా కృషి చేయాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచు కుని సరికొత్త ఆవిష్కరణలు చేసినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుం టారని తెలిపారు. బోధనా సిబ్బంది కూడా కొత్త పద్ధతుల్లో విద్యాబోధన సాగించా లని సూచించారు. సమావేశంలో ఛాంబర్ కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహా రావు, సెక్రటరీ కలిదిండి రామరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009. బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-అభ్యర్థి/సర్వజనులకు)
(షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనంచేసుకున్నారు,** దిగువ రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన"**వాటిని విక్రయించబడుతుంది.

1) **దరఖాస్తుదారు & సహ-అభ్యర్థి పేరు& చిరునామా: 1) మిత్ర మార్కెటింగ్,** డోర్ నం.29-4-54, కె సిఎస్ఐ టిఎ బాస్ కాంప్లెక్స్, గోపాల్ రెడ్డి రోడ్, సూర్యారావుపేట్, విజయవాడ-520002. **2) బొందలపాటి ప్రేమలత,** డోర్ నం.43-106/1-59/3ఎ, నందమూరి నగర్, తోట వారి వీధి, సింగ్ నగర్, విజయవాడ-520015. **3) ప్రభు వికాస్ బొందలపాటి,** డోర్ నం.43-106/1-59/3ఎ, నందమూరి నగర్, తోట వారి వీధి, సింగ్ నగర్, విజయవాడ-520015. **ఖాతా నం. 10669791, పూర్తి బకాయి మొత్తాలు:** 09.12.2022 నాటికి **రూ.74,18,548.47 పై.లు (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల నలభై ఎనిమిది మరియు నలభై ఏడు పైసలు మాత్రమే)**
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు:- నిల్
స్థిరాస్తి వివరాలు:
ఐటెం నం.1: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి ఏరియా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, సర్వే నం.8, ప్లాట్ నం.25, 26, గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తుతో డోర్ నం.43-106/1-51, నందమూరివారి స్ట్రీట్, విజయవాడ గ్రామ పోర్షన్ యొక్క 98.00చ.గ.ల విస్తీర్ణం & విజయవాడ-520015లో ప్లాట్ నం.25, అసెస్మెంట్ నం: 1073231325, డోర్ నం.43-106/1-59/3ఎ యొక్క 98చ.గ.లు (81.94చ.మీ.) విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఎన్. విజయ కుమారి ఆస్తి, **దక్షిణం:** ఎన్.ఎస్.ఎన్.రాజు ఆస్తి, **తూర్పు:** ఎం. లక్ష్మి & కె. పద్మావతి ఆస్తి, **పడమర:** 30అ.ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేది & సమయం	ధరావత్తుదాఖలుకు చివరి తేదీ& సమయం
Rs. 51,77,533/-	Rs.5,17,754/-	Rs.1,00,000/-	30.12.2022న ఉ.11గం.ల నుండి మ॥ 12గం.లు వరకు	29.12.2022న సా.05:00గం.ల వరకు

2) **దరఖాస్తుదారు & సహ-అభ్యర్థి పేరు& చిరునామా: 1) శ్రీ లక్ష్మి సాయి ఆయిల్ ట్రేడర్స్,** డోర్ నం.19-14/1-104ఎ1, జెపి టవర్స్ ఎదురుగా, బీరువాల కంపెనీ ముగింపున, రాజ రాజేశ్వర పేట, విజయవాడ హెచ్ఓ-520001. **2) అమర రామ సుధాకర రావు,** డోర్ నం.19-14/1-104ఎ1, జెపి టవర్స్ ఎదురుగా, బీరువాల కంపెనీ ముగింపున, రాజ రాజేశ్వర పేట, విజయవాడ హెచ్ఓ-520001. **ఖాతా నం. 5234619, పూర్తి బకాయి మొత్తాలు:** 09.12.2022 నాటికి **రూ.1,10,60,224.89 పై.లు (రూపాయలు ఒక కోటి పది లక్షల అరవై వేల రెండు వందల ఇరువై నాలుగు మరియు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)**
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు:- నిల్
స్థిరాస్తి వివరాలు:
ఐటెం నం.1: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలోని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ గ్రామ పోర్షన్, ఇంటెరియర్ పోర్షన్, రాజరాజేశ్వరి పేట వద్దగల ఆర్.ఎస్.నం.78/ఎ3, టిఎస్ఆర్ కాపి ప్రకారం పాత ఆర్.ఎస్.నం.78/ఎ, రెవెన్యూ వార్డు నం.14, బ్లాక్ నం.5, టి.ఎస్.నం.6/1, మున్సిపల్ వార్డు నం.14, కొత్త వార్డు నం.19, అసెస్మెంట్ నం.11701/58, అసెస్మెంట్ నం.76754, పాత డోర్ నం.19-14/1-104ఎ పార్ట్, ప్రస్తుత డోర్ నం.19-14/1-104ఎ/1, ప్రస్తుత పాత అసెస్మెంట్ నం.385915, కొత్త అసెస్మెంట్ నం.1073164226లోని ఆర్‌సిసి భవనము, గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తులతోపాటు 123-88చ.గ.లు లేదా 103.57చ.మీ.ల విస్తీర్ణం మొత్తం **సరిహద్దులు: ఉత్తరం:** షేక్ రమిజాబి, లంకపల్లి రమణ ఆస్తి 44.6అ.లు, **దక్షిణం:** తిరుమశెట్టి లక్ష్మణ రావు ఆస్తి 44-6అ.లు, **తూర్పు:** మెరికపుడి వేంకటేశ్వర్లు ఆస్తి 25-0అ.లు, **పడమర:** 30-0అ.ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేది & సమయం	ధరావత్తుదాఖలుకు చివరి తేదీ& సమయం
Rs. 62,01,930/-	Rs.6,20,193/-	Rs.1,00,000/-	30.12.2022న ఉ.11గం.ల నుండి మ॥ 12గం.లు వరకు	29.12.2022న సా.05:00గం.ల వరకు

టెండరు మరియు వేలం అమ్మకం యొక్క నియమాలు& నిబంధనలు:

1. వెబ్‌సైట్ subbarao@bankauctions.in, info@bankauctions.in ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం"** బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది.
2. ఆసక్తిగల బిడ్డరుదారు యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను వెబ్ పోర్టల్:subbarao@bankauctions.in, info@bankauctions.in ద్వారా వారి ధరావత్తును దాఖలుచేయవచ్చును. లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా subbarao@bankauctions.in, info@bankauctions.in) పేరు రిజిస్టరుచేయుట అనునది ఆ తరువాత యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చును, ధరావత్తును పై పేర్కొన్న ఖాతాలో వెబ్ పోర్టల్‌లో బిడ్డరుదారులచే రిజిస్ట్రేషన్ (ఒకసారి) తరువాత పై **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్** పేరున తీసిన రిజర్వు ధరలో 10% ధరావత్తును చెల్లించవలెను. ఆసక్తిగల బిడ్డరుదారులు/కొనుగోలు దారులు దిగువ పత్రాలను
డేటా అప్‌లోడింగ్‌చేయుట, బిడ్ పత్రాలు సమర్పించుట, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్‌పై శిక్షణ/డిమానుస్ట్రేషన్ మొ॥వాటిలో కావలసిన సహకారానికి సంప్రదించండి: **శ్రీ యు. సుబ్బారావు, రీజినల్ మేనేజర్,** subbarao@bankauctions.in **నం.8142000061 మరియు శ్రీ మనోజ్, నం.9515160064, ల్యాండ్ లైన్: 040-23736405, మొబైల్: 8142000062/66,** info@bankauctions.in
3. ఆసక్తిగల బిడ్డరుదారులు వేలంలో స్వయంగా హాజరుకావలెను మరియు పాల్గొనవలెను మరియు తమంతట తాముగా బిడ్డింట్‌లో అతను/ఆమె పాల్గొంటున్నట్లుగా వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుంది. ఏదేని అధీకృత ప్రతినిధి అనుమతించబడదు.
4. ఆసక్తిగల బిడ్డరుదారులు మేనేజర్, **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012** వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును.
5. ఆసక్తిగల బిడ్డరుదారులు ఇందు పేర్కొన్న టెండరు మరియు వేలం అమ్మకం యొక్క **29.12.2022న సా.6గం.లకు లేదా ముందుగా "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"** పేరున తీసిన రిజర్వు ధరలో 10% ధరావత్తు కొరకు పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్టుతోపాటు, అధీకృత అధికారి, **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్స్‌లో సిఫారసుచేసిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్స్ సమర్పించవలెను.
6. ఆస్తిని పరిశీలించుట మరియు ఇతర వివరాల కొరకు, ఆసక్తిగల కొనుగోలుదారు సంప్రదించండి: **మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012 - రాఘవేంద్ర (9845133501).** ఆస్తులు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన"** విక్రయించబడుతుంది.
7. సీల్డు టెండర్లు ఆసక్తిగల బిడ్డరుదారుల సమక్షంలో ఇందు పేర్కొన్న టెండరు మరియు వేలం అమ్మకం గా **30.12.2022న ఉ.10:30గం.లకు** తెరువబడుతాయి. అవి క్లోజ్డ్ టెండర్లు అయి వుండవలెను, అధీకృత అధికారి, అతని అభిప్రాయం మేరకు, టెండరు ప్రక్రియ ముగియుటలో ఒకసారి స్వీకరించిన గరిష్టంగా కోట్‌చేయుటకు ఆసక్తిల బిడ్డరుదారులతో బహిరంగ వేలం నిర్వహిస్తారు, మరియు అట్టి సందర్భంలో, అమ్మకం గరిష్ట బిడ్ చేయు వ్యక్తికి ఆమోదించబడును. అమ్మకం, అయితే, **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ఆమోదం ప్రాతపదికన ఉంటుంది.
8. గెలుపొందిన బిడ్డరుదారు వెంటనే అదే రోజున లేదా ఆలస్యం కాకుండా అమ్మకం పూర్తిఅయిన మరుసటి రోజున అమ్మకం ధరలో **25%** (ధరావత్తుతో కలిపి) చెల్లించవలసి ఉంటుంది. మరియు మిగతా **75%** మొత్తాలు అమ్మకం ఆమోదిత తేదీ నుండి **15 రోజుల్లోగా** చెల్లించవలసి ఉంటుంది. ఒకవేళ **25%** ప్రాధమీక డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, ధరావత్తు జప్తుచేయబడుతుంది మరియ తిరిగి ఇవ్వబడదు. ఒకవేళ గెలుపొందిన బిడ్డరుదారు, పై పేర్కొన్నట్లుగా పూర్తి బిడ్ మొత్తంలో 25%ను చెల్లించుటలో విఫలం చెందినచో, మరో గెలుపొందిన బిడ్డరును పరిగణలోకి తీసుకోబడుతుంది మరియు అమ్మకం ప్రక్రియ పూర్తిచేయబడుతుంది.
9. ఇందు నిర్ణీత సమయంలోగా పూర్తి అమ్మకం పరిగణ స్వీకరించిన తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచేత అమ్మకం సర్టిఫికేట్ జారీచేయబడుతుంది.
10. గెలుపొందిన బిడ్డరుదారు చట్టం క్రింద వర్తించబడునట్లుగా చెల్లించాల్సిన కన్వేయెన్స్, అట్టి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొ॥వాటి ఫీజులు వంటి అన్ని వ్యయాలను భరించవలసి ఉంటుంది.
11. గెలుపొందిన బిడ్డరుదారు చట్టబద్ద బకాయిలు (చట్టబద్ద ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏవేని ప్రభుత్వంకు బకాయివున్న, గవర్నమెంట్ మరియు లోకల్ బాడీలకు చెల్లించాల్సి ఉంటుంది.
12. అధీకృత అధికారి ఏ కారణం చూపకనే ఏదేని టెండరును లేదా బిడ్‌ను లేదా అన్ని బిడ్స్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు వేలంను నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు మరియు వారు ఏదేని ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకం యొక్క నియమనిబంధనలను ఆధునీకరించుటకు కూడా అధికారాలు కలిగియుంటారు.

ప్రదేశం: విజయవాడ, తేది: 14.12.2022
సం/- అధీకృత అధికారి, మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009. బ్రాంచి ఆఫీసు: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
(రుణగ్రహీత/సహ-అభ్యర్థి/సర్వజనులకు)
(షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనంచేసుకున్నారు,** దిగువ రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ప్రాతిపదికన"**వాటిని విక్రయించబడుతుంది.

1) **దరఖాస్తుదారు & సహ-అభ్యర్థి పేరు& చిరునామా: 1) గంధం సిల్క్స్,** 3వ అంతస్తు, షాప్ నం.228 & 220, వస్త్రలత-బిఆర్‌పి రోడ్, విజయవాడ, విజయవాడ హెచ్ఓ-520001, ఆం.ప్ర. **2) గంధం పద్మజ,** డోర్ నం.10-4-94ఎ, అర్జున వీధి, మల్లికార్జునపేట్, విజయవాడ, విజయవాడ హెచ్ఓ-520001, ఆం.ప్ర. **3) రాఘవేంద్ర గంధం,** డోర్ నం.10-4-94ఎ, అర్జున వీధి, మల్లికార్జునపేట్, విజయవాడ, విజయవాడ హెచ్ఓ-520001, ఆం.ప్ర. **4) రాఘవేంద్ర గంధం,** డోర్ నం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలైట్ ఆంధ్రా ఆసుపత్రి, గొల్లపుడి ఎదురుగా, విజయవాడ-521225, ఆం.ప్ర. **5) గంధం లక్ష్మి జయశ్రీ,** డోర్ నం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలైట్ ఆంధ్రా ఆసుపత్రి, గొల్లపుడి ఎదురుగా, విజయవాడ-521225, ఆం.ప్ర. **6) గంధం సత్యనారాయణ,** డోర్ నం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలైట్ ఆంధ్రా ఆసుపత్రి, గొల్లపుడి ఎదురుగా, విజయవాడ-521225, ఆం.ప్ర. **7) గంధం పద్మజ,** డోర్ నం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలైట్ ఆంధ్రా ఆసుపత్రి, గొల్లపుడి ఎదురుగా, విజయవాడ-521225, ఆం.ప్ర. **ఖాతా నం. 8286826 & 14722311, పూర్తి బకాయి మొత్తాలు:** 09.12.2022 నాటికి **రూ.89,68,095.04 పై.లు (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల తొంబై ఐదు మరియు నాలుగు పైసలు మాత్రమే)**
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు:- నిల్
స్థిరాస్తి వివరాలు:
ఐటెం నం.1: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ వారి ఏరియా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విద్యాధర పురం, వేంకటేశ్వర స్వామి టెంపుల్, మువ్వ వారి వీధి, ఆర్.ఎస్.నం.26/1లో డోర్ నం.1-3-27/10 ఆస్తి యొక్క సైటు విస్తీర్ణం 140-24చ.గ.లుల్లో నిర్మించిన నివాసిత ఇల్లు. **సరిహద్దులు: ఉత్తరం:** దర్భ ఆది శేషు ఆస్తి, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **తూర్పు:** చల్లాగుల్ల బాబు రావు ఆస్తి, **పడమర:** చిలకపాటి నాగేంద్ర ప్రసాద్ ఆస్తి.

రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేది & సమయం	ధరావత్తుదాఖలుకు చివరి తేదీ& సమయం
Rs.1,01,42,600/-	Rs.10,14,260/-	Rs.1,00,000/-	20.01.2023న ఉ.11గం.ల నుండి మ॥ 12గం.లు వరకు	19.01.2023న సా.05:00గం.ల వరకు

2) **దరఖాస్తుదారు & సహ-అభ్యర్థి పేరు& చిరునామా: 1) శ్రీ పద్మ ఎన్వలప్ & బైండింగ్ వర్క్స్,** డోర్ నం. 5-9-9సి, కె.ఎల్.రావు పార్కు వెనుక, రాజీవ్‌శర్మ నగర్, విజయవాడ హెచ్ఓ-520001, **2) లక్ష్మి రాళ్లపుడి,** డోర్ నం.9-41-110, ఆంజనేయ వాగు, కొత్తపేట, విజయవాడ హెచ్ఓ-520001. **3) శ్రీను రాళ్లపాడు,** డోర్ నం.9-41-110, ఆంజనేయ వాగు, కొత్తపేట, విజయవాడ హెచ్ఓ-520001. **ఖాతా నం. 13399343 & 10053046, పూర్తి బకాయి మొత్తాలు:** 09.12.2022 నాటికి **రూ.71,14,010.23 పై.లు (రూపాయలు డెబ్బై ఒక లక్షల పద్నాలుగు వేల పది మరియు ఇరువై మూడు పైసలు మాత్రమే)**
రుణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు:- నిల్
స్థిరాస్తి వివరాలు:
ఐటెం నం.1: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలోని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విద్యాధర పురం, వద్దగల విద్యాధరపురం ఆర్.ఎస్.నం.40/1ఎ1, ప్రస్తుత వార్డు నం.32, అసెస్మెంట్ నం.1073011826, డోర్ నం.4-4/2-14తో 119.37చ.గ.లు (99.80చ.మీ.) విస్తీర్ణంతో ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ మరియు ఎసిసి షీట్స్ మొ॥వాటితోపాటు ఆస్తి యొక్క మొత్తం భాగం **సరిహద్దులు: ఉత్తరం:** జనప జనార్ధన్ 36.10, **దక్షిణం:** ఈ ఆస్తి మరియు జూపూడి రామా రావు మధ్య ఉమ్మడి గోడ 35.6, **తూర్పు:** మున్సిపల్ రోడ్డు 29.9.1/2, **పడమర:** రాయన పాపారావు మరియు గూడెల శ్రీను ఆస్తులు 29'.7.1/2.

రిజర్వు ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేది & సమయం	ధరావత్తుదాఖలుకు చివరి తేదీ& సమయం
Rs.64,45,357/-	Rs.6,44,535/-	Rs.1,00,000/-	20.01.2023న ఉ.11గం.ల నుండి మ॥ 12గం.లు వరకు	19.01.2023న సా.05:00గం.ల వరకు

ఆసక్తిగల బిడ్డరుదారులు బ్రాంచిని సంప్రదించి మరియు చార్జీలు, రుణభారాలుకు సంబంధించిన సమాచారంను పొందవచ్చును మరియు ఆస్తులు వేలంకు పెట్టబడుతుంది. కొనుగోలుదారు అదనపు చార్జీలు, రుణబారాలు మరియు ఏవేని థర్డ్ పార్టీ ఇంటరెస్ట్‌ను వారి స్వంత విచారణ జరుపుకొని తెలిసుకోవలెను మరియు వారంతట వారుగా వాటిపై సంతృప్తిచెందవలెను. ఆస్తికి అటాచ్‌చేసిన ఏవేని ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఏవేని ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ద బకాయిలను గెలుపొందిన బిడ్డరులు/ఆసక్తిగల కొనుగోలుదారులచే చెల్లించవలసి ఉంటుంది. బిడ్స్ దాఖలుచేయుటకు ముందు, పై పేర్కొన్న ఆస్తి/ఆస్తులకు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలను వారు స్వంతంగా విచారించుకొని మరియు పై వాటికి సంబంధించి తమంతట తాముగా సంతృప్తిచెందివలెను.

ఆన్‌లైన్ టెండరు/వేలం నియమాలు& నిబంధనలు:

1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ https://www.bankeactions.com లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా **"ఆన్‌లైన్ ఇ-వేలం"** బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది.
2. ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా https://www.bankeactions.com తో (https://www.bankeactions.com తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) వారి ధరావత్తును దాఖలుచేయవచ్చును. లాగిన్ ఐడి& పాస్‌వర్డ్ ద్వారా https://www.bankeactions.com పేరు రిజిస్టరుచేయుట అనునది ఆ తరువాత యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందవచ్చును, ధరావత్తును పై పేర్కొన్న ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించవలెను. బిడ్డరుదారుచేత వెబ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ (ఒకసారి) తరువాత, ఆసక్తిగల బిడ్డరుదారులు/కొనుగోలు దారులు దిగువ పత్రాలను
డేటా అప్‌లోడింగ్‌చేయుట, బిడ్ పత్రాలు సమర్పించుట, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్‌పై శిక్షణ/డిమానుస్ట్రేషన్ మొ॥వాటిలో కావలసిన సహకారానికి సంప్రదించండి: **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రో కెమికల్ బిల్డింగ్, బిల్డింగ్ నం.301, గుర్గాం, హర్యానా. పిన్-122015, ఇమెయిల్ ఐడి:** support@bankeactions.com, **సపోర్ట్ హెల్ప్‌లైన్ నంబర్లు: 124-4302020/21/22/23, 7291981124/1125,/ 1126, సేల్స్ ఎంక్వైరీస్:** sales@bankeactions.com, **7291981129, 9948182222 మరియు ఏవేని ఆస్తికి సంబంధించిన విచారణలకు సంప్రదించండి: అధీకృత అధికారి: శ్రీ రాఘవేంద్ర, మొబైల్ నం: 9845133501పై సోమవారం నుండి శనివారం వరకు ఏదేని పనిదినమున సంప్రదించవచ్చును.**
3. ఆసక్తిగల కొనుగోలుదారు/బిడ్డరుదారు పై పేర్కొన్న తేదీన లేదా ముందుగా సమయంలోగా (దయచేసి పై పట్టికలో పేర్కొన్న తేదీలను పరిశీలించండి) **విజయవాడ** వద్ద చెల్లుబడునట్లుగా **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున ఏదేని జాతీయ లేదా షెడ్యూలు కమర్షియల్ బ్యాంక్ పై తీసిన డిమాండ్ డ్రాఫ్టు/పే ఆర్డర్ రూపంలో లేదా ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా **"హెచ్‌డిబిఎఫ్ఎస్ జెనరల్ కాలన్స్"; ఖాతా నం.00210310002748; ఐఎఫ్ఎస్‌సి కోడ్- హెచ్‌డిఎఫ్‌సి0000021; ఎంసిఆర్ కోడ్: ఎంఐసిఆర్500240002; బ్రాంచి: లక్డికాపూల్, హైదరాబాద్** ఖాతాలో ధరావత్తు (ఇఎండి)ని దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది. వెబ్‌సైట్ పై వారి రిజిస్ట్రేషన్‌చేసుకున్న తరువాత, ఆసక్తిగల కొనుగోలుదారు/ బిడ్డరుదారు దిగువ పత్రాల కాపీలను పొంది అప్‌లోడ్ చేయాలి (1. ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చాలాను కాపి/డిడి కాపీ/పే ఆర్డర్; 2. పాన్‌కార్డు కాపి మరియు 3. చిరునామా రుజువు కాపి (పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఎలక్ట్రిసిటీ బిల్లు, టెలిఫోన్ బిల్లు, రిజిస్టర్డు లీవ్ లైసెన్స్ అగ్రిమెంట్)ను పై పట్టికలో పేర్కొన్నట్లుగా ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేదిన లేదా ముందుగా వెబ్‌సైట్ పై దాఖలుచేయవలెను మరియు ఇందు పై పేర్కొన్న బ్రాంచి వద్ద వాటి హార్డ్ కాపీలను దాఖలుచేయవలెను.
4. సరిగా నింపబడని చివరి తేదీనాటికి అందని బిడ్స్ చెల్లనేరనివిగా భావించబడుతాయి మరియు ఖచ్చితంగా తిరస్కరించబడతాయి. ధరావత్తుకు ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు. బిడ్డరుదారచే ఒక సారి బిడ్ దాఖలుచేయబడిన తరువాత, దానిని ఉపసంహరించుకోలేరు. ఒకవేళ బిడ్డరుదారు బిడ్ ప్రక్రియలో పాల్గొనకపోతే, బిడ్డరుదారుచేత డిపాజిట్‌చేయబడిన ధరావత్తు తదుపరి నోటీసు లేకుండా జప్తుచేయబడుతుంది. అయితే, గెలుపొందని బిడ్డరుదారుచే డిపాజిట్‌చేసిన ధరావత్తు వడ్డీలేకుండా తిరిగి ఇచ్చివేయబడుతుంది.
5. బిడ్ ధర రిజర్వు ధరకు పైబడి మరియు **రూ.,1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)**ల పెంపుదలతోపాటు దాఖలుచేయవలెను మరియు బిడ్డరు వారి ఆఫర్‌ను **రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)**ల గుణాంకాలతో మెరుగుపరుచుకోవచ్చును. అధీకృత అధికారిచేత రిజర్వు ధరకు అధికానికి ఆస్తి విక్రయించబడుతుంది.
6. గెలుపొందిన బిడ్డరుదారు **"హెచ్‌డిబిఎఫ్ఎస్ జెనరల్ కాలన్స్", ఖాతా నం.00210310002748; ఐఎఫ్ఎస్‌సి కోడ్- హెచ్‌డిఎఫ్‌సి000021, ఎంఐసిఆర్ కోడ్: ఎంఐసిఆర్500240002; బ్రాంచి: లక్డికాపూల్, హైదరాబాద్** వారి ఖాతాలో విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా వెంటనే కాని మరుసటి పనిదినమున ఆలస్యం కాకుండా అమ్మకం ధర(ధరావత్తుతో కలిపి)లో 25%ను డిపాజిట్‌చేయవలసిందిగా కోరబడుచున్నది మరియు అమ్మకపు ధరలో మిగతా మొత్తాలను కంపెనీచేత అమ్మకం ఆమోదించబడిన తేది నుండి 15 రోజుల్లోగా గెలుపొందిన బిడ్డరుదారుచే చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తిగల బిడ్డరుదారేచే చెల్లించబడిన ధరావత్తు అదే విధంగా అమ్మకం ధరకు వడ్డీ ఇవ్వబడదు. ఒకవేళ గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం నియమాలు పాటించుటలో లేదా డిఫాల్టిచెందినచో డిపాజిట్‌చేసిన ధరావత్తు లేదా అమ్మకం ధరలో 10% కంపెనీచేత జప్తుచేయబడుతుంది.
7. అమ్మకం యొక్క నియమాలతో అనుసరించి, గరిష్ట బిడ్డరు పేరున అధీకృత అధికారిచేత **"సేల్ సర్టిఫికేట్"** జారీచేయబడుతుంది. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు, కన్వేయెన్స్, టిడిఎస్ మొ॥వాటికి సంబంధించిన అన్ని వ్యయాలును కొనుగోలుదారుచే భరించవలసి ఉంటుంది.
8. కంపెనీ ఆస్తికి సంబంధించి ఏదేని అథారిటీ లేదా ఇతర చట్టాల నుండి ఆవరణ ప్రొక్యూర్/ఎన్ఓసికి, ఆఫర్‌చేసిన ఆస్తికి సంబంధించి లేదా ఎవేని ఇతర బకాయిలు అనగా., వాటర్/విద్యుత్ చార్జీల బకాయిలు, ఆస్తి పన్ను లేదా ఇతర చార్జీలు ఏవేని వాటిపట్ల బాధ్యత తీసుకోదు.
9. గెలుపొందిన బిడ్డరుదారు అమ్మకం సర్టిఫికేట్‌కు సంబంధించిన చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ ఫీజు మొ॥వాటి ఫీజులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఏదేని ఇతర అథారిటీ/ఏజెన్సీకి ఏవేని పన్నులు/బిల్స్ మొ॥వాటిని డెవలప్‌మెంట్ అథారిటీకి పెండింగ్‌లోని బకాయిలుతోపాటు అన్ని వ్యయాలను చెల్లించవలసి ఉంటుంది.
10. అధీకృత అధికారి ఏవేని ముందస్తు అనుమతి లేకుండా ఏదేని కారణం లేకుండా ఏదేని లేదా అన్ని ఆఫర్లను/బిడ్లను ఆమోదించు లేదా తిరస్కరించు లేదా అమ్మకం నిలిపివేయు/రద్దుచేయుటకు హక్కులు కలిగియుంటారు. స్థిరాస్తి గరిష్ట ధర పలికిన బిడ్డరుకే విక్రయించబడుతుంది. అయితే, అధీకృత అధికారి అవసరం అనుకొంటే ఇంటర్-సె-బిడ్డింగ్‌ను అనుమతించుటకు వారు అధికారాలు కలిగియుంటారు.
11. వీరికి తెలిసిన మరియు సమాచారం ఉన్నంత వరకు, కంపెనీ మినహా విక్రయించబడు ఆస్తికి యొక్క ఏవేని రుణభారాలుపట్ల కంపెనీ బాధ్యత తీసుకోదు. అయితే, ఆసక్తిగల బిడ్డరు ఆస్తిపై వారు స్వంతంగా విచారణ జరుపుకొని, రూఢీ కావలెను. పై సదరు ఆస్తి ఫిట్నెస్/టైటిల్‌కు సంబంధించి ఏవేని సందేహాలు లేదా ప్రాతినిధ్యం వహించుటలో కంపెనీ ఎటువంటి హామీ ఇవ్వదు. ఏవేని ఇతర సమాచారం కొరకు, అధీకృత అధికారి పై ఆసికి సంబంధించిన ప్రభుత్వానికి లేదా ఏదేని బాడీకి ఏవేని బకాయిల పై లేదా ఏవేని చార్జీలు, లైన్, రుణబారాలు, ఆస్తి పన్ను కొరకు బాధ్యత తీసుకోరు.
12. రుణ పత్రాల ప్రకారం వర్తించబడు తదుపరి వడ్డీ, వాస్తవ రియలైజేషన్ వరకు నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు మొ॥వంటివి చెల్లించవలసి ఉంటుంది.
13. ఆన్‌లైన్ ఇ-వేలం పాల్గొనుట నిర్ణీత ఫార్మేట్‌లో దరఖాస్తుచేయుట ద్వారా వేలం ప్రక్రియలో పాల్గొనుట తప్పనిసరి ఏవైతే వెబ్‌సైట్ పై పత్రాలు/ఆఫర్‌తోపాటు అందుబాటులో ఉంటాయి. ఇందు పై పేర్కొన్నట్లుగా ఆర్గనైజేషన్ యొక్క వెబ్‌సైట్ వద్ద ఆన్‌లైన్ బిడ్డింగ్ ఉంచబడుతుంది. బిడ్డరుదారు వారి బిడ్స్ దాఖలుచేయుటకు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeactions.com ద్వారా ముందుకు సాగవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. ఇందు పై పేర్కొన్నట్లుగా సంస్థ వెబ్‌సైట్ వద్ద ఆన్‌లైన్ బిడ్డింగ్ చేపట్టబడుతుంది మరియు టెండరు పత్రాలలో కలిగియున్న నియమాల ప్రకారం ఉంటుంది. టెండరు పత్రాలు మరియు వేలం కొరకు వివరణాత్మక నియమనిబంధనలును వెబ్‌సైట్ https://www.bankeactions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును లేదా దానిని **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క సంబంధిత బ్రాంచి ఆఫీసు నుండి సేకరించవచ్చును. ఆన్‌లైన్ దాఖలుతోపాటు బిడ్‌ఫారం కాపీ జతపరచి (యుటిఆర్ నంబరు పేర్కొంటూ) **పై పేర్కొన్న తేదీ మరియు సమయంన లేదా ముందుగా** సంబంధిత మేనేజర్ **శ్రీ రాఘవేంద్ర, మొబైల్ నం.9845133501ని హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: 76-8-10/1, ఫ్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012** వారికి అప్పగించవలెను. (దయచేసి పై పట్టికలో పేర్కొన్న వివరాలను పరిశీలించండి).
14. ఆస్తిని **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన"** విక్రయించబడుతుంది మరియు ఆసక్తిగల బిడ్డరుదారు కంపెనికి మినహా ఏదేని సంస్థకు ఆస్తిపై రుణబారాలు, చార్జీలు మరియు చట్టబద్ద బకాయిలు వంటి వాటి పట్ల స్వంతంగా విచారణ జరుపుకొని సంతృప్తిచెందవలెను. ఆన్‌లైన్ బిడ్ దాఖలుచేయబడిన తరువాత ఆస్తిపై అమ్మకం, చార్జీలు మరియు ఆస్తిపై రుణబారాలు లేదా ఏవేని ఇతర విషయాలు మొ॥వంటి వాటికి సంబంధించిన ఎట్టిపరిస్థితుల్లోనూ క్లెయించేయలేరు. కంపెనీ ఏ విషయంలో బాధ్యత తీసుకోదు.
15. ఈ ప్రకటన ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల్లోగా అప్‌టు డేట్ వడ్డీ& వ్యయాలతోపాటు పై పేర్కొన్నట్లుగా బకాయిలను పూర్తిగా చెల్లించుటకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులకు ఇది 30 రోజుల ప్రకటనగా కూడా భావించవచ్చును, విఫలం చెందిన ఏదైతే, సెక్యూర్డ్ అసెట్‌ను పై పేర్కొన్నట్లుగా నియమనిబంధనల ప్రకారం విక్రయించబడుతుంది.
16. అధీకృత అధికారి ఏ కారణం చూపకనే ఏదేని టెండరును లేదా బిడ్‌ను లేదా అన్ని బిడ్స్‌ను ఆమోదించు లేదా తిరస్కరించు మరియు వేలంను నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు మరియు వారు ఏదేని ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకం యొక్క నియమనిబంధనలను ఆధునీకరించుటకు కూడా అధికారాలు కలిగియుంటారు.

ప్రదేశం: విజయవాడ, తేది: 14.12.2022
సం/- అధీకృత అధికారి, మెసర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రాజకీయ వ్యూహకర్త సునీల్ కార్యాలయం సీజ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిఎం కెసిఆర్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై పోలీసులు దాడి చేసి సీజ్ చేశారు. మాదాపూర్ ఇనార్బిట్‌మాల్ సమీపంలోని ఎస్కే కార్యాలయంలో సైబర్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సిబ్బంది వద్ద నుంచి సెల్‌ఫోన్‌లు తీసుకున్నారు. ఆ తరువాత కార్యాలయం అంతా తనిఖీలు నిర్వహించి కంప్యూటర్, ల్యాప్‌టాప్‌లు సీజ్ చేశారు. విషయం తెలియగానే కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీ, మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్ ఇతర నేతలు అక్కడికి చేరుకున్నారు. సునీల్ కనుగోలు కార్యాలయాన్ని కుట్రపూరితంగా సీజ్ చేశారని, ఎఫ్ఆర్ఐ లేకుండా ఏలా సీజ్ చేస్తారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. సునీల్ కార్యాలయంపై పోలీసుల దాడి, సీజ్ చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు.

ఆర్‌టిసికి పోటీగా సాగుతున్న అక్రమరవాణాను కట్టడి చేయండి : ఇయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్‌టిసికి పోటీగా సాగుతున్న అక్రమ రవాణాను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఎపిపిటిడి (ఆర్‌టిసి) ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో ఆర్‌టిసి బస్‌లకు పోటీగా ప్రైవేట్ బస్సులు, క్యాబ్‌లు నడుపుతూ కోట్లాది రూపాయల ఆదాయానికి గండికొడుతున్నారని పేర్కొంది. ఈ మేరకు ఎపిపిటిడి (ఆర్‌టిసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వైవి రావు, పలిశెట్టి దామోదరరావు, నాయకులు చక్రవర్తి, శ్రీనివాసరావు, రామకృష్ణ మంగళవారం రవాణాశాఖ ఉన్నతాధికారులు, పోలీసులను కలసి ఫిర్యాదు చేశారు. విజయవాడలోకి ఉదయం ఎనిమిది గంటలనుండి రాత్రి 10 గంటలదాకా ప్రైవేట్ బస్‌లు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమైన నగరాలు, పట్టణాల్లో ఆర్‌టిసి బస్టాండుల బయట ప్రైవేట్ వాహనాలను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోలవరం సందర్శించి తీరతాం...

- ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రెండు నెలలపాటు రాష్ట్రంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఏడాది జనవరి 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర విజయవంతం చేయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ముందుగా నిపుణులతో కలిసి పాదయాత్ర చేపడతామని, ఇందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి కోరతామని చెప్పారు. అనుమతి ఇవ్వకపోయినా పోలవరాన్ని సందర్శించి తీరతామని స్పష్టం చేశారు. సోనియా గాంధీ ఆదేశాల మేరకు త్వరలోనే గ్రామ, పట్టణ, జిల్లా స్థాయి పార్టీ సమావేశాలు నిర్వహించి అన్ని వర్గాల కార్యకర్తలను, అనుబంధ సంస్థల కార్యకర్తలను సమీకరించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

నేటి నుండి సిఎ పరీక్షలు

న్యూఢిల్లీ : ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ) నిర్వహించే సిఎ ఫౌండేషన్ డిసెంబర్ -22 పరీక్షలు... బుధవారం నుండి ప్రారంభమై, ఈ నెల 20 వరకు జరగనున్నాయి. షెడ్యూల్ ప్రకారం.. నాలుగు పేపర్లు బ్యాచ్‌ల వారీగా నిర్వహించనున్నట్లు ఐసిఎఐ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ పరీక్షల కోసం అడ్మిట్ కార్డులను సంబంధిత వెబ్‌సైట్‌లో విడుదల చేశామని, రిజిస్ట్రేషన్ నెంబర్లు, పుట్టిన తేదీల ద్వారా అభ్యర్థులు వారి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది. పేపర్ 1, పేపర్ 2లో నెగిటివ్ మార్కింగ్ ఉండదు. అయితే ఆబ్జెక్టివ్ ప్రశ్నాపత్రాల తరహాలో ఉండే పేపర్ 3, పేపర్ 4లలో 0.25 నెగిటివ్ మార్కుల కటింగ్ ఉంటుంది.

చంద్రబాబు హయాంలో ఆర్బాటం తప్ప పరిశ్రమలు రాలేదు : గుడివాడ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో పారిశ్రామిక ప్రగతి దూసుకుపోతోందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. చంద్రబాబునాయుడి 14 ఏళ్ల కాలంలో ప్రచార ఆర్బాటం తప్ప రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు ఏమీ రాలేదని అన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పారిశ్రామిక పెట్టుబడులపై చంద్రబాబునాయుడు అబద్దపు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రానికి రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నా వాస్తవంగా వచ్చింది రూ.34 వేల కోట్లేనని అన్నారు. తమ ప్రభుత్వం దావోస్‌లో రూ.1.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలను చేసుకుంటే అవన్నీ కార్యరూపం దాల్చాయని తెలిపారు. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో రూ.24 వేల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.

గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఐటిడిఎ వద్ద ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ఐటిడిఎ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పార్వతీపురం కలెక్టరేట్

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, గిరిజన విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా ఐటిడిఎ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు, గిరిజన విద్యా రంగం సమస్యలపై గతంలో ప్రభుత్వానికి విన్నవించినా నేటి వరకు పరిష్కారం కాలేదన్నారు. జీపు జాతా నిర్వహించి అన్ని ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలను సేకరించి పాడేరులో రాష్ట్ర సదస్సు నిర్వహించి చర్చించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో ఆందోళన బాట పట్టామన్నారు. జిఒ 3కు చట్టబద్ధత కల్పించాలని, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఎంఇఒ, డిప్యూటీ డిఇఒ పోస్టులను టిడబ్ల్యు టీచర్లకు కేటాయించాలని, సిఆర్‌టిలను రెగ్యులరైజ్ చేయాలని, గిరిజన భాషా వలంటీర్లను రెన్యువల్ చేయాలని, ఎఎన్‌ఎంలను నియమించాలని, విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సిఆర్‌టిలకు 12 నెలల జీతాలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న జిపిఎస్, ఆశ్రమ హైస్కూళ్లలో ఖాళీ పోస్టులను సిఆర్‌టిల ద్వారా భర్తీ చేయాలని కోరారు.

ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ హైస్కూళ్లలో ఖాళీగా ఉన్న పిజి హెచ్‌ఎం పోస్టులను, ఎస్ఎ క్యాడర్ పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రమేష్, ఎస్.మురళీమోహన్, నాయకులు వి.జ్యోతి, ఎ.కృపానందం, సవర భాషా వలంటీర్ల నాయకులు పాల్గొన్నారు.

ఆక్వా రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి

- ఆక్వా సాధికార కమిటీ నిర్ణయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆక్వా రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆక్వా సాధికార కమిటీ నిర్ణయించింది. వెలగపూడి సచివాలయంలో మంగళవారం సాధికార కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారయణ, సీదిరి అప్పలరాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఇంజనీర్ శివారెడ్డి పాల్గొన్నారు. కమిటీ ఇప్పటి వరకూ తీసుకున్న నిర్ణయాలు, అమలైన అంశాలపై సమీక్షించింది. అనంతరం మంత్రులు మాట్లాడుతూ ఆక్వా రంగాన్ని పటిష్టం చేసేందుకు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ధరలను స్థిరీకరించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఆక్వా రేటు గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ప్రస్తుతం ఆక్వాకు మార్కెట్‌లో ఆశించిన ధర లభిస్తోందని, భవిష్యత్‌లోనూ కొనసాగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆక్వా ఉత్పత్తుల రేట్లను అన్ని ఆర్‌బికెల్లో ప్రదర్శిస్తున్నామని, రైతుల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కాల్ సెంటర్‌నూ ఏర్పాటు చేశామని అధికారులు కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఫీడ్ రేట్లను మరింతగా తగ్గించేందుకు వీలుగా తయారీదార్లతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ నిర్వాహకులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తున్నామని, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అలాగే అభ్యుదయ రైతుల ద్వారా ఆక్వాకు సంబంధించిన సలహాలను స్వీకరిస్తున్నామని చెప్పారు. పూర్తిగా ఎగుమతులపైనే ఆధారపడటం వల్ల ఆక్వా రేట్లను స్థిరీకరించలేక పోతున్నామని దేశీయంగా ఆక్వా రైతులకు మార్కెట్‌ను కలిగించగలిగితే రైతులకు మేలు జరుగుతుందని దీనికోసం మార్కెటింగ్ సంస్థల సహకారాన్నీ తీసుకుంటామని అధికారులు తెలిపారు.

సెంట్రల్ వర్సిటీల్లో 33శాతం పోస్టులు ఖాళీ..

- ఉద్యోగ ఖాళీలు 6180 : కేంద్రం

న్యూఢిల్లీ : సెంట్రల్ వర్సిటీల్లో ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగ ఖాళీల సంఖ్య 6180కు చేరుకుందని పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా 45 సెంట్రల్ వర్సిటీల్లో ఉద్యోగ ఖాళీలు 33శాతం ఉండటం ఆందోళన కలిగించే అంశం. ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పెద్ద సంఖ్యలో లేకపోవటం ఉన్నత విద్యారంగంపై తీవ్ర ప్రభావం చూపుతోందని విద్యావేత్తలు చెబుతున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 1నాటికి సెంట్రల్ వర్సిటీలకు 18,956 పోస్టులు మంజూరు అయ్యాయని, ఇందులో 6180 పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో మరికొన్ని వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

వర్సిటీలకు మంజూరైన ప్రొఫెసర్ పోస్టులు 2553. ఇందులో 1529 ఖాళీలు ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ ఉద్యోగాలు 5110 మంజూరుకాగా, 2304 ఖాళీలు ఏర్పడ్డాయి.

అలాగే 2347 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగ ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రొఫెసర్ పోస్టుల్లోని మూడు కేటగిరిల్లో ఎస్సీ బ్యాక్‌లాగ్-2284, ఎస్టీ బ్యాక్‌లాగ్-908 ఏర్పడ్డాయి. ఓబీసీ కేటగిరిలో 1559 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. అత్యంత వేగంగా ఉద్యోగ ఖాళీల భర్తీ చేపట్టాలని ఆయా విద్యాసంస్థలకు లేఖలు రాశామని, నెలవారీ పర్యవేక్షణ యంత్రాంగాన్ని సైతం కేంద్రం ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని, ఎక్కడా కూడా ఏ రిజర్వ్‌డ్ పోస్టును డి-రిజర్వ్ చేయడానికి వీల్లేదని అన్నారు.

టెలికాంలో లింగ వివక్ష పద్ధతులకు స్వస్తి పలకాలి

- బిఎస్ఎన్ఎల్ మహిళా ఉద్యోగుల జాతీయ సదస్సు డిమాండ్
- కేంద్రం తీరువల్లే బిఎస్ఎన్ఎల్‌కు నష్టాలు

న్యూఢిల్లీ : టెలికాం రంగంలో కొనసాగుతున్న పద్ధతులు తీవ్రమైన లింగ వివక్షకు దారితీసిందని, దీనికి స్వస్తి పలకాలని బిఎస్ఎన్ఎల్ మహిళా ఉద్యోగుల జాతీయ సదస్సు డిమాండ్ చేసింది. కేంద్రం అనుసరించిన విధానాల వల్లే లాభాల్లో నడిచిన బిఎస్ఎన్ఎల్ నష్టాల్లో కూరుకుపోయిందని సదస్సులో వక్తలు విమర్శించారు. అలాగే ఈ రంగంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల వల్ల మహిళా ఉద్యోగులు వివక్షకు గురవుతున్నారని, లైంగిక వేధింపుల కేసులను బిఎస్ఎన్ఎల్ యాజమాన్యం తేలిగ్గా తీసుకుంటోందని సదస్సు ఆగ్రహం వ్యక్తం చేసింది.

బిఎస్ఎన్ఎల్‌కు ప్రకటించే ఆర్థిక ప్యాకేజీలు కేవలం కాగితాలకే పరిమితమైందని, ఇలాంటి వాటివల్ల ఉపయోగం లేదని సదస్సులో వక్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్యాకుమారిలో శనివారం మహిళా ఉద్యోగుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా సదస్సులో మహిళా కోఆర్డినేషన్ కమిటీ మోడీ సర్కార్ విధానాలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఒక పద్ధతి ప్రకారం బీఎస్ఎన్ఎల్‌ను కేంద్రం దెబ్బకొట్టిందని, నాణ్యమైన సేవల కోసం సాంకేతిక పరికరాల కొనుగోలు చేపట్టకుండా కేంద్రం అడ్డుకుందని, ఇదంతా ప్రయివేటు కంపెనీలకు కలిసివచ్చిందని సదస్సు తెలిపింది.

"పనిప్రదేశాల్లో వేధింపులను అడ్డుకోవటం కోసం అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలన్న సుప్రీం ఆదేశాలు అమలుచేయటం లేదు. 4జీ, 5జీ సేవలు అందించే సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు సమకూర్చుకోవటంలో బీఎస్ఎన్ఎల్‌కు కేంద్రం అనుమతులు ఇవ్వటం లేదు. మరోవైపు ప్రయివేటు కంపెనీలు వేగంగా ముందుకు వెళ్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురుచూశాకే బీఎస్ఎన్ఎల్‌కు 4జీ అనుమతులు వచ్చాయి. ఉద్యోగ సంఘాలు, వినియోగదారుల నుంచి డిమాండ్ తీవ్రతరమయ్యాకే స్పెక్ట్రం కేటాయింపు దక్కింది. ఇప్పటికీ సాంకేతిక పరికరాల కొనుగోలులో గ్లోబల్ టెండర్లు చేపట్టకుండా మోడీ సర్కార్ అడ్డంకులు సృష్టిస్తోంది" అని సదస్సు తెలిపింది.

మియాపూర్‌లో ప్రేమోన్మాది ఘాతుకం

- యువతి, ఆమె తల్లిపై కత్తితో దాడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రేమించిన అమ్మాయి తనను దూరం పెడుతోందని ఆమెపై కోపం పెంచుకున్న ఓ వ్యక్తి ఉన్మాదానికి పాల్పడ్డాడు. యువతితోపాటు ఆమె తల్లిపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేసి, అనంతరం తానూ పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సిఐ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన శోభ, ఆమె కూతురు వైభవి కుటుంబ సభ్యులతో కలిసి మియాపూర్ న్యూ హాఫిజ్‌పేట్‌లోని ఆదిత్యనగర్‌లో నివాసం ఉంటున్నారు. వైభవి, వైజాగ్‌కు చెందిన సందీప్ మూడేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. విషయం ఇంట్లో తెలియడంతో వీరిని మందలించారు. దాంతో వైభవి సందీప్‌ను దూరం పెట్టి, అతని ఫోన్ నెంబర్లను బ్లాక్ చేసింది. అయినా సందీప్ ఇతర నెంబర్లతో కాల్ చేసి తనతో మాట్లాడాలని వేధిస్తుండేవాడు. మాట్లాడకపోతే ఆత్మహత్య చేసుకుంటానని, చంపేస్తానని మెసేజ్‌లు చేస్తూ భయపెడుతుండేవాడు. దాంతో వైభవి, సోదరుడు, తల్లితో కలిసి మే నెలలో నగరానికి వచ్చి ఇక్కడే ఉంటోంది. దాంతో ఆమెపై కోపం పెంచుకున్న సందీప్ మంగళవారం ఉదయం తన సొంత ఊరు నుంచి హైదరాబాద్‌లోని వైభవి ఇంటికి వచ్చి తనను పెండ్లి చేసుకోవాలని గొడవ పడ్డాడు. ఆమె నిరాకరించడంతో కోపంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో వైభవితోపాటు ఆమె తల్లిపై కూడా దాడి చేశాడు. అనంతరం అదే కత్తితో తన గొంతు కోసుకున్నాడు. వీరి పరిస్థితి విషమంగా ఉండడంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ప్రజాస్వామ్య విలువలపై దాడి : జెఎన్‌యుటిఎ

న్యూఢిల్లీ : మైనారిటీ విద్యార్థులకు మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్) నిలిపివేయడంపై జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్ (జెఎన్‌యుటిఎ) అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సమైక్యత, ప్రజాస్వామ్య విలువలపై దాడిగా పేర్కొంది. ఈ (ఎంఎఎన్ఎఫ్) నగదు సహాయాన్ని నిలిపివేస్తున్నట్లు ఇటీవల మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతి ఇరానీ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా పేర్కొన్న సంగతి తెలిసిందే.

యువత సిగరెట్లు కొనడంపై న్యూజిలాండ్‌లో జీవిత కాల నిషేధం

వెల్లింగ్టన్ : యువత సిగరెట్లు కొనడంపై జీవితకాల నిషేధం విధిస్తున్నట్లు న్యూజిలాండ్ ప్రభుత్వం ప్రకటించింది. పొగాకు వినియోగాన్ని దశల వారీగా నిర్మూలించే ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఈ తీర్మానాన్ని న్యూజిలాండ్ ప్రభుత్వం మంగళవారం ఆమోదించింది. 2009, జనవరి 1 లేదా ఆ తర్వాత పుట్టిన వారికి పొగాకును విక్రయించరాదని ఆ చట్టంలో పేర్కొంది. దీంతో సిగరెట్లను కొనే వారి కనీస వయస్సు మరింత పెరగనుంది.

నలుగురు గుజరాత్ మంత్రులపై క్రిమినల్ కేసులు

గాంధీనగర్ : గుజరాత్‌లో కొత్తగా ఎన్నికైన 17 మంది మంత్రుల్లో నలుగురిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఓ నివేదిక తెలిపింది. గుజరాత్ రాష్ట్ర అసెంబ్లీలోని ముఖ్యమంత్రితో సహా మంత్రులు దాఖలు చేసిన అఫిడవిట్లపై విశ్లేషణ ఆధారంగా గుజరాత్ ఎలక్షన్ వాచ్ అండ్ అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడిఆర్) పేర్కొంది. కొత్తగా ఎన్నికైన 17 మంది మంత్రుల్లో నలుగురిపై క్రిమినల్ కేసులు ఉండగా, ఒక మంత్రి తనపై తీవ్రమైన క్రిమినల్ కేసు ఉన్నట్లు ఏడిఆర్ పేర్కొంది.

17 మంది మంత్రుల్లో 16 మంది కోటీశ్వరులని తెలిపింది. 17 మంది ఆస్తుల సగటు విలువ రూ.32.7 కోట్లు. 372.65 కోట్ల ఆస్తులతో సిద్‌పూర్ నియోజకవర్గానికి చెందిన మంత్రి బల్వంత్ సిన్హా చందన్ సిన్హా రాజ్‌పుత్ మొదటిస్థానంలో ఉన్నారు. కాగా, 92.85 లక్షల ఆస్తులతో దేవగఢ్ బారియా నియోజకవర్గానికి చెందిన ఖబద్ బచుభాయ్ మగన్ భాయ్ అత్యల్ప ఆస్తులు కలిగిన మంత్రి.

ఆరుగురు మంత్రులు (35 శాతం) తమ విద్యార్హతలు 8వ తరగతి మరియు 12 వతరగతి మధ్య ఉన్నట్లు ప్రకటించగా, ఎనిమిది మంది (47 శాతం) గ్రాడ్యుయేషన్ లేదా అంతకంటే తక్కువ విద్యార్హత కలిగిఉన్నట్లు ప్రకటించారని ఏడిఆర్ పేర్కొంది. ముగ్గురు మంత్రులు (18శాతం) డిప్లొమా హోల్డర్లుగా తెలిపింది.

పెండింగ్‌లో 3,998 ఉపా కేసులు

న్యూఢిల్లీ : మోడీ సర్కార్ హయాంలో అత్యంత వివాదాస్పదమైన అంశం 'ఉపా' (చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) కేసుల నమోదు. దేశవ్యాప్తంగా 2021నాటికి 3998 ఉపా కేసుల విచారణ పెండింగ్‌లో ఉందని, ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉపా కేసుల్లో 1621 మంది అరెస్టు అయ్యారని కేంద్ర హోంశాఖ తాజాగా వెల్లడించింది. ఇందులో కేవలం 62 మందిపై నేరనిరూపణ అయ్యిందని పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా గణాంకాలు విడుదల చేసింది. ఆయా రాష్ట్రాల్లో అక్కడి బిజెపి ప్రభుత్వాలు రాజకీయ ప్రత్యర్థులపై ఉపా కేసుల్ని పెడుతున్నాయి. ఆరోపణల నిరూపణ అనేదానితో సంబంధం లేకుండా నిందితుల్ని జైల్లో నిర్బంధించటమే లక్ష్యంగా కేసుల నమోదు సాగుతోందని హక్కుల కార్యకర్తలు, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఉపా ప్రయోగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ ఎంపీలు విష్ణుప్రసాద్, టి.ఎన్.ప్రతాపన్ తాజా గణాంకాలు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విచారణ పెండింగ్‌లో ఉన్న ఉపా కేసుల సంఖ్య దేశవ్యాప్తంగా 3998 చేరుకుందని కేంద్ర హోంశాఖ తెలిపింది. ఇందులో కోర్టు ముంగిటకు విచారణరాని కేసుల సంఖ్య 2800. రాష్ట్రాలవారీగా ఉపా కేసుల వివరాల్ని, గత మూడేండ్లలో ఎంతమందిని అరెస్టు చేశారన్న సంగతిని సభ్యులు అడిగారు. ఎంతమందిపై నేరనిరూపణ అయ్యిందో తెలపాలన్నారు. ఉపా కేసుల విచారణ త్వరితగతం చేయటం కోసం కేంద్రం ఏం చేయదలచుకుందో తెలపాలని సభ్యులు కోరారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ.ఏ మతాలకు చెందినవారు నిందితులుగా ఉన్నారన్నదానిపై ప్రత్యేక డాటా రూపొందించలేదని చెప్పారు.

ఆ నిర్ణయం ఎలా తీసుకుంటారు?

ప్రజాశక్తి, అమరావతి

ఏపీ పరిపాలన ట్రిబ్యునల్ (ఏపిఎటి) రద్దు నేపథ్యంలో హైకోర్టులో పనిచేస్తున్న ఆ శాఖకు చెందిన సిబ్బందిని తమకు సమాచారం ఇవ్వకుండా ఇతర శాఖలకు ఎలా బదిలీ చేస్తారని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఏపీఏటీ ఉద్యోగులను వివిధ శాఖలకు బదిలీకి ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ లాయర్ జి. లక్ష్మీనారాయణ వేసిన పిల్‌ను హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి ఆ మేరకు సిబ్బందికి అందిన లేఖపై పలు ప్రశ్నలు వేసింది. దీంతో హైకోర్టును సంప్రదించకుండా ఆ విధమైన నిర్ణయం తీసుకోవడం పొరపాటేనని, లేఖను వాపస్ తీసుకున్నట్లు ఏజీ ఎస్.శ్రీరామ్ చెప్పారు. ఈ వివరాలను చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యల బెంచ్ నమోదు చేసుకుని విచారణను జనవరి 2కి వాయిదా వేసింది.

మెమోపై వైఖరి చెప్పండి

ప్రజాశక్తి, అమరావతి

విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండలం, వంగలిలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ) పర్మినెంట్ క్యాంపస్ నిర్మాణ భూ సేకరణకురూ.2.98 కోట్లను జమ చేశామని ప్రభుత్వం తెలిపింది. ఈ నగదును పిటిషనర్లు తీసుకునేందుకు అభ్యంతరం లేదని ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. నగదు తీసుకున్న పిటిషనర్లు భూసేకరణకు అడ్డురారాదని మెమో కూడా దాఖలు చేసింది. మెమోపై పిటిషనర్ల వైఖరి చెప్పాలని జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు, జస్టిస్ తెల్లాప్రగఢ మల్లికార్జునరావుల డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశించింది. విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది.

సమాచార కమిషనర్ ఉత్తర్వులపై స్టే

ప్రజాశక్తి, అమరావతి

హైకోర్టు పరిపాలనలో జోక్యం చేకునే విధంగా రాష్ట్ర సమాచార కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ హైకోర్టు చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యల డివిజన్ బెంచ్ స్టే ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్ర పరిపాలన ట్రిబ్యునల్ (ఏపిఎటి)లో దాఖలైన ఒక కేసుపై సమాచార కమిషనర్ వద్ద అప్పీల్ దాఖలు చేశారు. దీనిని సమాచార కమిషనర్ విచారణ జరిపి దరఖాస్తుదారు కోరిన వివరాలు ఇవ్వడంతో పాటు ఆ కేసుకు నెంబర్ కేటాయించాలని హైకోర్టు రిజి స్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించారు. దీనిని సవాల్ చేస్తూ రిజిస్ట్రార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని విచారించిన బెంచ్ సమాచార కమిషనర్ ఉత్తర్వులపై స్టే విధించింది. విచారణను వాయిదా వేసింది.

అప్పుల్లో ఉన్న వృద్ధి స్థూల ఉత్పత్తిలో లేదు : యనమల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో చూపుతున్న వృద్ధిని స్థూల ఉత్పత్తిలో చూపడంలేదని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్థిక పరిస్థితి పూర్తి సంక్షోభంలో కూరుకుపోయినందు వల్ల రాష్ట్రంలో ఆర్టికల్ 360ను అమలు చేయాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని, భవిష్యత్తులో సంక్షేమ పథకాలు కూడా కొనసాగించలేదని స్థితిలోకి వచ్చిందని చెప్పారు. ఆర్థిక శాఖను సిఎంఒ తన చేతుల్లోకి తీసుకుని ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో పరిమితి కంటే ఎక్కువ అప్పులు తీసుకోవడంతో కేంద్రం కూడా అదనపు అప్పులు తెచ్చుకునేందుకు అనుమతివ్వడం లేదన్నారు. రాష్ట్రం 1956 నుంచి 2019 వరకు 60 ఏళ్లలో చేసిన అప్పు రూ 2.57 లక్షల కోట్లు అయితే, జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఈ మూడున్నరేళ్లలో రూ.7 లక్షల కోట్లు అయ్యిందన్నారు.

సంక్రాంతి తర్వాత ప్రత్యక్ష ఆందోళన : బొప్పరాజు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ ఈ ఏడాది ఏప్రిల్ 31 నాటికి చెల్లిస్తామని సిఎం ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదని, ఇదే పరిస్థితి కొనసాగితే సంక్రాంతి తర్వాత ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో మంగళవారం ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశం ఉమ్మడి 13 జిల్లాల ఛైర్మన్లు, 90 భాగస్వామ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం జరిగింది. అనంతరం మీడియాతో బొప్పరాజు మాట్లాడుతూ ఎపిజెఎసి అమరావతి మూడోమహాసభ ఫిబ్రవరి 5న కర్నూలులో నిర్వహించాలని, జనవరి 20 నాటికి నూతన జిల్లాల్లో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించినట్లు తెలిపారు. జీతాల ఆలస్యంపై ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని, పాత పింఛన్ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 12వ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేసి 2023 జులై 1నుంచి నూతన పిఆర్‌సి స్కేల్స్ అమలు చేయాలన్నారు. జిల్లాలకు ర్యాంకులు ప్రకటిస్తుండటంతో కలెక్టర్ల ఒత్తిడి పెరిగి ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, తక్షణమే ర్యాంకుల విధానాన్ని ఎత్తి వేయాలన్నారు.

సాదాబైనామా క్రమబద్ధీకరణకు దరఖాస్తులు

- సిఎం ముఖ్య సలహాదారు అజయ్ కల్లాం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాదాబైనామా పత్రాల క్రమబద్ధీకరణకు అర్హులందరూ గడువులోగా దరఖాస్తు చేసుకునేలా చూడాలని సిఎం ముఖ్య సలహాదారు అజయ్‌కల్లాం అధికారులకు సూచించారు. భూమి కొనుగోలు చేసినప్పటికీ పట్టాలు పొందని వారు లక్షల్లో ఉన్నారని, వారందరూ తమ హక్కు పత్రాలు పొందగలిగేలా ప్రభుత్వం ఓ అవకాశం ఇచ్చిందని చెప్పారు. మంగళగిరిలోని సిసిఎల్ఎ కార్యాలయంలో మంగళవారం నల్సార్ విశ్వవిద్యాలయంలోని భూమి హక్కుల కేంద్రం, భూ సర్వేశాఖ సంయుక్త నిర్వహణలో సాదాబైనామా క్రమబద్ధీకరణపై అన్ని జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదాబైనామాల క్రమబద్ధీకరణ పుస్తకాన్ని అజయ్‌కల్లాం, భూమి రికార్డులు, సర్వే సెటిల్‌మెంట్ కమిషనరు సిద్ధార్థజైన్ ఆవిష్కరించారు. సిద్ధార్థజైన్ మాట్లాడుతూ సాదాబైనామాల క్రమబద్ధీకరణ గ్రామీణ ప్రాంత వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుందన్నారు. 2021 అక్టోబరు నెలలోపు జరిగిన చిన్న, సన్నకారు రైతుల కొనుగోళ్లకు మాత్రమే క్రమబద్ధీకరణ చేయగలుగు తున్నామన్నారు. కొనుగోలు చట్టాలకు భిన్నంగా భూ వివాదాలుంటే క్రమబద్ధీకరణ చేయడం సాధ్యం కాదన్నారు. నల్సార్ యూనివర్శిటీ భూచట్టాల నిపుణులు సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఆర్‌ఓఆర్ చట్టం, రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు తదితర అంశాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భూపరి పాలన సంయుక్త కార్యదర్శి జి.గణేష్‌కుమార్, గుంటూరు సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, సిఎంఆర్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.రచన, సర్వే అకాడమీ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ విఎస్ఎన్ కుమార్, నల్సార్ లా యూనివర్శిటీ అధ్యాపకులు, న్యాయనిపుణులు పాల్గొన్నారు.

నేడు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- అఖిలేశ్, కుమారస్వామితో పాటు రైతు సంఘాల నాయకులకు ఆహ్వానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు స్థాపించిన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ కార్యాలయం న్యూఢిల్లీలో బుధవారం నాడు ప్రారంభం కానుంది. సర్దార్ పటేల్ రోడ్డులో బుధవారం మధ్యాహ్నం 12.37 నుంచి 12.47 మధ్య జరిగే ఈ ప్రారంభోత్సవానికి సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యుపి మాజీ సిఎం అఖిలేశ్‌యాదవ్, జెడిఎస్ నేత, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌తో రైతు సంఘాల నాయకులు రాకేష్ టికాయిత్, గుర్నామ్ సింగ్ చారుని తదితరులను ఆహ్వానించారు. బిజెపి మాజీ ఎంపి సుబ్రహ్మణ్య స్వామి కూడా పాల్గొంటారని సమాచారం. కాగా ప్రారంభోత్సవ సన్నాహాల్లో భాగంగా మంగళవారం బిఆర్ఎస్ కార్యాలయంలో పలు పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. శంగేరి పీఠం గోపికష్ణ శర్మ, ఫణి శశాంక శర్మ ఆధ్వర్యంలో యాగాలు జరుగుతున్నాయి. కెసిఆర్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర ప్రజా ప్రతినిధులు ప్రారంభోత్సవ సంబరాల్లో పాల్గొంటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమల్జేస్తున్న రైతు, ప్రజా సంక్షేమ కార్యాక్రమాలను దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే బిఆర్ఎస్‌ను కెసిఆర్ నెలకొల్పినట్లు రాష్ట్ర మంత్రి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

ఛాన్సలర్‌గా గవర్నర్ తొలగింపు !

- బిల్లును ఆమోదించిన కేరళ అసెంబ్లీ

తిరువనంతపురం : విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగించేందుకు ఉద్దేశించిన బిల్లును కేరళ అసెంబ్లీ మంగళవారం ఆమోదించింది.

కేరళలోని 8 విశ్వవిద్యాలయాలకు ఎక్స్ అఫీషియో ఛాన్సలర్‌గా గవర్నర్ ఉన్నారు. ఆయనను ఆ పదవి నుంచి తొలగించేందుకు, ఛాన్సలర్‌ను నియమించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు వివిధ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన 8 చట్టాలను సవరించాలని యూనివర్శిటీ లాస్ (సవరణ) (నెం.2) బిల్లు, 2022ను సభ ఆమోదించింది. వ్యవసాయం, వెటర్నరీ సైన్స్, టెక్నాలజీ, వైద్య, సామాజిక శాస్త్ర, సాహిత్య, కళ, సంస్కృతీ, న్యాయ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రంగాల్లో నిపుణులైన లేదా ప్రఖ్యాత విద్యావేత్తలను ప్రభుత్వం ఛాన్సలర్‌గా నియమించవచ్చునని బిల్లులో పేర్కొన్నారు. అలా నియమించిన ఛాన్సలర్‌కి ఐదేళ్ళు కాలపరిమితి వుంటుంది. తిరిగి నియమించడానికి అర్హుడు కూడా. ప్రవర్తన సరిగా లేదనే ఆరోపణలపై లేదా మరే ఇతర, తగిన కారణాలతోనైనా ఛాన్సలర్‌ను తొలగించేందుకు ప్రభుత్వానికి అధికారాలు కూడా వుంటాయి. విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల ఎంపికతో సహా వివిధ అంశాలపై గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు, ప్రభుత్వానికి మధ్య ఘర్షణ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ బిల్లు ఆమోదించబడడం గమనార్హం. అయితే ఈ బిల్లు అమల్లోకి రావాలంటే గవర్నర్ ఆమోద ముద్ర వుండాల్సిందే. కేరళ న్యాయ శాఖ మంత్రి పి రాజీవ్ ఈ బిల్లును సభలో ప్రవేపెట్టారు. కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టం, 1971, కేరళ వర్శిటీ చట్టం, 1974, కాలికట్ వర్శిటీ చట్టం, 1975లతో సహా పలు చట్టాలను సవరించారు. ఛాన్సలర్‌గా రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

బిల్కీస్ బానో కేసు నుంచి తప్పకున్న జస్టిస్ త్రివేది

న్యూఢిల్లీ : బిల్కీస్ బానో గ్యాంగ్ రేప్ కేసు దోషుల్ని గుజరాత్ ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్ విచారణ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బేలా ఎం త్రివేది తనకు తానుగా తప్పుకున్నారు. గుజరాత్‌కు చెందిన జస్టిస్ త్రివేది 1995లో జిల్లా న్యాయవ్యవస్థలో న్యాయ వృత్తిని ప్రారంభించారు. 2011లో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ త్రివేది ఉన్న ధర్మాసనానికి నేతృత్వం వహిస్తున్న జస్టిస్ అజయ్ రస్తోగి ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టులోని ఇతర ధర్మాసనానికి లిస్ట్ చేయాలని ప్రధానన్యాయమూర్తికి పంపారు. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కీస్ బానోపై కాషాయ గూండాలు సామూహిక అత్యాచారానికి ప్పాలడ్డారు. ఈ కేసులో 11 మందికి జీవిత ఖైదు విధించారు. గుజరాత్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది జులైలో సదరు దుండగులను గుజరాత్ ప్రభుత్వం 'సత్‌ప్రవర్తన' పేరుతో ముందస్తుగా విడుదల చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ బిల్కీస్ బానో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. జస్టిస్ త్రివేది కూడా గుజరాత్‌కు చెందిన వ్యక్తే కావడంతో ఈ విచారణ నుంచి తప్పుకున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఛీఫ్ సైంటిస్ట్‌గా జెరిమీ ఫర్రార్

జెనీవా : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) తదుపరి ఛీఫ్ సైంటిస్ట్‌గా డాక్టర్ జెరిమీ ఫర్రార్‌ను నియమించారు. 2023 రెండో త్రైమాసికంలో ఫర్రార్ ఈ బాధ్యతలు స్వీకరిస్తారని డబ్ల్యూహెచ్‌ఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం డబ్ల్యూహెచ్‌ఓ ఛీఫ్ సెంటిస్ట్‌గా భారత్‌కు చెందిన సౌమ్యా స్వామినాథన్ ఉన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ ప్రకటన ప్రకారం డాక్టర్ ఫర్రార్ ఛీఫ్ సైంటిస్ట్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థలో సైన్స్ విభాగాన్ని పర్యవేక్షిస్తారు.

కొత్త పోరాటానికి కదలాలి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి-
కె వరదరాజన్ నగర్ (త్రిసూర్)

కిసాన్ సభ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అశోక్ ధావలే

రైతుల సమస్యలపై సరికొత్త పోరాటానికి సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) కార్యాచరణ రూపొందిస్తోందని, ఢిల్లీ పోరాట స్ఫూర్తితో రైతాంగం అందుకు సమాయత్తం కావాలని ఎస్‌కెఎం అధికార ప్రతినిధి రాకేష్ టికాయత్ పిలుపునిచ్చారు. ఇక్కడ జరుగుతున్న ఎఐకెఎస్ మహాసభ ప్రతినిధులనుద్దేశించి మంగళవారం సౌహార్ద సందేశమిచ్చారు. వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ఎవ్వరు కలిసొచ్చినా కలుపుకుపోతామన్నారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన మహోద్యమంలో పార్టీలు, జెండాలు పక్కన పెట్టి దేశం యావత్తూ మద్దతుగా కలిసొచ్చిందని గుర్తు చేశారు. అంతటి విశాల సంఘీభావం లభించినందునే మోడీ ప్రభుత్వం నల్ల చట్టాలను ఉపసంహరించుకుందని చెప్పారు. మద్దతు ధరలకు చట్ట బద్ధత, రైతులకు పింఛన్లు, రుణాల మాఫీ, ఉద్యమంలో మరణించిన 750 మందికి పరిహారం డిమాండ్ల సాధన కోసం రెండవ దశ పోరాటానికి సమాయత్తం కావాలన్నారు. రాజకీయాలు, రంగులు, భాషలు, జెండాలు అనవసరమని, రైతు రక్షణ, మోడీ ప్రభుత్వ వ్యతిరేకత ఒక్కటే ఉమ్మడి అజెండా అని, రైతులకు అదొక్కడే లక్ష్యమని అన్నారు. ఒకే వేదిక మీదికి రైతులందరూ రావాలని పిలుపునిచ్చారు. ఆ విధంగా కదిలితే మోడీ ప్రభుత్వం తప్పకుండా దిగివస్తుందని టికాయత్ చెప్పారు. మోడీ సర్కార్ పోలీసులను ప్రయోగిస్తోందని, తమపై నిఘా పెట్టిందని, నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని, అయినా తగ్గేదే లేదని అన్నారు.

మోడీ సర్కారు మహమ్మారి

మోడీ ప్రభుత్వం ప్రజల పట్ల, రైతుల పట్ల, గ్రామీణ ప్రజల పట్ల మహమ్మారిగా మారిందని ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్ అన్నారు. మహాసభ విజయవంతం కావాలని సందేశమిచ్చారు. 65 శాతం జనాభా గ్రామాల్లో జీవిస్తుండగా, బిజెపి వారి గురించి పట్టించుకోవట్లేదన్నారు. అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేస్తోందని చెప్పారు. జన్యుమార్పిడి ఆవాల సాగుకు వ్యతిరేకంగా ఉద్యమించకపోతే మరెన్నో పంటల్లో జిఎం విత్తనాలొస్తాయని హెచ్చరించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ దేశ ప్రధాని అయ్యారన్నారు. గ్రామీణ ప్రజలను పోరాటాల్లోకి తీసుకురావాలన్నారు.

కేరళ ప్రజలు బుద్ధి జీవులు

వామపక్ష ప్రభుత్వాన్ని ఎన్నుకున్న కేరళ ప్రజలు బుద్ధి జీవులని అఖిల భారత కిసాన్ మహాసభ నేత రాజారామ్ సింగ్ అన్నారు.

కార్పొరేట్ల చేతుల్లో రైతులను పెట్టడానికే మోడీ ప్రభుత్వం మూడు చట్టాలను తెచ్చిందన్నారు. ఢిల్లీ ఆందోళనల్లో రైతులందరూ కదిలారన్నారు. అలాగే భవిష్యత్తు ఉద్యమాల్లోనూ భాగస్వాములవ్వాలని కోరారు.

ప్రభుత్వ విధానాలే మన బలం

- అనుకూలతను అందిపుచ్చుకోవాలి
- కార్యదర్శి నివేదిక ప్రవేశపెడుతూ హన్నన్ మొల్లా

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కె వరదరాజన్ నగర్ (త్రిసూర్)

సంఘం విస్తరించడానికి అనుకూలత ఎక్కువగా ఉందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా అన్నారు. నయా-ఉదారవాద విధానాల దాడి పెరుగుతున్నకొద్దీ ఈ కాలంలో రైతు పోరాటాలు పెరుగుతున్నాయని, సంఘం సంఘటితం అవుతోందని గుర్తు చేశారు. 2017 హిస్సార్ కాన్ఫరెన్స్ నుంచి ఇప్పటి వరకు ఈ ఐదేళ్లలో సంఘ కార్యకలాపాలపై మంగళవారం హన్నన్ మొల్లా మహాసభలో కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. 2014లో మోడీ వచ్చేనాటికే వ్యవసాయం సంక్షోభంలో ఉందని, అప్పటి నుంచి ఈ ఎనిమిదేళ్లల్లో ప్రభుత్వం అమలు చేసిన విధానాల వల్ల రైతుల్లో ప్రతిఘటన పెరుగుతోందని చెప్పారు. మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, మహారాష్ట్ర, రాజస్థాన్‌లో జరిగిన పోరాటాలు ఈ విషయాన్నే తెలుపుతున్నాయన్నారు. భూసేకరణ, నిర్వాసితులు, ప్రాజెక్టులు, నకిలీ విత్తనాలు, పురుగుమందులు, పంటలకు మద్దతు ధరలు, చెరకు రైతులకు బకాయిలు, ఆత్మహత్యలకు పరిహారం, పంటల బీమా, విపత్తు నష్టాలు, ఇత్యాది సమస్యలపై పోరాటాలు జరిగాయన్నారు. కోవిడ్‌లో చేసిన సహాయ కార్యక్రమాలతో సంఘం ప్రతిష్ట పెరిగిందని తెలిపారు. సామాజిక పోరాటాల్లో జోక్యం చేసుకున్నామన్నారు. ఢిల్లీ ఉద్యమం వలన కోవిడ్ ఉన్నప్పటికీ దాదాపు అన్ని రాష్ట్రాల్లో సంఘ సభ్యత్వం పెరిగిందన్నారు. ప్రత్యామ్నాయ విధానాల కోసం నిర్వహించే ఐక్య ఉద్యమాలు సంఘ విస్తరణకు తోడ్పడతాయని, వచ్చిన సంబంధాలను సంఘటితం చేయాలని చెప్పారు. ఎఐకెఎస్ బలపడితేనే రైతు ఉద్యమం పెరుగుతుందన్నారు. రైతులెదుర్కొంటున్న ఇబ్బందులపై అధ్యయనం చేయాలని సూచించారు. 'ప్రతి గ్రామానికీ ఎఐకెఎస్, ప్రతి రైతూ ఎఐకెఎస్‌లో' నినాదాన్ని సాకారం చేయాలని పిలుపునిచ్చారు.

హామీలన్నీ నెరవేర్చాలి

లావు శ్రీకృష్ణ దేవరాయలు డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని వైసిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. చాలా హామీలు పెండింగ్‌లోనే ఉన్నాయని, రాష్ట్రానికి అదనపు నిధులు కేటాయించాలని ఆయన కోరారు. పోలవరం ప్రాజెక్టుకు పెండింగ్ నిధులు చెల్లించాలన్నారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ ఏపిలో విద్యా సంస్థలకు కేటాయించిన నిధులు అంతంత మాత్రమేనని, కొత్త క్యాంపస్‌ల నిర్మాణానికి ఆ నిధులు ఏమాత్రం చాలవని పేర్కొన్నారు. 17 మెడికల్ కాలేజీలు అడిగితే, మూడు మెడికల్ కాలేజీలే ఇచ్చారని విమర్శించారు. 2014 రాష్ట్ర విభజన తరువాత ఏపికి సూపర్ స్పెషాలిటీ మెడికల్ కాలేజీల ఊసే లేదన్నారు.

సరిహద్దులో సంయమనం

- 'తవాంగ్' ఘటనపై రాజ్‌నాథ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో/బీజింగ్

అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్ వద్ద భారత్-చైనా బలగాలు సంయమనంగానే వ్యవహరిస్తున్నాయని పార్లమెంటులో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం నాడు ప్రకటించారు. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా 'ప్రశ్నోత్తరాలు' చేపట్టేందుకు ప్రయత్నించగా తవాంగ్ ఘటనపై చర్చ జరపాలని కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎన్‌సిపి, ఎస్‌పి తదితర పక్షాల సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో రాజ్‌నాథ్ ప్రకటన చేశారు. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్త్సే ప్రాంతంలో యథాతథ స్థితిని కొనసాగించేందుకు ఇరువైపులా సైనిక బలగాలు కృషి చేస్తున్నాయన్నారు. ఈ నెల 9న జరిగిన ముఖాముఖి ఘర్షణలో కర్రలతోనే కొట్టుకున్నారని, ఇరువైపులా కొందరు గాయపడ్డారని ఆయన చెప్పారు. అయితే భారత సైనికులు ఎవ్వరూ చనిపోలేదనీ, తీవ్ర గాయాలు కూడా కాలేదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై దౌత్య మార్గాల ద్వారా చైనాతో సంప్రదింపులు జరిపామని, సానుకూల స్పందన లభించిందని తెలిపారు. దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే సామర్థ్యం భారత బలగాలకుందని ఆయన ఉద్ఘాటించారు. రాజ్‌నాథ్ ప్రకటన ముగియగానే పలు అంశాలపై కేంద్రంతో విభేదిస్తూ ప్రతిపక్షాల సభ్యులు వాకౌట్ చేశారు.

ఎల్‌ఏసిని భారతే దాటింది : పిఎల్‌ఎ ఆరోపణ

ఈ నెల 9న అరుణాచల్‌ప్రదేశ్‌లోని యాంగ్త్సే ప్రాంతంలో జరిగిన ఘటనపై చైనా సైన్యం పిఎల్‌ఎ స్పందించింది. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి)ను భారతే అక్రమంగా దాటిందని ఆరోపించింది. ఈ మేరకు వెస్ట్రన్ థియేటర్ కమాండ్ అధికార ప్రతినిధి సీనియర్ కల్నల్ లాంగ్ షావోహూతో కలిసి పిఎల్‌ఎ ఒక ప్రకటన విడుదల చేసింది. 'చైనా వైపున ఉన్న డాంగ్‌జాంగ్ ప్రాంతంలో సాధారణ గస్తీ నిర్వహిస్తుండగా, భారత సైన్యం అక్రమంగా ఎల్‌ఎసి దాటడం గమనించి పిఎల్‌ఎ దానిని అడ్డుకుంది' అని ప్రకటన తెలిపింది. 'సరిహద్దులో శాంతి, ప్రశాంతను కాపాడేందుకు, సైనిక దళాలను నియంత్రించేందుకు చైనాతో కలిసి పనిచేయాలని భారత్‌ను కోరుతున్నాం' అని ప్రకటనలో తెలిపింది.. అయితే చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ ఘటనపై మరొక ప్రత్యేక ప్రకటన విడుదల చేసింది. 'చైనా-భారత్ సరిహద్దుల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉంది. ఇరు పక్షాలు దౌత్య, సైనిక మార్గాల్లో నిరంతరాయంగా చర్చలను కొనసాగిస్తున్నాయి. చైనా, భారత్‌లు ఈ దిశగా ముందడుగు వేస్తాయని ఆశిస్తున్నా' అని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ తెలిపారు.

బీమా కొరెగావ్ కేసులో స్టాన్ స్వామిని ఇరికించారు!

- ల్యాప్‌టాప్ హ్యాక్ చేసి ఆ మేరకు పత్రాలను చొప్పించారు
- అమెరికన్ ఫోరెన్సిక్ సంస్థ నివేదిక

న్యూఢిల్లీ : బీమా కొరెగావ్ కేసులో ఫాదర్ స్టాన్ స్వామిని ఇరికించేందుకు ఆయన కంప్యూటర్‌ను హ్యాక్ చేసి అందులో అనేక నేరారోపణ పత్రాలను చొప్పించారని అమెరికన్ ఫోరెన్సిక్ సంస్థ తన తాజా నివేదికలో వెల్లడించింది. తీవ్రవాదులతో సంబంధాలున్నాయంటూ 2020లో 83 ఏళ్ళ స్టాన్ స్వామిని అరెస్టు చేశారు. ఏడాది తర్వాత కస్టడీలోనే ఆయన మరణించారు. కాగా, స్టాన్ స్వామిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) నమోదు చేసిన అభియోగాల్లో చాలా అవకతవకలు వున్నాయని తాజా నివేదిక పేర్కొంది. మావోయిస్టుల కుట్రలో స్టాన్ స్వామి భాగస్వామి అని, వారితో ఆయనకు సంబంధాలున్నాయని పేర్కొంటూ కేంద్రం అభాండాలు మోపిన సంగతి విదితమే. అనంతరం కస్టడీలో కనీసం నీళ్లు తాగేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేయకుండా మోడీ సర్కార్ వేధింపులకు గురి చేసిందన్న విమర్శల నేపథ్యంలో స్టాన్ స్వామి కస్టడీలోనే తనువు చాలించిన సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో బోస్టన్ కేంద్రంగా పనిచేసే ఫోరెన్సిక్ సంస్థ ఆర్సెనల్ కన్సల్టింగ్ సంస్థ సంచలన విషయాలతో ఒక నివేదిక విడుదల చేసింది. గుర్తు తెలియని సైబర్ అటాకర్ దాదాపు 44 పత్రాలను స్వామి కంప్యూటర్‌లోకి ఎక్కించినట్లు ఆ సంస్థ దర్యాప్తులో వెల్లడైంది. వీటిలో మావోయిస్టు లేఖలుగా పేర్కొంటున్నవి కూడా వున్నాయి. ఐదేళ్ళ కాలంలో అంటే 2014 నుండి 2019 వరకు ఈ పత్రాలను స్వామికి తెలియకుండానే ఆయన కంప్యూటర్‌లోకి చొప్పించారు. డిజిటల్ ఫోరెన్సిక్స్ కార్యకలాపాల్లో తమకు చాలా విస్తృతమైన అనుభవం వుందని ఆర్సెనల్ కన్సల్టింగ్ చెప్పింది. బోస్టన్ మారథాన్ బాంబింగ్ కేసుతో సహా పలు ఉన్నత స్థాయి కేసుల్లో దర్యాప్తు చేశామని తెలిపింది.

2018లో బీమా కొరెగావ్ గ్రామంలో అల్లర్లు చెలరేగేలా రెచ్చగొట్టేందుకు మరో 15మందితో కలిసి కుట్ర పన్నిన వారిలో స్వామి కూడా భాగస్వాముడని ఎన్ఐఎ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోడీని హతమార్చేందుకు మావోయిస్టులతో కలిసి స్వామి కుట్ర పన్నారంటూ ఎన్ఐఎ ఆ 15మంది కంప్యూటర్ల నుండి లభించిన పత్రాల ఆధారంగా అభియోగాలు నమోదు చేసింది. అయితే ఎన్ఐఎ ఛార్జిషీట్‌లో పొందుపర్చిన డాక్యుమెంట్ కూడా స్టాన్‌స్వామి కంప్యూటర్‌లోకి అక్రమంగా చొప్పించినదేనని ఆర్సెనల్ ప్రస్తుత నివేదిక స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాల్లోని పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ, ఆయుధాల వివరాలను వెల్లడించే మరో పత్రాన్ని కూడా కంప్యూటర్‌లోకి ఎక్కించారని ఆ సంస్థ పేర్కొంది. ఆర్సెనల్ వెల్లడించిన అంశాలు అంత్యంత ప్రాముఖ్యమైనవని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని మానవ హక్కుల కార్యకర్తలు కోరుతున్నారు.

మోడీ ఓడితేనే రైతుకు మనుగడ

(మొదటి పేజీ తరువాయి)

విజూ కృష్ణన్ అధ్యక్షత వహించారు. అశోక్ ధావలే ప్రారంభోపన్యాసం చేస్తూ ఎనిమిదేళ్ల మోడీ జమానాలో చేపట్టిన విధానాల వలన దేశం అన్ని విధాలా అధోగతిపాలైందన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... 'ప్రజల మధ్య అసమానతలు పెరిగిపోయాయి. నిరుద్యోగం, పేదరికం, ఆకలి, ధరలు అన్నీ పెరిగాయి. ప్రజలకు ఉపాధి కరువైంది. జీవనోపాధి, జీవన ప్రమాణాలు దిగజారుతు న్నాయి. మరో వైపు మోడీ ప్రభుత్వ ఆశీర్వాదాలతో అదానీ, అంబానీ ప్రపంచంలోనే అపర కుబేరుల జాబితాలో ఇంకా ఇంకా పైకెక్కుతున్నారు. బిజెపి హయాంలో రాజ్యాంగం, లౌకికత్వం, ప్రజాస్వామ్యం, అన్ని వ్యవస్థలూ దాడులకు గురవుతున్నాయి. దేశం 75వ స్వాతంత్ర దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ గుజరాత్, కేంద్ర ప్రభుత్వాలు కలిసి బిల్కిస్‌బాను కేసులో శిక్ష అనుభవిస్తున్న 11 మంది రేపిస్టులు, మర్డరిస్టులను విడుదల చేయడం మతతత్వ అజెండా అమలును సూచిస్తుంది. మైనార్టీలు, దళితులు, ఆదివాసీలు, మహిళలపై దాడులు సరేసరి...' అని అన్నారు.

రెండు లక్షల ఆత్మహత్యలు

వ్యవసాయం, రైతు సంక్షోభంలో కూరుకున్నారని, ఇప్పటి వరకు 4 లక్షల రైతు ఆత్మహత్యలు జరగ్గా, బిజెపి వచ్చాక 2 లక్షల రైతు ఆత్మహత్యలు సంభవించాయని అశోక్ ధావలే చెప్పారు. ఇంకా... 'మోడీ సర్కారుకు రైతు అవసరం లేదు. ధాన్యానికి కేరళ వామపక్ష ప్రభుత్వం ఇచ్చినంత మద్దతు ధర, వ్యవసాయ కార్మికులకు వేతనాలు మరెక్కడా లేవన్నారు. వ్యవసాయం, విద్య, హెల్త్‌లో ప్రజానుకూల కార్యక్రమాలు చేపట్టినందునే నాలుగున్నర దశాబ్దాల తర్వాత వరుసగా రెండోసారి ఎల్‌డిఎఫ్ గెలిచి సరికొత్త రికార్డు సృష్టించింది. మన దేశం సహా ప్రపంచంలో మితవాద పార్టీలు అధికారంలోకి రాగా మరోవైపు లాటిన్ అమెరికాలో సోషలిస్టులు, అభ్యుద యవాదులు ప్రభుత్వా లు ఏర్పాటు చేశారు.'అని అన్నారు.

సంఘర్షణ.. సంఘటితం

కార్పొరేటు అనుకూల విధానాల అమలులో మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలు, లేబర్ కోడ్‌లు పరాకాష్ట అని ధావలే గుర్తు చేశారు. 'వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికిపైన నిర్విరామంగా రైతులు బైఠాయించడం, విధిలేక మోడీ ప్రభుత్వం చట్టాలను రద్దు చేయడం చరిత్ర. ఆ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ విధానాలను రైతాంగం తిప్పికొట్టాలి. మద్దతు ధరకు చట్ట బద్ధత, రుణ మాఫీ, విద్యుత్ బిల్లు ఉపసంహరణ కోసం రైతులు ఐక్యంగా ఉద్యమించాలి. రైతు పోరాటాలు ముందుకెళ్లాలంటే ఎఐకెఎస్ బలపడాలి. రైతులను, వ్యవసాయ కార్మికులను సమీకరించి ఇతర వర్గాల ప్రజల సంఘీభావం, మద్దతు కూడగట్టాలి. 2017 అక్టోబర్‌లో ఎఐకెఎస్ 34వ మహాసభ హిస్సార్‌లో జరిగింది. ఐదేళ్లలో ఢిల్లీ ఉద్యమ వెలుగులో సంఘ సభ్యత్వం అన్ని రాష్ట్రాల్లో పెరిగింది. వచ్చే మూడు నాలుగేళ్లల్లో ఇప్పుడున్న 1.37 కోట్ల నుంచి రెండు కోట్లకు సభ్యత్వాన్ని పెంచి సంఘాన్ని బలోపేతం చేయాలి. ఈ లక్ష్య సాధనకు మహాసభలో చర్చలు జరగాలి...' అని ధావలే దిశానిర్దేశం చేశారు.

గ్రూపు చర్చల్లో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందం

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎ విజయరాఘవన్ సౌహార్ద సందేశమిస్తూ రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న మోడీ హామీ బ్రోకర్ హామీగా చెప్పారు. ఎంఎస్‌పిలో దగా, ఉపాధి హామీ నిర్వీర్యం, ప్రైవేటు కంపెనీలకు పంటల బీమా మోడీ ప్రభుత్వ రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాల్లో కొన్ని మాత్రమేనన్నారు. మహాసభ జయప్రదం కావాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపారు. మహాసభ ఆహ్వానసంఘం ఛైర్మన్ కె రాధాకృష్ణన్ స్వాగతోపన్యాసం చేశారు. కేరళ అభ్యుదయ, సమరశీల పోరాటాలకు, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమన్నారు. ప్రారంభ సభలో ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్లా, ఆఫీస్ బేరర్లు వేదికపై ఆశీనులయ్యారు. ఎన్‌కె శుక్లా సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. నివాళిగా సభ మౌనం పాటించింది.

కోలాహలంగా మహాసభ మొదలు

ఎఐకెఎస్ జిందాబాద్, ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదాలు పిక్కటిల్లగా మహాసభ ఉత్తేజభరితంగా ప్రారంభమైంది. అశోక్ ధావలే ఎఐకెఎస్ జెండా ఆవిష్కరించారు. కేరళ సంప్రదాయ కథక్, నృత్యాలు, కళాకారుల పాటలు, రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు, బ్యాండ్, ఆకర్షణగా నిలిచాయి. అమరవీరుల స్థూపం వద్ద నాయకులు, ప్రతినిధులు పుష్పగుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించారు. మహాసభ ప్రారంభ సూచకంగా ఎర్ర బెలూన్లు ఎగరేశారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు.

విభజన చట్టం కింద రూ.23 వేల కోట్లు

- పార్లమెంటులో కేంద్రం వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విభజన చట్టం ప్రకారం నీతి ఆయోగ్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకు రూ.23,110.472 కోట్లు ఇచ్చామని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రెవెన్యూ లోటు భర్తీ కింద రూ.5,617.89 కోట్లు, వెనుకబడిన ప్రాంతాల

అభివద్ధి కోసం రూ.1,750 కోట్లు, నూతన రాజధాని నిర్మాణానికి రూ.2,500 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.13,226.772 కోట్లు, 2015-16 నుంచి 2019-20 వరకు ఎక్స్‌ట్రనల్ ఎయిడెడ్ ప్రాజెక్టు(ఇఎపి)లకు రూ.15.81 కోట్లు ఇచ్చామని తెలిపారు.

కాగా జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద నాలుగేళ్లలో రూ.4,201.55 కోట్లు విడుదల చేశామని కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవర్ తెలిపారు. ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

సోంపేట క్లస్టర్‌లో 28 పనులు ప్రారంభమే కాలేదు !

శ్రీకాకుళం జిల్లాలోని సోంపేట క్లస్టర్‌లో 'రుర్బన్' పథకం కింద 28 పనులు ప్రారంభానికి నోచుకోలేదని కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. టిడిపి ఎంపి కె రామ్మోహన్‌నాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. సోంపేట క్లస్టర్‌లో రూ.100 కోట్ల అంచనా వ్యయంతో 290 పనులు మంజూరు అయ్యాయని, అందులో 137 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. 125 పనులు జరుగుతున్నాయని, 28 పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. 2018లో సోంపేట క్లస్టర్‌లో కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు నిర్మించాలని ఏపి ప్రభుత్వం ప్రతిపాదన అందిందని, అయితే ఆపరేషన్లు, సదుపాయం నిర్వహణకు సంబంధించిన సమస్యల కారణంగా 2021లో ఈ పనిని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు.

మహాసభలో జస్టిస్ చంద్రు ప్రారంభోపన్యాసం

విద్యను విచ్ఛిన్నం చేస్తున్నారు

- కార్పొరేట్లకు దేశం అప్పగింత
- ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మహాసభలో జస్టిస్ చంద్రు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

విద్యలోకి మతాన్ని చొప్పించి విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేస్తున్నారని జస్టిస్ చంద్రు అన్నారు. నాలుగు రోజులపాటు జరగనున్న ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మహాసభ ఉస్మానియా యూనివర్సిటీని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభమైంది. చంద్రు ప్రారంభ ఉపన్యాసం చేశారు. మహాసభను చూస్తుంటే తాను తిరిగి సొంత ఇంటికి వచ్చినట్టు అనుభూతి కలుగుతోందన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు ఎస్‌ఎఫ్‌ఐలో పని చేశానని గుర్తు చేసుకున్నారు. విద్య అనే నినాదంతో తమిళనాడు రాష్ట్రంలో అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఎమర్జెన్సీ సమయంలో అణచివేత, అప్రజాస్వామిక విధానాలు చూడాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, ప్రశ్నిస్తే జైలులో పడేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా పద్మ శ్రీ, పద్మ అవార్డులను ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. ఎల్.కె.అద్వానీకి భారతరత్న ఇచ్చినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని పేర్కొన్నారు. కార్పొరేట్లకు దేశం మొత్తం అప్పగిస్తున్నారని విమర్శించారు. అదానీ, అంబానీలదే రాజ్యమైందని అన్నారు. పెరుగుతోన్న నిరుద్యోగంతో యువత ఇబ్బందులకు గురవుతోందని తెలిపారు. అప్పట్లో ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదంపై పోరాటాలు జరిగాయన్నారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రయివేటీకరణ కొనసాగుతోందని తెలిపారు. పార్లమెంట్‌లో కూర్చుని ఆర్‌ఎస్‌ఎస్ విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. భగవగ్గీత చదివితే ఫిజిక్స్ బాగా వస్తుందని ఒక రాష్ట్ర గవర్నర్ అన్నారంటే దేశం ఎటుపోతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. వన్ లీడర్, వన్ నేషన్, వన్ రిలిజియన్ అన్నవారు, ఇప్పుడు ఒకే ఆహారం అని కూడా అంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే వారిని దేశ ద్రోహులుగా, పాకిస్తానీలుగా అభివర్ణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద శక్తులకు అడ్డుకట్ట వేయకపోతే దేశ ప్రజలకు హక్కులు కరువవుతాయన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మహాసభలో ఆ దిశగా నిర్ణయాలు చేయాలని సూచించారు.

ఎన్‌ఇపితో పేదలకు విద్య దూరం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చిందని అన్నారు. ప్రజాస్వామ్యానికి పూర్తి భిన్నమైన, హానికరమైన నిరంకుశ విధానాలతో బిజెపి ప్రభుత్వం ముందుకుసాగుతోందని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు తూట్లు పొడుస్తోందన్నారు. ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థలను సైతం బిజెపి సర్కారు తమ గుప్పిట్లో పెట్టుకుందని విమర్శించారు. పార్లమెంటరీ వ్యవస్థ సైతం క్షేమంగా లేదని, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రయివేటీకరిస్తోందన్నారు. దేశానికి ప్రమాదకరంగా పరిణమించిన బిజెపి సిద్ధాంతాన్ని ఓడించేందుకు ఎస్‌ఎఫ్‌ఐ సమర శంఖారావం పూరించాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యలపై పోరాడడమే కాకుండా అన్ని తరగతుల ప్రజల సమస్యలపై ఉద్యమించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

బిజెపిని తరిమికొట్టాలి :
ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్ పిలుపునిచ్చారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు నిలిపివేసిందని, హాస్టళ్లను కూడా మూసి వేసిందని తెలిపారు. మహాసభకు రానీయకుండా గుజరాత్ రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులను అక్కడి బిజెపి ప్రభుత్వం అడ్డుకుందన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ముందుకెళ్లాలి
ధీప్సితా ధర్, ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ గర్ల్స్ కన్వీనర్

పదేళ్ల వయస్సులోనే మల్లు స్వరాజ్యం నిజాం దొరకు వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్నారని, ఆమె స్ఫూర్తితో విద్యార్థులందరూ ముందుకు సాగాలని ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ గర్ల్స్ కన్వీనర్ ధీప్సితా ధర్ పిలుపునిచ్చారు. విద్యార్థి ఉద్యమంలో అసువులు బాసిన ఎస్‌ఎఫ్‌ఐ నేత ధీరజ్‌కు నివాళిగా కేరళ విద్యార్థులు తీసుకొచ్చిన అమరజ్యోతిని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ధీరజ్ తండ్రి రాజేంద్రన్‌కు అందించారు. ఈ సందర్భంగా సభ విద్యార్థి అమరవీరులను స్మరించుకుంది. బహిరంగ సభలో ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ నాయకులు దినేష్ డెంటా, నితీష్ నారాయణ్, సచిన్‌దేవ్, వినీష్, మరియప్పన్, జెఎన్‌యు విద్యార్థి సంఘం నేత ఘోష్, బంగ్లాదేశ్ విద్యార్థి నేత దీపక్ సింగ్, తెలంగాణ రాష్ట్ర ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఆర్‌ఎల్ మూర్తి, నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మీకోసం

కారం ఎక్కువకాలం తాజాగా, రంగు మారకుండా ఉండాలంటే అందులో కొద్దిగా ఇంగువ కలిపి ఉంచాలి.

జీవన సౌరభం

చేసిన పొరపాటుకు చింతించే బదులు మళ్లీ చేయకుండా జాగ్రత్త పడటం ఉత్తమం.

JEEVANA జీవన the family

అదిగదుగో సూర్యోదయము
ఎర్రెర్రని నవోదయము
పదపద ఎండను చూద్దాము
ఇదిగిదిగో లేలేత కిరణము
కొద్దికొద్దిగా లేచె రవిబింబము
చురచుర కాగె శరీరము
జలజలా రాలె స్వేదము
చక చకా పోదాము గ్రామము
తళతళ మెరిసె కోవెల శిఖరము
పైపైకి వినిపించే బడి గేయము
పదండి పదండి విందాము
పరుగు పరుగున వెళ్లి పాడుకుందాము
దేశభక్తి గీతాలు ఆలపిద్దాము
బాధ్యత గల పౌరులుగా పెరిగెదము
మంచిని పెంచే మనుషులమై నడిచెదము

- బొడ్డ కూర్మారావు

దారి చూపండి

చిన్నారులూ, రాజు, రాణిలు బంధువుల ఇంటికి వెళుతున్నారు. వారికి దారి చూపి సాయం చేయరూ!

నేను గీసిన బొమ్మ

- పి.చాణక్య,
6వ తరగతి,
శ్రీ కృష్ణవేణి స్కూలు,
చిలకలూరి పేట,
పల్నాడు జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

'కలలు కనడానికి.. ఆలోచించడానికి మాకు అనుమతి లేదు. అలాంటి కలలు.. ఆలోచనలు మీకు చెప్పేందుకు నా పెన్ను పక్షి రెక్కలా మారి మీ ముందుకు వచ్చింది' అంటున్నారు ఆఫ్ఘన్ రచయిత్రి. పేరు చెప్పేందుకు ఇష్టపడని ఆమె తన కలం పేరును 'పరండా'గా పరిచయం చేసుకున్నారు. 'పరండా' అంటే 'పక్షి' అని అర్థం. తాలిబన్ ప్రభుత్వం వచ్చాక మహిళల పరిస్థితి ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఎన్నో ప్రగతిశీల గళాలు తమ గొంతు సవరించుకుంటున్నాయి. మాధ్యమాలు ఏవైనా.. బహిరంగంగా వినిపించే వీలులేని నిర్బంధాల మధ్య రహస్యంగానైనా తమ వాణిని బలంగా వినిపిస్తున్నాయి. 18 మంది రచయిత్రుల క్షేత్రస్థాయి పరిశీలనతో ఆఫ్ఘన్ మహిళల బాధామయ గాథలతో కూడిన పుస్తకం కూడా వెలువడింది. అందులో వారి పరిశీలన, ప్రశ్నల పరంపర ఇలా సాగింది... :

ఛాందసవాదంపై అక్షర కరవాలం!

'ఏం ధరించాలో.. ఎక్కడ పని చేయాలో.. ఏం చేయాలో.. ఏం చేయకూడదో అన్న పరిమితుల మధ్య మహిళలు జీవిస్తున్నారు. మాకు గులాబీ రంగు హిజాబ్ ధరించాలనుంటుంది. నలుపు రంగు కాకుండా ఏ రంగు ధరించినా అది పాపంగా లెక్కిస్తున్నారు. మహిళలు ఇష్టమైన దుస్తులు ధరించే వీలులేని యుద్ధభూమిగా ఆఫ్ఘన్ మారిపోయింది. తాలిబన్ల కఠిన నియమాలు బలవంతంగా పాటించేలా చేస్తున్నారు. ప్రస్తుత సమాజంలో చాలామంది మహిళలు తమ తలపై కప్పుకునే దుస్తుల గురించి పోరాడాలనుకోవడం లేదు. వారు కోల్పోయిన తమ హక్కుల గురించి మాట్లాడాలనుకుంటున్నారు. అక్కడక్కడ వీధుల్లో.. నిరసనల్లో గులాబీ రంగు హిజాబ్ ధరించిన మహిళలు కనిపించడం చీకట్లో ఓ చిన్న వెలుగు చుక్కలా భావిస్తున్నారు. ఇక్కడ మహిళలు తమది కాని ప్రపంచంలో జీవిస్తున్నామనుకుంటున్నారు.'

మేం వెనక్కు వెళ్లాలనుకోవడం లేదు..

'వెనక్కు వెళ్లడం అంత సులభం కాదు.. అలాగని ముందుకు వెళ్లాలన్నా ఎన్నో అడ్డంకులు ఎదుర్కోవాలి. ఇప్పుడు మేము ఆశావహంగా ఉండాలా? వద్దా? కాని మేము వెనక్కు వెళ్లం' అన్న రచయిత హఫీజుల్లా హమీమ్ మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. అక్కడక్కడ వీధుల్లో.. మూలల్లో.. 'రొట్టె, పని, స్వేచ్ఛ' నినాదాలతో చిన్న చిన్న నిరసనల్లో పాల్గొంటున్న మహిళలను కూడా బలవంతంగా చెదరగొడుతున్నారు. నిర్బంధిస్తున్నారు. నిర్బంధించబడిన మహిళలు ఆ తరువాత కనిపించకుండా పోతున్నారు. సరిహద్దు దేశం ఇరాన్‌లో 'మహిళలు, జీవితం, స్వేచ్ఛ' నినాదాలతో హిజాబ్ సంస్కృతికి వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆఫ్ఘన్‌లో మాత్రం మహిళల పని చేసే హక్కు.. బాలికల విద్య కోసం కూడా పోరాడాల్సి వస్తోంది.

భయం కోపంగా మారుతోంది..

75 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణం చేయాల్సి వస్తే పురుషుల తోడు తప్పనిసరి అన్నప్పుడు ఆ ప్రయాణాలు నరకయాతన కలిగిస్తున్నాయి. ఎక్కడైనా ఎవరైనా అడ్డగించినప్పుడు, భయంతో బిక్కచచ్చిపోతున్నారు. క్షణక్షణానికి మారిపోయే ఆంక్షలు మధ్య గమ్యం చేరకుండానే ఇంటిముఖం పడుతున్న మహిళల్లో భయం స్థానంలో కోపం పెల్లుబుకుతోంది. వైద్యులుగా, నర్సులుగా, టీచర్లుగా పోలీసులుగా, వ్యాపారులుగా కొంతమంది మహిళలు పనిచేస్తున్నా ఆర్థిక అణిచివేత రాజ్యమేలుతోంది. ప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లో మహిళల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. స్కూళ్లు మూసివేయడంతో రాబోయే తరంలో మహిళల జోక్యం లేని రంగాలు దర్శనమిచ్చే స్థితి కనపడుతోంది. గతంలో ఐస్‌క్రీం పార్లల వద్ద మహిళలు, పిల్లల సమూహాలు కనిపించేవి. పార్కుల్లో పిల్లలను ఆడిస్తూ ఉత్సాహంగా తిరిగేవారు. ఇప్పుడు ఆ దృశ్యాలు లేవు. ఎక్కడికి వెళ్లాలన్నా ఆంక్షలు.. వస్త్రధారణపై కఠిన నియమాలు. వెరసి చిన్న చిన్న సంతోషాలు ఇంకా ఇంకా కుదించుకుపోతున్నాయి.

ఇప్పుడక్కడ మైనర్లకే వివాహాలు చేస్తున్నారు. 'చదువుకునేందుకు స్కూళ్లు లేవు. తెరుస్తారో.. తెరవరో తెలియదు. ఈ పరిస్థితుల్లో అత్తగారింటికి వెళ్లడమే వారికి మంచిది' అంటున్న తల్లిదండ్రుల మాటలు వింటున్నప్పుడు 1990ల నాటి ఆఫ్ఘన్ వాతావరణం పునరావృతమైనట్లు కనిపిస్తోంది. 2001 నుంచి తాలిబన్ల పాలన అంతమైనప్పటి నుంచి విద్య, ఉపాధి, స్వేచ్ఛ అనుభవించిన రెండు తరాల మహిళలకు ప్రస్తుత పరిస్థితి భయంకరంగా ఉంది. కొత్తతరం యువత తమ భవిష్యత్తు గురించి గొప్ప గొప్ప కలలు కన్నారు. ఇప్పుడు స్కూళ్లు మూతబడడంతో వారి బాధ చెప్పనలవి కాకుండా ఉంది.

సోషల్ మీడియాలో కూడా మహిళలు తమ గొంతులను స్వేచ్ఛగా వినిపించేవారు. కాని ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ సమాజం మీదే అసహ్యం వేస్తోంది. మహిళలను అణగదొక్కే చెడ్డ భావాలు అంతటా వ్యాపించేశాయి. దీనికి మూలం తాలిబన్ల పాలన, ఆంక్షలు ప్రధానంగా కనపడుతున్నా.. స్త్రీలను అణిచివేసే భావజాలం ఉన్న వ్యవస్థే మూలకారణం. ఆఫ్ఘన్ పాలనలు వస్తాయి.. పోతాయి.. పితృస్వామ్య భావజాలం అలాగే ఉంటుంది. ఆఫ్ఘన్ మహిళలు చాలాకాలంగా పురుషులు నిర్దేశించిన పరిమితుల్లోనే జీవిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా భావజాలం పెరిగిపోయి పురోగతి తిరగబడుతోంది. స్త్రీలను, బాలికలను నిర్బంధించేందుకు నిబంధనలను బలోపేతం చేసే సాంప్రదాయక కుటుంబాలలో 'అస్థిరమైన అణిచివేత' రాజ్యమేలుతోందని ఐక్యరాజ్యసమితి ఇటీవల వ్యాఖ్యానించింది.

ఇన్ని ప్రతికూలతల్లో కూడా తమకంటూ ఓ రోజు వస్తుందన్న ఆశతో ప్రజలు జీవిస్తున్నారు. నిరసన తెలిపే ఏ చిన్న అవకాశాన్ని వదులుకోరు. వారి శక్తి సామర్థ్యాలను అణిచివేసుకోరు.. ధైర్యాన్ని కోల్పోకుండా కొనసాగిస్తున్నారు. ఇది ఎప్పటికీ ముగియని కథ.

'మేం మా దేశం గురించి.. మా మనుషుల గురించి రాసేందుకు భయపడం. మా రచనలు కొంతమంది గాయాలకు మందుగా మారతాయోమో.. మా కలాలు ఇతరుల విరిగిన చేతులకు అండగా నిలుస్తాయోమో.. మా రాతలు ఆశ కోల్పోయిన జీవితాల్లో ఆశలు చిగురింజేస్తాయోమో..' అంటున్న ఆఫ్ఘన్ రచయితల ధైర్యం అక్కడి సమాజాన్ని మేల్కొల్పాలని ఆశిద్దాం.

బటర్ ఫ్లై ట్రైలర్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'బటర్ ఫ్లై'. మిస్టరీ థ్రిల్లర్ జోనర్‌లో వస్తున్న ఈ మూవీ ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. గుర్తు తెలియని వ్యక్తి పిల్లలను కిడ్నాప్ చేసి వారిని చంపుతుంటారు. ఈ క్రమంలో అనుపమ పిల్లలను కూడా కిడ్నాప్ చేస్తారు. ఆ తర్వాత తన పిల్లలను అనుపమ ఎలా కాపాడుకుంది అనేది కథ. ఈ చిత్రం డిసెంబర్ 29న ఓటీటీ ప్లాట్‌ఫాం డిస్నీహాట్‌స్టార్‌లో విడుదల కానుంది. ఈ చిత్రంలో భూమికా చావ్లా, రావు రమేశ్, నిహాల్ కోధాటి, ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీ తెలుగుతోపాటు ఇతర దక్షిణాది ప్రధాన భాషల్లోనూ విడుదల కాబోతుంది. ఘంటా సతీశ్ బాబు డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని రవిప్రకాశ్ బోడపాటి నిర్మిస్తున్నారు.

'అవతార్ 2' తెలుగుకు అవసరాల డైలాగులు..

జేమ్స్ కామెరూన్ 'అవతార్ 2' తెలుగు వెర్షన్ మరికొన్ని రోజుల్లో థియేటర్ విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా తెలుగు డబ్బింగ్‌కి అవసరాల శ్రీనివాస్ డైలాగులు రాశారు. గతంలో బాలీవుడ్ మూవీ 'బ్రహ్మాస్త్ర' తెలుగు డబ్బింగ్‌కు కూడా శ్రీనివాస్ డైలాగులు అందించారు. ఇప్పటికే 13 సంవత్సరాల క్రిత వచ్చిన 'అవతార్' మూవీకి సీక్వెల్‌గా రాబోతున్న 'అవతార్ 2' పై భారీ అంచనాలు ఉన్నాయి. డిసెంబర్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో అవసరాల డైలాగ్స్ ఎలా ఉంటాయనే ఆసక్తి అందరిలోనూ ఉంది. ప్రస్తుతం అవసరాల శ్రీనివాస్ 'పలానా అబ్బాయి పలానా అమ్మాయి' సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

14న తమిళంలో విరూపాక్ష

హీరో సాయిధరమ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం 'విరూపాక్ష'. జూనియర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో సాగుతూ ట్రైలర్ నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం తమిళ గ్లింప్స్ వీడియోను డిసెంబర్ 14న లాంచ్ చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ తేజ్ మంట పెట్టిన కర్రను చేతిలో పట్టుకుని ఉన్న పోస్టర్‌ను విడుదల చేశారు. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. అంజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నాడు. సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర-సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై సంయుక్తంగా బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



రోలెక్స్ పాత్రతో కనగరాజ్ సినిమా..

కమల్‌హాసన్ కీలకపాత్రలో నటించిన 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్య కనిపించిన సంగతి తెలిసిందే. ఆ పాత్ర నేపథ్యంలో ఒక మూవీ ఉంటుందని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ వెల్లడించారు. ప్రస్తుతం విజయ్‌తో కనగరాజ్ ఓ సినిమా చేస్తున్నారు. దీని తర్వాత ఆయన చేయబోయే సినిమా వివరాలను తాజాగా పంచుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే పదేళ్లకు సరిపడా సినిమాల షెడ్యూల్ తన వద్ద ఉన్నట్లు చెప్పారు. ఇటీవల ఓ ఆన్‌లైన్ ఫిల్మ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమల్‌హాసన్‌తో కలిసి పాల్గొన్న ఆయన ఈ విషయాలను తెలిపారు.

'సింహం వేటాడేటప్పుడు అడవి ప్రకాశంగా ఉంటుందట. అదే సింహం ఆకలితో ఉన్నప్పుడు.. అడవి కూడా పస్తు ఉండాలి. 27 ఏళ్లు అయింది ఈ సామ్రాజ్యాన్ని స్థాపించి, వాడు.. వాడి బాబు ఊరికే ఇచ్చింది కాదు' అని 'విక్రమ్' క్లైమాక్స్‌లో 'రోలెక్స్' పాత్రలో అంటాడు సూర్య.. అంటే రోలెక్స్ జీవితం ఎలా మొదలు పెట్టాడు? ఎలా డ్రగ్ మాఫియా డాన్ అయ్యాడో ఈ సినిమాలో చూపించే అవకాశం ఉంది.

పాకిస్తాన్ సినిమాల్లో నటిస్తాను

బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ అవకాశం వస్తే పాకిస్తాన్ సినిమాల్లోనూ నటించేందుకు సిద్ధమని ప్రకటించారు. సౌదీ అరేబియాలో జరిగిన రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరైన రణ్‌బీర్ 'వెరైటీ ఇంటర్నేషనల్ వాన్ గార్డ్ యాక్టర్' అవార్డును అందుకున్నాడు. అనంతరం అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా 'నా దృష్టిలో కళాకారులకు సరిహద్దులు లేవు. ప్రస్తుతం నేను సౌదీ అరేబియాలో ఉన్నాను. నాకు ఇక్కడి పరిశ్రమతో పని చేయాలని ఉంది. కుదిరితే ఇదే స్టేజ్‌పై ఓ సినిమాకు సైన్ చేసేందుకు కూడా రెడీ. అలాగే అవకాశం వస్తే పాకిస్తాన్ సినిమాల్లో సైతం నటించేందుకు సిద్ధంగా ఉన్నాను' అని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై కొంతమంది నెటిజన్లు రణబీర్‌కు వ్యతిరేకంగా కామెంట్లు పెడుతున్నారు.

ఓటీటీలో 'మిషన్ మజ్ను'

రష్మిక నటించిన బాలీవుడ్ చిత్రం 'మిషన్ మజ్ను'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన ఈ సినిమా ఇప్పటికే విడుదల కావాల్సి ఉండగా, పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. షంతను బగ్చీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జనవరి 20న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. 1970ల నాటి కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో రా ఏజెంట్‌గా కనిపించనున్నారు సిద్ధార్థ్.

కావలసింది 87.. రేసులో 405మంది...

కొచ్చి వేదికగా 23న ఐపిఎల్ మినీ వేలం

ముంబయి: ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపిఎల్) మినీ వేలం రేసులో 405మంది ఆటగాళు నిలిచారు. ఓవరాల్‌గా 991మంది ఆటగాళ్లు మినీ వేలానికి నమోదు చేసుకున్నప్పటికీ ఐపిఎల్ నిర్వాహకులు షార్ట్ లిస్ట్ ఆటగాళ్ల జాబితాను మంగళవారం వెల్లడించింది. ఇందులో 273మంది భారత క్రికెటర్లు.. మరో 132మంది విదేశీ ఆటగాళు న్నారు. వీరిలో నలుగురు అసోసియేట్ దేశాలకు వారున్నారు. అంతర్జాతీయ క్రికెట్ ఆడినవారు 119మంది ఉండగా.. మరో 282మంది జాతీయ జట్ల తరఫున, మిగిలిన నలుగురు అసోసియేట్ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహించారు. 10 ఐపిఎల్ ఫ్రాంచైజీలు కలిసి మొత్తం 87మంది ఆటగాళ్లను కొనుగోలు చేసుకోవాల్సి ఉండగా.. ఇందులో 30మంది విదేశీ ఆటగాళ్లను కొనుగోలు చేసుకోవాల్సి ఉంది. అన్ని ఫ్రాంచైజీలు కలిసి మొత్తం 206.5కోట్ల నగదును ఖర్చు చేయాల్సి ఉండగా.. అత్యధికంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.42.25కోట్లు ఖర్చుపెట్టి ఆటగాళ్లను కొనుగోలు చేసుకోవాల్సి ఉంది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వద్ద అత్యల్పంగా రూ.7.05కోట్లు మాత్రమే ఉంది. వీరిలో రూ.2కోట్ల బేస్ ధరతో 19మంది, రూ.1.50కోట్ల బేస్ ధరతో 11మంది ప్లేయర్స్ ఉండగా... వీరిలో మనీష్ పాండే, మయాంక్ అగర్వాల్ కూడా ఉన్నారు. అలాగే రూ.1కోటి బేస్ ధరతో 20మంది నమోదు చేసుకొన్నవారున్నారు. కొచ్చి వేదికగా 23న మినీ వేలం జరగనుంది..

238 పరుగులకు ఆంధ్ర ఆలౌట్

ముంబయితో రంజీట్రోఫీ మ్యాచ్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని చింతల వలస పివిజి రాజు క్రికెట్ అకాడమీలో మంగళవారం నుంచి ముంబయి- ఆంధ్ర జట్ల మధ్య రంజీ మ్యాచ్ ప్రారంభమైంది. తొలుత టాస్ గెలిచిన ముంబయి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఆంధ్రా జట్టు 74.4 ఓవర్లలో 238 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఆంధ్రా జట్టులో 99 బంతుల్లో సోయాబ్ ఎండి ఖాన్ 84 పరుగులు, గిరినాథ్ 45 పరుగులు చేసి రాణించారు. ముంబయి బౌలర్లలో తనీష్ కోటియన్ 18 ఓవర్లు బౌలింగ్ చేసి నాలుగు వికెట్లు, మోహిత్ అవస్థి రెండు, ఎస్‌జె మలానీ రెండు వికెట్లు సాధించి ఆంధ్రను కట్టడి చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ముంబయి జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 25 పరుగులు చేసింది. ముంబయి జట్టులో ఇండియా ఆటగాడు అజింక్య రహానే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. పృథ్వీ షా(13)ను శశికాంత్ ఔట్ చేయగా.. జైస్వాల్(7), ఆర్మన్ జాఫర్(5) క్రీజ్‌లో ఉన్నారు.

ఉ.9.00 గంIIలనుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

భారత్-బంగ్లాదేశ్ తొలి టెస్ట్ నేటినుంచే..

చిట్టగాంగ్: భారత్-బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలిటెస్ట్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఇరుజట్ల మధ్య జరిగిన వన్డే సిరీస్‌ను బంగ్లాదేశ్ జట్టు చేజిక్కించుకోగా.. మూడో వన్డేలో భారతజట్టు ఏకంగా 400కు పైగా పరుగులు చేసి ఆతిథ్య జట్టు గట్టి పోటీనిచ్చింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గాయంతో టెస్ట్ సిరీస్‌కు దూరం కావడంతో కేఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. 12ఏళ్ల తర్వాత టీమిండియా జట్టు ఈ మైదానంలో బంగ్లాదేశ్‌తో ఓ టెస్ట్‌లో తలపడనుంది. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో అప్పటి టీమిండియా జట్టును బంగ్లా బౌలర్లు ఆలౌట్ చేయలేక పోయారు. బంగ్లాదేశ్ జట్టు వన్డే సిరీస్‌లో ఆడిన జట్టునే టెస్ట్ సిరీస్‌కు ప్రకటించింది. ఈ టెస్ట్ సిరీస్ విజయం ఐసిసి టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరేందుకు భారత్‌కు పాయింట్లు ఉపయోగపడనున్నాయి.

టై బ్రేక్‌లో ఓడిన యుపి యోధా, ముగిసిన ప్లే-ఆఫ్స్

ముంబయి: ప్రొ కబడ్డీ సీజన్-9 సెమీఫైనల్లోకి బెంగళూరు బుల్స్, తమిళ్ తలైవాస్ జట్లు దూసుకెళ్లాయి. మంగళవారం జరిగిన ప్లే-ఆఫ్స్ పోటీల్లో బెంగళూరు బుల్స్ జట్టు 56-24పాయింట్ల తేడాతో దబాంగ్ ఢిల్లీని ఓడించగా.. ఉత్కంఠపోరులో తమిళ్ తలైవాస్ జట్టు టై బ్రేక్‌లో యుపి యోధాపై సంచలన విజయం సాధించింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఏకపక్షంగా మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్ గెలిచినా.. రెండో ప్లే-ఆఫ్ పోటీలో నిర్ణీత సమయం ముగిసే సమయం ముగిసే సరికి తమిళ్ జట్టు యుపి జట్టు 36-36పాయింట్ల తేడాతో టై అయ్యింది. దీంతో టై బ్రేక్‌లో తమిళ్ జట్టు 6-4పాయింట్ల తేడాతో యుపి జట్టును ఓడించింది. యుపి జట్టు స్టార్ రైడర్ పర్దీప్ నర్వాల్(12) ఒంటరిపోరాటం చేసినా ప్రయోజనం లేకపోయింది. తొలి మ్యాచ్‌లో బుల్స్ జట్టు ఏకంగా 8సార్లు దబాంగ్ ఢిల్లీని ఆలౌట్ చేయడం విశేషం.

సెమీఫైనల్స్(15న): పింక్ ప్యాంథర్స్ × బెంగళూరు, తమిళ్ తలైవాస్ × పుణేరి పల్టన్స్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68